మన సమగ్ర
# ప్రజావాణి
RNI NO:TGTEL/25/A5443
తెలుగు డైలీ
MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY

| రాజన్న సిరిసిల్ల | గురువారం | 06.08.2026 | సంపుటి : 01 | సంచిక : 215 | పేజీలు : 12 | వెల : 2/- |
|---|---|---|---|---|---|---|
| RAJANNA SIRICILLA | THURSDAY | 06.08.2026 | Volume : 01 | Issue :215 | Pages : 12 | Cost : 2/- |


Wanted Reporters
తెలుగు రాష్ట్రాలలో దిగ్విజయంగా నడుపబడుతున్న
ప్రజావాణి దిన పత్రిక మరియు మన ప్రజావాణి NEWS TV చానల్
నందు పనిచేయుటకు జిల్లాలు మరియు మండలాల వారీగా
విలేఖరులు కావలెను
( కొత్తవారికి అవకాశం, అనుభవం కల వారికి ప్రాధాన్యత )
Ph: 9440032006

## మళ్లీ కీలక వడ్డీరేట్లను మార్చని ఆర్‌బీఐ

రెపో రేటు 5.25 శాతంగానే కొనసాగించిన ఆర్‌బీఐ

ద్రవ్య విధానంలో తటస్థ వైఖరి

ఎస్‌డీఎఫ్ 5%, ఎంఎస్ఎఫ్, బ్యాంక్ రేటు 5.5%గా కొనసాగింపు

ప్రపంచ వాణిజ్య అనిశ్చితిపై ఆర్‌బీఐ ఆందోళన

దేశీయ ఆర్థిక వ్యవస్థ బలంగానే ఉందన్న ఆర్‌బీఐ



2లో.

# తుమ్మిడిహెట్టికి అనుమతులు ఇప్పించండి..



తుమ్మిడిహట్టి పెంపునకు ఒత్తడి తెండి

మహారాష్ట్రను ఒప్పించే బాధ్యత తీసుకోండి

కేంద్రమంత్రి సిఆర్ పాటిల్‌కు సిఎం రేవంత్ వినతి

అటవీ పర్యావరణ అనుమతలుపై భూపేంద్రయాదవ్‌తో చర్చ

ప్రధాని మోడీని తిడితే కేసు పెట్టామని వెల్లడి

బిజెపి పాలిత రాష్ట్రాల్లో ఎందుకు పెట్టలేదని ప్రశ్న

**న్యూఢిల్లీ, ఆగస్టు 5 :**
తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు ఎత్తు పెంపునకు మహారాష్ట్రతో చర్చలకు జోక్యం చేసుకోవాలని కేంద్రమంత్రి సీఆర్ పాటిల్‌ని తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి కోరారు. 148 మీటర్ల ఎత్తు నిర్మాణానికి గతంలోనే ఆ రాష్ట్రం అంగీకరించిన విషయాన్ని సీఎం వివరించారు. 150 మీటర్ల ఎత్తుతో నిర్మాణానికి మహారాష్ట్రను ఒప్పించాలని విజ్ఞప్తి చేశారు. **మిగతా 2లో...**

## తెలంగాణ ప్రాజెక్టుల అనుమతులు రద్దుచేసే కుట్ర

గోదావరి రివర్ బోర్డు ఎజెండాలో ఏపికి అనుకూల నిర్ణయాలు

18న జరిగే భేటీ ఉన్నా ఎందుకు నోరు మెదపడం లేదు

కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించిన మాజీమంత్రి హరీష్ రావు

**హైదరాబాద్,ఆగస్టు 5 :**
ప్రాజెక్టులకు అన్ని రకాల అనుమతులు లభించిన తర్వాత వాటిని సమీక్షించి రద్దు చేసిన చరిత్ర దేశంలో ఎక్కడా లేదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత తన్నీరు హరీశ్ రావు వ్యాఖ్యానించారు. కేసీఆర్ హయాంలో సాధించిన తెలంగాణ ప్రాజెక్టుల అనుమతులను రద్దు చేసే దిశగా గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు అజెండా రూపొందుతుంటే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దానికి పరోక్షంగా సహకరిస్తున్నారని ఆరోపించారు. ఒక ఉద్యమకారుడిగా ఈ పరిణామాలను చూస్తుంటే తనకు కడుపు రగులుతోందని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణకు ఇచ్చిన ప్రాజెక్టులు రద్దు చేయాలనే ధైర్యం **మిగతా 2లో...**



## తెలంగాణలో ఎమర్జెన్సీకి ఇక ఒకే నంబర్..

### డయల్ 112తో అన్ని సేవలు

ఒకే నంబర్‌తో పోలీస్, అంబులెన్స్, ఫైర్ సేవలు

హైదరాబాద్‌లో కొత్త కాల్ సెంటర్‌ను ప్రారంభించిన డీజీపీ

కాలర్ లొకేషన్‌ను గుర్తించి వెంటనే ఆయా సేవలకు సమాచారం

సమీప బృందాలు వెంటనే ఘటనాస్థలికి చేరుకునేలా చర్యలు

ఏడాది పొడవునా 24 గంటలు 112 సేవలు అందుబాటులో

అత్యవసర సేవల్లో ఏఐ వినియోగాన్ని పెంచనున్నట్లు డీజీపీ వెల్లడి




2లో.

## విశాఖలో పీవీ సింధు అకాడమీకి శంకుస్థాపన

ఇది బహుళ క్రీడా కేంద్రం, సీఎం చంద్రబాబు సూచనతోనే రూపకల్పన

సంస్థలే ఛాంపియన్లను నిర్మిస్తాయని, క్రీడలు వ్యక్తిత్వాన్ని పెంచుతాయని వ్యాఖ్య

ఏపీని క్రీడాకారులను తయారు చేసే గమ్యస్థానంగా మార్చడమే లక్ష్యం

ప్రతి బిడ్డలో స్ఫూర్తి నింపిన సింధుకు లోకేశ్ అభినందనలు

2లో.



## రైతులు ఆత్మహత్యలు పట్టవా ?

### : కూటమి ప్రభుత్వంపై జగన్ విమర్శనాస్త్రాలు

దేవరపల్లిలో పొగాకు రైతులను కలిసిన వైఎస్ జగన్

**అమరావతి,ఆగస్టు 5 :**
వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్.. సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ప్రభుత్వ విధానాల వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, ఆత్మహత్యలు చేసుకుంటున్నారని అన్నారు. తూర్పు గోదావరి జిల్లా దేవరపల్లిలో బుధవారం పర్యటించిన ఆయన, పొగాకు కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అన్ని రంగాల్లోనూ విధ్వంసం సృష్టిస్తోందని **మిగతా 2లో...**



## హైడ్రా చీఫ్ రంగనాథ్ సంతకం ఫోర్జరీ..




8 ప్రముఖ కాలేజీల అక్రమాల రట్టు!

నకిలీ ఎన్‌ఓసీ పత్రాలను తయారు చేసిన ముఠా గుట్టు రట్టు

పోలీసులకు ఫిర్యాదు చేసిన హైడ్రా అడిషనల్ డైరెక్టర్లు

**హైదరాబాద్,ఆగస్టు 5 :**
హైదరాబాద్‌లో చెరువులు, ప్రభుత్వ స్థలాల ఆక్రమణలపై ఉక్కుపాదం మోపుతున్న 'హైడ్రా' పేరును వాడుకుని కొందరు అక్రమాలకు యత్నించిన తీరు తీవ్ర కలకలం రేపుతోంది. స్వయంగా హైడ్రా కమిషనర్ రంగనాథ్‌తో పాటు ఇతర ఉన్నతాధికారుల సంతకాలను ఫోర్జరీ చేసి నకిలీ 'ఫైర్ ఎన్‌ఓసీ' (ఢీజ) పత్రాలను తయారు చేసిన ఒక ముఠా గుట్టు రట్టయింది. ఏకంగా నగరంలోని 8 ప్రముఖ ప్రైవేటు జూనియర్ కళాశాలల యాజమాన్యాలు ఈ నకిలీ సర్టిఫికెట్ల ఆధారంగా గుర్తింపు పొందేందుకు యత్నించడం విద్యాశాఖతో పాటు పోలీసు వర్గాలను **మిగతా 2లో...**

# 22ఏ భూముల పేరిట అన్యాయం జరగదు

కొత్తగా ఒక్క సెంటు భూమిని కూడా నిషేధిత జాబితాలో చేర్చలేదు

ప్రభుత్వ ఆలోచనను అర్థం చేసుకొని అదే స్ఫూర్తితో పనిచేయాలి

అర్హులైన వారి హక్కులను కాపాడుతూనే ప్రభుత్వ భూములను పరిరక్షించాలి

22ఏ దరఖాస్తులు, ఫిర్యాదులను నిర్ణీత గడువులోనే పరిష్కరించాలి

జిల్లాల కలెక్టర్లకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టమైన ఆదేశాలు



**హైదరాబాద్,ఆగస్టు 5 :**
రాష్ట్రంలో 22ఏ నిషేధిత జాబితాలో ఉన్న భూముల విషయంలో ఏ పేదవాడికీ, ఏ నిజమైన భూహక్కుదారుడికీ అన్యాయం జరగకుండా చూడటమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార / పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. అర్హులైన వారి హక్కులను కాపాడటం, అదే సమయంలో ప్రభుత్వ భూములను రక్షించడం అనే రెండు లక్ష్యాలతో ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అధికారంలోకి వచ్చిన తర్వాత **మిగతా 2లో...**

## రాజకీయ పార్టీగా మారే ఆలోచన లేదు

జార్ఖండ్ నిరుద్యోగులకు సిజెపి మద్దతు

దేశంలో ప్రెజర్ గ్రూపుగా పనిచేస్తాం

సిజెపి నేత అభిజిత్ దీప్కే స్పష్టీకరణ

**ముంబై, ఆగస్టు 5(పిసిడబ్ల్యూ న్యూస్):**
జార్ఖండ్ ఉద్యోగ నియామక పరీక్షల్లో అక్రమాలు జరిగాయంటూ నిరసనలు తెలుపుతున్న అభ్యర్థులకు కాక్రోచ్ జనతా పార్టీ(సీజేపీ) మద్దతు **మిగతా 2లో...**



## అమెరికాలో భారతీయుల ఘనత..

'ఇండియా డే'గా ప్రకటిస్తూ మసాచుసెట్స్ గవర్నర్ ఉత్తర్వులు!

ప్రవాస భారతీయుల సేవలకు గుర్తింపుగా గవర్నర్ మౌరా హీలీ ప్రకటన

బోస్టన్ నగరంలోనూ 'ఇండియా డే'గా పాటిస్తూ మేయర్ ఉత్తర్వులు

భారత 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు భారత సంఘాల సన్నాహాలు

**న్యూఢిల్లీ, ఆగస్టు 5 :**
అమెరికాలో నివసిస్తున్న ప్రవాస భారతీయులకు అరుదైన గౌరవం దక్కింది. మసాచుసెట్స్ రాష్ట్రంలో ప్రతి ఏటా ఆగస్టు 15వ తేదీని 'ఇండియా డే'గా అధికారికంగా జరపాలని ఆ రాష్ట్ర గవర్నర్ మౌరా హీలీ ప్రకటించారు. రాష్ట్ర ఆర్థిక, సాంస్కృతిక ప్రగతిలో భారతీయ సమాజం **మిగతా 2లో...**



గురువారం ,
ఆగస్టు 06, 2026
మన సమస్య ప్రజావాణి తెలుగు డైలీ


# రైతులు ఆత్మహత్యలు పట్టవా ?

**మొదటి పేజీ తరువాయి**

ఆయన ఆరోపించారు. పొగాకు బ్యారన్లను పరిశీలించిన అనంతరం జగన్ మీడియాతో మాట్లాడారు. "మా ప్రభుత్వ హయాంలో కిలో పొగాకుకు సగటున రూ.289 ధర పలికింది. కొందరు రైతులు రూ.365 వరకు కూడా పొందారు. కానీ ఇప్పుడు ఈ ప్రభుత్వం వచ్చాక ధర రూ.236కు పడిపోయింది. పెట్టుబడి ఖర్చులు పెరుగుతుంటే, గిట్టుబాటు ధర తగ్గిపోవడంతో రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు" అని జగన్ అన్నారు. ప్రభుత్వం కేవలం 21 శాతం పంటను మాత్రమే కొనుగోలు చేసిందని, మిగిలిన పంట విషయంలో వ్యాపారులు, సిండికేట్లతో కుమ్మక్కై రైతులను దగా చేస్తోందని విమర్శించారు.
గిట్టుబాటు ధర లేకపోవడంతో వెంకటేశ్వరరావు అనే రైతు ఆత్మహత్య చేసుకున్నాడని జగన్ వెల్లడించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించేందుకు ప్రభుత్వ ప్రతినిధులు ఎవరూ వెళ్లకపోవడం దారుణమన్నారు. తమ హయాంలో అమలు చేసిన సున్నా వడ్డీ రుణాల పథకాన్ని, రైతు భరోసా కింద అదనంగా ఇచ్చే సహాయాన్ని రద్దు చేశారని, ఉచిత పంటల బీమాను కూడా ఎత్తివేశారని దుయ్యబట్టారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని మండిపడ్డారు.

# అమెరికాలో భారతీయుల ఘనత..

**మొదటి పేజీ తరువాయి**

పోషిస్తున్న కీలక పాత్రకు గుర్తింపుగా ఈ నిర్ణయం తీసుకున్నట్టు ఆమె తెలిపారు. ఈ మేరకు ఒక అధికారిక ప్రకటన జారీ చేశారు. 1947లో బ్రిటిష్ పాలన నుంచి స్వాతంత్ర్యం పొంది, ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా భారత్ ఆవిర్భవించిందని గవర్నర్ తన ప్రకటనలో కొనియాడారు. వైద్యం, టెక్నాలజీ, విద్య, వ్యాపారం వంటి రంగాల్లో ఇండియన్-అమెరికన్లు అందిస్తున్న సేవలను ప్రశంసించారు. అమెరికాలో నివసిస్తున్న 50 లక్షల మంది సహా ప్రపంచవ్యాప్తంగా ఉన్న 3.6 కోట్ల మంది ప్రవాస భారతీయుల పాత్రను ఆమె గుర్తుచేశారు. మరోవైపు, బోస్టన్ నగర మేయర్ మిషెల్ వూ కూడా ఆగస్టు 15ను 'ఇండియా డే'గా ప్రకటిస్తూ ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేశారు. బోస్టన్‌లో కొత్తగా భారత కాన్సులేట్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయడాన్ని ఆమె స్వాగతించారు. గవర్నర్, మేయర్ల నిర్ణయంపై 'ఇండియా అసోసియేషన్ ఆఫ్ గ్రేటర్ బోస్టన్' (ఐఏజీబీ) వంటి భారతీయ సంఘాలు హర్షం వ్యక్తం చేశాయి. భారత 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా బోస్టన్ హార్బర్ వద్ద భారీ పరేడ్, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నాయి. అమెరికా గడ్డపై భారతీయ సమాజానికి లభించిన ఈ గౌరవం పట్ల సర్వత్రా హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.

# రాజకీయ పార్టీగా మారే ఆలోచన లేదు

**మొదటి పేజీ తరువాయి**

ప్రకటించింది. అవసరమైతే రాంచీకి వెళ్లి ఉద్యమంలో ప్రత్యక్షంగా పాల్గొంటామని సీజేపీ చీఫ్ అభిజిత్ దీప్కే వెల్లడించారు. మహారాష్ట్రలోని ఛత్రపతి సంభాజీనగర్‌లో మీడియాతో మాట్లాడిన దీప్కే, జూలై 29 నుంచి రాంచీలో జరుగుతున్న నిరవధిక ఆందోళనకు తమ సంఘీభావం ఉంటుందని చెప్పారు. తాము తప్పకుండా జార్ఖండ్ వెళ్తామని, అక్కడి విద్యార్థుల ప్రతీ డిమాండ్‌కు మద్దతుగా నిలుస్తామని చెప్పారు. ప్రస్తుతం సీజేపీ రాజకీయ పార్టీగా కాకుండా, ప్రెజర్ గ్రూప్‌గా పనిచేస్తుందని దీప్కే వెల్లడించారు. న్యాయవ్యవస్థ, రాజకీయాలు, మీడియా, ఎన్నికల సంఘం వంటి సంస్థలపై ప్రజల విశ్వాసం తగ్గుతోందని, వీటిలో జవాబుదారీతనం తీసుకురావడమే తమ ఉద్యమ లక్ష్యమని చెప్పారు. జార్ఖండ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌తో పాటు ఇతర నియామక పరీక్షల్లో జరిగిన అక్రమాలపై రిటైర్డ్ హైకోర్టు న్యాయమూర్తులతో స్వతంత్ర దర్యాప్తు జరపాలని అభ్యర్థులు డిమాండ్ చేస్తున్నారు.

# తెలంగాణలో ఎమర్జెన్సీకి ఇక ఒకే నంబర్..

**హైదరాబాద్,ఆగస్టు 5**

తెలంగాణలో అత్యవసర సేవల కోసం ఇకపై ఒకే నంబర్ అందుబాటులో ఉంటుంది. ఇప్పటి వరకు పోలీసులకు 100, అంబులెన్స్, అగ్నిమాపక సేవలకు వేర్వేరు నంబర్లను ఉపయోగించగా, ఇక నుంచి వాటన్నింటికీ డయల్ 112 అమల్లోకి వచ్చింది. హైదరాబాద్‌లో కొత్త ఎమర్జెన్సీ కాల్ సెంటర్‌ను డీజీపీ సీవీ ఆనంద్ ప్రారంభించారు. కొత్త విధానంతో పోలీసు, అంబులెన్స్, అగ్నిమాపక సహా ఇతర అత్యవసర సేవలు ఒకే వేదికపైకి వస్తాయి. రోడ్డు ప్రమాదాలు, దోపిడీలు, గొడవలు, మహిళలపై వేధింపుల వంటి అత్యవసర పరిస్థితుల్లో 112కు కాల్ చేస్తే వెంటనే స్పందన లభించేలా వ్యవస్థను రూపొందించినట్లు డీజీపీ తెలిపారు. ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి కాల్స్‌ను పర్యవేక్షిస్తారు. 112కు ఫోన్ వచ్చిన వెంటనే కాలర్ వివరాలు, లొకేషన్‌ను గుర్తించి సమీప పోలీస్ స్టేషన్, అగ్నిమాపక సిబ్బంది, అవసరమైన బృందాలకు సమాచారం పంపిస్తారు. దీంతో సహాయక చర్యలు మరింత వేగంగా ప్రారంభమవుతాయని అధికారులు చెబుతున్నారు. డయల్ 112 సేవలు రోజుకు 24 గంటలు, ఏడాది పొడవునా అందుబాటులో ఉంటాయి. భవిష్యత్తులో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను మరింత విస్తృతంగా వినియోగించి అత్యవసర సేవల సామర్థ్యాన్ని పెంచాలని తెలంగాణ పోలీస్ శాఖ లక్ష్యంగా పెట్టుకున్నట్లు డీజీపీ వెల్లడించారు.

# హైడ్రా చీఫ్ రంగనాథ్ సంతకం ఫోర్జరీ..

**మొదటి పేజీ తరువాయి**

తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. హైడ్రా కార్యాలయం నుంచి ఎలాంటి అధికారిక అనుమతులు లేకుండానే, కమిషనర్ పేరు మీద దొంగ సంతకాలతో ఫేక్ ఎన్‌ఓసీలు సృష్టించారు. ఇంటర్మీడియట్ బోర్డు నుంచి అఫిలియేషన్ (అనుమతులు) సాధించడం కోసం సదరు ప్రైవేటు కాలేజీలు ఈ నకిలీ పత్రాలను సమర్పించాయి. అయితే బోర్డు అధికారులు, హైడ్రా యంత్రాంగం డాక్యుమెంట్లను క్షుణ్ణంగా పరిశీలించినప్పుడు ఆ సర్టిఫికెట్లు నకిలీవని, వారి సంతకాలు ఫోర్జరీకి గురయ్యాయని తేలింది. ఈ దారుణ అక్రమంపై స్పందించిన హైడ్రా అడిషనల్ డైరెక్టర్లు.. మోసానికి పాల్పడిన 8 కాలేజీల గుర్తింపును రద్దు చేయాలని కోరుతూ లేక్ పోలీస్ స్టేషన్‌లో అధికారికంగా ఫిర్యాదు చేశారు.

**ఫోర్జరీకి పాల్పడిన జూనియర్ కాలేజీలు ఇవే:**

శ్రీ చైతన్య జూనియర్ కాలేజ్, చాంద్రాయణగుట్ట,రెసోనెన్స్ జూనియర్ కాలేజ్, ఎస్ఆర్ నగర్
హైందవి జూనియర్ కాలేజ్, బర్కత్‌పుర,ప్రియాం జూనియర్ కాలేజ్, మెహదీపట్నం
న్యూ ఎరా జూనియర్ కాలేజ్, చిక్కడపల్లి,మదర్స్ గర్ల్స్ జూనియర్ కాలేజ్, విద్యానగర్
షాహీన్ జూనియర్ కాలేజ్, శివరాంపల్లి, వశిష్ట జూనియర్ కాలేజ్, తెల్లాపూర్.

# 22ఏ భూముల పేరిట అన్యాయం జరగదు

**మొదటి పేజీ తరువాయి**

ఉద్దేశపూర్వకంగా ఒక్క సెంటు భూమిని కూడా 22ఏ నిషేధిత జాబితాలో చేర్చలేదని మంత్రి స్పష్టం చేశారు. ప్రజలను ఇబ్బందులకు గురిచేయాలనే ఉద్దేశం ఈ ప్రభుత్వానికి ఎన్నడూ లేదని, వివాదాలు లేని ప్రైవేట్ భూములను నిషేధిత జాబితాలో చేర్చిందన్న ప్రచారం పూర్తిగా అవాస్తవమని పేర్కొన్నారు. బుధవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలోని తన కార్యాలయంలో క్యూర్ పరిధిలోని 22ఏ నిషేధిత భూములకు సంబంధించి వివిధ మాధ్యమాల్లో వచ్చిన కథనాలు, ప్రజల ఫిర్యాదులు, హైకోర్టు ఆదేశాలు, ప్రభుత్వ విధానాలపై మంత్రి ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి శేషాద్రి, రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్, స్టాంప్స్ / రిజిస్ట్రేషన్ ఐజీ రాజీవ్ గాంధీ హనుమంతు, హైదరాబాద్, రంగారెడ్డి, సంగారెడ్డి జిల్లాల కలెక్టర్లు, మేడ్చల్ మల్కాజిగిరి అదనపు కలెక్టర్‌తో పాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఈ సమావేశం క్యూర్ పరిధి జిల్లాలకు సంబంధించినదైనా, ఇందులో ఇచ్చిన ఆదేశాలు రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లు, రెవెన్యూ అధికారులు, స్టాంప్స్ / రిజిస్ట్రేషన్ అధికారులు తప్పనిసరిగా అమలు చేయాలని స్పష్టం చేశారు. 22ఏ అంశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారి ఆలోచనలు, సూచనలు అనుగుణంగా ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాన్ని అధికారులు పూర్తిగా అర్థం చేసుకుని అదే స్ఫూర్తితో పనిచేయాలని ఆదేశించారు. అర్హులైన వ్యక్తికి న్యాయం చేయడం ప్రభుత్వ బాధ్యత. అదే సమయంలో ప్రభుత్వ భూములు కాపాడటం కూడా అంతే ముఖ్యమైన బాధ్యత అని అన్నారు. నిషేధిత జాబితాలో ఉన్న భూములను సమగ్రంగా పరిశీలించి, చట్టబద్ధంగా, నిబంధనల మేరకు అర్హత ఉన్న భూములను గుర్తిస్తూ, ప్రజలకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి కేసును వాస్తవాలు, రికార్డులు, చట్టపరమైన అంశాల ఆధారంగా పరిశీలించి నిర్ణయాలు తీసుకోవాలని ఆదేశించారు. 22ఏకు సంబంధించిన దరఖాస్తులు, ఫిర్యాదులు ఏ స్థాయిలో వచ్చినా పెండింగ్‌లో ఉంచకుండా నిర్ణీత కాలవ్యవధిలో పరిష్కరించాలని మంత్రి స్పష్టం చేశారు.

# తుమ్మిడిహెట్టికి అనుమతులు ఇప్పించండి..

**మొదటి పేజీ తరువాయి**

150 మీటర్లకు పెంచినా ముంపు 1000 హెక్టార్లలోపు ఉంటుందని తెలిపారు. తుమ్మిడిహెట్టి నిర్మాణంతో ఎత్తిపోతల ఖర్చు లేకుండా గ్రావిటీతో నీటి సరఫరాకు అవకాశం ఉంటుందని వివరించారు. కేంద్ర జల్‌శక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌తో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సోమవారం భేటీ అయ్యారు. ఈ భేటీలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎంపీలు, ఢిల్లీలోని తెలంగాణ భవన్ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి జితేందర్ రెడ్డి పాల్గొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఢిల్లీలో పర్యటిస్తున్నారు. బుధవారం పలువురు కేంద్రమంత్రులను సీఎం కలవనున్నారు. ఈ మేరకు ముఖ్యమంత్రి షెడ్యూల్ బిజీబిజీగా ఉంది. కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి భూపేందర్ యాదవ్‌తో.. సీఎం రేవంత్‌రెడ్డి భేటీ అయ్యారు. ఈ సమావేశంలో తెలంగాణ అభివృద్ధి గురించి పలు అంశాలపై చర్చించారు. రాష్ట్రంలో ప్రాజెక్టులు, రహదారులకు శాఖాపరమైన అనుమతులపై కేంద్రమంత్రికి వినతిపత్రం ఇచ్చారు. పాలమూరు-రంగారెడ్డి, సీతమ్మ సాగర్, ఎస్ఆర్వీ ఆర్ డిండి, గౌరవెల్లి ప్రాజెక్టులకు పర్యావరణ అనుమతులు ఇవ్వాలని సీఎం విజ్ఞప్తి చేశారు. ఈ భేటీలో తెలంగాణ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎంపీలు పాల్గొన్నారు. ఇకపోతే ప్రధాని మోదీని తిడితే భాజపా రాష్ట్రాల్లో ఒక్క కేసు అయినా పెట్టారా..? అని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. ప్రధానిని దూషిస్తే తమ ప్రభుత్వం కేసు నమోదు చేసిందని చెప్పారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం మీడియాతో చిట్‌చాట్‌గా మాట్లాడారు. ఒక డీఎస్పీని బదిలీ చేశారని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అంటున్నారని.. అధికారిని బదిలీ చేయడం ప్రభుత్వానికి ఉన్న అధికారమని పేర్కొన్నారు. తన పరిధిలో ఉంది కాబట్టే బదిలీ చేశానని చెప్పారు. భాజపా నేతలు కూడా అసభ్యంగా దూషిస్తున్నారని సీఎం విమర్శించారు. కాక్రోచ్ జనతా పార్టీని, విద్యార్థులను అంతకంటే ఎక్కువే దూషించారని పేర్కొన్నారు.

# విశాఖలో పీవీ సింధు అకాడమీకి శంకుస్థాపన

**అమరావతి,ఆగస్టు 5 :**

ఒలింపిక్ పతకాలను అథ్లెట్లు గెలుస్తారని, కానీ ఆ ఒలింపిక్ కలలను సాకారం చేసేది అకాడమీలేనని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అన్నారు. పీవీ సింధు అకాడమీ అలాంటి ఛాంపియన్లను తయారుచేసే గొప్ప సంస్థగా ఎదుగుతుందని ఆయన ఆకాంక్షించారు. బుధవారం విశాఖపట్నంలో 'పీవీ సింధు సెంటర్ ఫర్ స్పోర్ట్స్ ఎక్సలెన్స్' శంకుస్థాపన కార్యక్రమంలో లోకేశ్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ అకాడమీ కేవలం ఒక భవనం కాదని, భావి భారత ఛాంపియన్లకు పునాది అని ఆయన అభివర్ణించారు. ఈ అకాడమీ ఏర్పాటు వెనుక ఉన్న స్ఫూర్తిదాయక నేపథ్యాన్ని లోకేశ్ వివరించారు. "పీవీ సింధు తన హృదయానికి దగ్గరైన ఒక కలతో ముఖ్యమంత్రి చంద్రబాబును కలిశారు. ఒక బ్యాడ్మింటన్ అకాడమీ నిర్మించాలనే తన ఆశయాన్ని పంచుకున్నారు. కానీ, మన ముఖ్యమంత్రి ఎప్పుడూ ఉన్నదాని కంటే గొప్పగా ఆలోచించమని సవాల్ విసురుతారు. ఆయన సింధుతో 'కేవలం బ్యాడ్మింటనే ఎందుకు? అంతకు మించి ఆలోచించు. వివిధ క్రీడల్లో నైపుణ్యం ఉన్న పిల్లలందరికీ శిక్షణ ఇచ్చే ఒక సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ నిర్మించు' అని ప్రోత్సహించారు. ఈ రోజు మనం చూస్తున్న ఈ బృహత్ కార్యం ఆ దార్శనికతకు ప్రతిరూపం" అని లోకేశ్ తెలిపారు. ఇది కేవలం ఒక సౌకర్యం నిర్మించడం కాదని, ఒక వారసత్వాన్ని నిర్మించడం అని ఆయన అన్నారు.
ప్రభుత్వ విధానాలను వివరిస్తూ, చదువుతో పాటు క్రీడలకు తమ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని లోకేశ్ స్పష్టం చేశారు. "తరగతి గది జ్ఞానాన్ని నిర్మిస్తే, క్రీడా మైదానం వ్యక్తిత్వాన్ని నిర్మిస్తుంది. అందుకే రాష్ట్రంలోని పాఠశాలల్లో శనివారాలను 'నో బ్యాగ్ డే'గా ప్రకటించాం. విద్యార్థులకు నచ్చిన క్రీడను ఎంచుకునే స్వేచ్ఛ ఇచ్చి, వారికి అవసరమైన క్రీడా పరికరాలను అందిస్తున్నాం" అని తెలిపారు. క్రీడలు క్రమశిక్షణ, గౌరవం, ఓటమిని ఎదుర్కొనే ధైర్యాన్ని నేర్పుతాయని, అందుకే ప్రతి బిడ్డ ఒక క్రీడ ఆడాలని ఆయన అభిప్రాయపడ్డారు. హైదరాబాద్‌లో సైబర్ సిటీ నిర్మిస్తున్నప్పుడు చాలా మంది సందేహాలు వ్యక్తం చేశారని, కంప్యూటర్లు కడుపు నింపుతాయా అని ప్రశ్నించారని లోకేశ్ గుర్తుచేశారు. "కానీ ఆ ఒక్క భవనం హైదరాబాద్‌లో ఐటీ విప్లవానికి నాంది పలికింది. అదేవిధంగా, ఈ అకాడమీ కూడా ఆంధ్రప్రదేశ్ క్రీడా రంగంలో ఒక విప్లవాత్మక మార్పునకు ఉత్ప్రేరకంగా నిలుస్తుందని నేను గట్టిగా నమ్ముతున్నాను" అని లోకేశ్ ధీమా వ్యక్తం చేశారు. కాంట్రాక్టర్ దత్తాత్రేయకు 18 నెలల గడువు విధిస్తూ, 2028 మే నాటికి రిబ్బన్ కటింగ్ ఉండాలని స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్‌ను కేవలం గొప్ప విద్యార్థులు, పరిశ్రమలకే కాకుండా, గొప్ప క్రీడాకారులను తయారుచేసే గమ్యస్థానంగా మార్చడమే తమ కల అని లోకేశ్ అన్నారు. "ఈ అకాడమీ గేట్ల నుంచి ఒకనాడు ఆశతో అడుగుపెట్టిన చిన్నారి, కొన్నేళ్ల తర్వాత ఒలింపిక్ స్టేడియంలో మన మువ్వన్నెల జెండాను మోస్తుంది. ఆ ప్రయాణం ఇక్కడే ప్రారంభమైందని మనమందరం గుర్తుంచుకుంటాం. 'సింధు చేయగలిగితే, నేను కూడా చేయగలను' అని ప్రతి బిడ్డ నమ్మాలి" అని పిలుపునిచ్చారు. విశాఖను ఎంచుకున్నందుకు సింధుకు కృతజ్ఞతలు తెలుపుతూ, ప్రభుత్వ పూర్తి మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు.

# మళ్లీ కీలక వడ్డీరేట్లను మార్చని ఆర్‌బీఐ

**రెపో రేటు 5.25 శాతంగానే కొనసాగించిన ఆర్‌బీఐ**
**ద్రవ్య విధానంలో తటస్థ వైఖరి**
**ఎస్‌డీఎఫ్ 5%, ఎంఎస్ఎఫ్, బ్యాంక్ రేటు 5.5%గా కొనసాగింపు**
**ప్రపంచ వాణిజ్య అనిశ్చితిపై ఆర్‌బీఐ ఆందోళన**
**దేశీయ ఆర్థిక వ్యవస్థ బలంగానే ఉందన్న ఆర్‌బీఐ**

**న్యూఢిల్లీ, ఆగస్టు 5 :**

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మరోసారి కీలక వడ్డీ రేట్లలో ఎలాంటి మార్పులు చేయలేదు. ద్రవ్య విధాన కమిటీ (ఎంపీసీ) సమావేశం తర్వాత రెపో రేటును 5.25 శాతంగానే కొనసాగిస్తున్నట్టు ఆర్‌బీఐ ప్రకటించింది. అంతర్జాతీయ ఉద్రిక్తతలు, పెరుగుతున్న వాణిజ్య అనిశ్చితి దృష్ట్యా తటస్థ వైఖరినే కొనసాగిస్తున్నట్టు వెల్లడించింది.
రెపో రేటులో మార్పు లేకపోవడంతో ప్రస్తుతం ఉన్న హోమ్ లోన్, వాహన రుణం, వ్యక్తిగత రుణాల ఈఎంఐలు వెంటనే పెరగవు. కొత్త రుణాలపై కూడా బ్యాంకులు ప్రస్తుత వడ్డీ రేట్లనే కొనసాగించే అవకాశం ఉంది. ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా మాట్లాడుతూ.. అమెరికా కొత్త సుంకాలు విధించడం వల్ల ప్రపంచ వాణిజ్య పరిస్థితుల్లో అనిశ్చితి కొనసాగుతోందన్నారు. పశ్చిమాసియా సంక్షోభం ప్రభావంతో ముడి చమురు ధరలు, ఆర్థిక మార్కెట్లు ఇంకా ఒడుదొడుకులకు లోనవుతున్నాయని చెప్పారు.
స్టాండింగ్ డిపాజిట్ ఫెసిలిటీ (ఎస్‌డీఎఫ్) రేటును 5 శాతంగానే కొనసాగించారు. మార్జినల్ స్టాండింగ్ ఫెసిలిటీ (ఎంఎస్ఎఫ్) రేటు, బ్యాంక్ రేటును 5.5 శాతంగా యథాతథంగా ఉంచారు.
ద్రవ్యోల్బణం ఇటీవల కొంత పెరిగినా ఆర్‌బీఐ నిర్దేశించిన పరిమితుల్లోనే ఉందని గవర్నర్ తెలిపారు. ముడి చమురు ధరల పెరుగుదల, రూపాయి మారకపు విలువలో మార్పులు, పశ్చిమాసియా పరిణామాలు ఆర్‌బీఐ నిర్ణయాలపై ప్రభావం చూపుతున్న ప్రధాన అంశాలుగా పేర్కొన్నారు.
మరోవైపు దేశీయ ఆర్థిక వ్యవస్థ బలంగానే ఉందని ఆర్‌బీఐ అభిప్రాయపడింది. వృద్ధి రేటులో ఊపు కొనసాగడం, సానుకూల వర్షపాతం, విదేశీ పెట్టుబడుల ప్రవాహం ఆర్థిక వ్యవస్థకు మద్దతుగా నిలుస్తున్నాయని వెల్లడించింది.
అయితే కొన్ని రంగాల్లో ప్రారంభ దశ ఒత్తిడి కనిపిస్తోందని సంజయ్ మల్హోత్రా అన్నారు. ద్రవ్యోల్బణం, ఆర్థిక వృద్ధి అంచనాల చుట్టూ ఇంకా గణనీయమైన ప్రమాదాలు పొంచి ఉన్నాయని వ్యాఖ్యానించారు.
జూన్‌లో జరిగిన గత ఎంపీసీ సమావేశంలో కూడా రెపో రేటును 5.25 శాతంగానే కొనసాగించారు. అదే సమావేశంలో 2026-27 ఆర్థిక సంవత్సరానికి దేశ జీడీపీ వృద్ధి అంచనాను 6.9 శాతం నుంచి 6.6 శాతానికి ఆర్‌బీఐ తగ్గించింది. ప్రపంచ అనిశ్చితి, భౌగోళిక ఉద్రిక్తతలు, సరఫరా వ్యవస్థలో అంతరాయాలు, ఇంధన ధరల పెరుగుదల ఇందుకు కారణాలని అప్పట్లో పేర్కొంది.

# తెలంగాణ ప్రాజెక్టుల అనుమతులు రద్దుచేసే కుట్ర

**మొదటి పేజీ తరువాయి**

ఏపీకి ఎక్కడిదని హరీశ్ రావు ప్రశ్నించారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హరీశ్ రావు మాట్లాడుతూ.. కేసీఆర్ ప్రభుత్వంలో 7 ప్రాజెక్టులకు అనుమతులు తెస్తే.. ఆ అనుమతులు రద్దు చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రతిపాదిస్తే, జీఆర్ఎంబీ ఎజెండాలో పెట్టాడు. కాళేశ్వరం, సీతారామ లాంటి 7 ప్రాజెక్టులు రద్దు చేయండి.. తెలంగాణ నోటికాడ ముక్క లాక్కొండని ప్రతిపాదించారు. దీన్ని ఏ విధంగా అర్థం చేసుకోవాలన్నారు. ఈనెల 18న జరగనున్న గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు సమావేశం అజెండాపై హరీశ్ రావు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో తెలంగాణ ప్రాజెక్టులకు వచ్చిన అనుమతులను సమీక్షించాలని జిఆర్ఎంబి సమావేశ అజెండాలో చేర్చారని ఆరోపించారు. అజెండా వచ్చి వారం రోజులు గడిచినా ఎవరూ మాట్లాడటం లేదని విమర్శించారు. ఏడు ప్రాజెక్టులకు వచ్చిన అనుమతులు రద్దు చేయాలని ఏపీ ప్రభుత్వం అడిగితే అజెండాలో ఎలా చేరుస్తారని ప్రశ్నించారు. ఏపీ కోసమే అజెండా ఉన్నట్లు కనిపిస్తోందని ఆరోపణలు గుప్పించారు. తెలంగాణ ప్రాజెక్టులను వ్యతిరేకించడం లేదని ఏపీ ముఖ్యమంత్రి చెబుతున్నారని, కానీ ఇటీవల తెలంగాణ ప్రాజెక్టులను అడ్డుకోవాలని కేంద్రానికి ఏపీ ప్రభుత్వం లేఖ రాసిందని హరీశ్ తెలిపారు. తెలంగాణ నీటి ప్రయోజనాలను ఏపీకి తాకట్టు పెడుతున్నారా అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. జీఆర్ఎంబీలో రెండు రాష్ట్రాలుంటాయి. కేంద్రప్రభుత్వం చైర్మన్‌గా ఉంటే.. ఓవైపు తెలంగాణ ఇంజనీర్లు, మరోవైపు ఏపీ ఇంజనీర్లు ఉంటారు.. జీఆర్ఎంబీలో ఈ ఎజెండా తయారవుతుంటే తెలంగాణ ఇంజనీర్లు ఏం చేస్తున్నారని హరీశ్ రావు ప్రశ్నించారు. ఒకవేళ తెలంగాణ ఇంజనీర్లు రేవంత్ రెడ్డికి చెప్పినా ఆయన పట్టించుకోలేదా..? అసలు ఈ ఎజెండా ఎట్లా వచ్చింది. ఇచ్చిన ప్రాజెక్టుల అనుమతులు రద్దు చేయాలని అడిగే ధైర్యం ఆంధ్రప్రదేశ్‌కు ఎక్కడిది. ఇది ఎజెండాలో పెట్టే జీఆర్ఎంబీకి ఎక్కడిది..? అని హరీశ్ రావు ప్రశ్నించారు. తెలంగాణ అంటే ఎట్లా కనబడుతుంది మీకు. త్యాగాల పునాదుల మీద, పోరాటాల మీద సాధించుకున్న ఈ తెలంగాణ నీళ్ల కోసం జరిగిన ఈ ఉద్యమంలో కేసీఆర్ కష్టపడి 383 టీఎంసీల గోదావరి జలాలను మేం అనుమతులు తెచ్చినమన్నారు. తెచ్చిన అనుమతులు రద్దయితయా..? అని హరీశ్ రావు అడిగారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 3 ఏండ్లలో ఒక్క ప్రాజెక్టుకు కూడా అనుమతి తేలేదు.. ఒక్క టీఎంసీకి కూడా మీకు క్లియరెన్స్‌లు తేలేదు. మీరొచ్చిన తర్వాత డీపీఆర్‌లు రిటర్న్ వచ్చినయి. సమ్మక్క బ్యారేజ్, పాలమూరు ఎత్తిపోతల పథకం డీపీఆర్ రిటర్న్ వచ్చింది. వార్ధా డీపీఆర్ రిటర్న్ వచ్చింది ఒక్కో ప్రాజెక్టు వాపసు వస్తున్నాయి. పైగా బీఆర్ఎస్ తెచ్చిన అనుమతులు రద్దు చేయాలనే ఎజెండా వచ్చింది. ఎంత చేతకాని దద్దమ్మ ప్రభుత్వం ఇదని హరీశ్ రావు మండిపడ్డారు. బీఆర్ఎస్ ప్రభుత్వం 2022 ఆగస్టు 25న ఎంతో కష్టపడి సమ్మక్క సాగర్ ప్రాజెక్టుకు అనుమతులు సాధించిందని హరీశ్ రావు గుర్తుచేశారు. అయితే ఇప్పుడు ఆ సమ్మక్క సాగర్ ప్రాజెక్టుకు ఉరి వేసేందుకు పెద్ద ఎత్తున కుట్ర జరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. కర్ణాటకలో ముగ్గురు ముఖ్యమంత్రుల భేటీ సందర్భంగా 47 టీఎంసీల సమ్మక్క సాగర్ ప్రాజెక్టును వదులుకోవాలని ఆంధ్రప్రదేశ్ కోరగా, తెలంగాణ ప్రభుత్వం దానికి అంగీకరించిందన్నారు. సమ్మక్క సాగర్ ప్రాజెక్టు నీళ్లు వాస్తవానికి ప్రస్తుత ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సొంత నియోజకవర్గమైన హుజూర్ నగర్‌కు వెళ్తాయని, అయినా కూడా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. తాము ఈ అంశాన్ని లేవనెత్తిన రెండు రోజులకే మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కేంద్రానికి లేఖ రాయడం వారి దివాలాకోరుతనానికి నిదర్శనమని ఎద్దేవా చేశారు. తెలంగాణ ప్రాజెక్టులకు సంబంధించిన ఏడు అనుమతులను రివ్యూ చేస్తామని కేంద్రం చెబుతున్నప్పటికీ బీజేపీ నేతలు ఏమాత్రం స్పందించకపోవడాన్ని హరీశ్‌రావు తప్పుబట్టారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి భయపడి కేంద్ర మంత్రులు పెదవులు మూసుకుంటున్నారని, దీనిపై బీజేపీ వెంటనే స్పందించకపోతే తెలంగాణ ప్రయోజనాల కోసం మరో ఉద్యమానికి సిద్ధమవుతామని హెచ్చరించారు. తెలంగాణలో ప్రస్తుతం చంద్రబాబు బంటు ముఖ్యమంత్రిగా ఉన్నారు కాబట్టే జీఆర్ఎంబీ అజెండాలో ఇలాంటి ప్రతిపాదనలు వస్తున్నాయని, ఒకవేళ కేసీఆర్ సీఎంగా ఉంటే ఆంధ్రప్రదేశ్ లేదా కేంద్రానికి ఇంత ధైర్యం వచ్చేదా అని ప్రశ్నించారు. ఏపీ మూలాలు ఉన్న అధికారులు తెలంగాణ ఇరిగేషన్ శాఖలో బాధ్యతలు వహిస్తుండటం వల్లే ఇలా జరుగుతోందని ఆరోపించారు. జీఆర్ఎంబీ సమావేశ అజెండా నుంచి గోదావరి, బనకచర్ల అంశాలను తొలగించాలని, ఈ అజెండాను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. దీనిపై పార్లమెంట్‌లో ఉన్న కాంగ్రెస్ ఎంపీలు గళం విప్పాలని కోరారు. ఇరిగేషన్ విషయంలో ప్రభుత్వం రిట్, సూట్ పిటిషన్ల పేరుతో ఏడాది కాలంగా సమయం వృథా చేసిందని విమర్శించారు. రేవంత్ రెడ్డి లోపాయికారీ ఒప్పందాలతో గోదావరి, బనకచర్ల ప్రాజెక్టులకు ఒప్పుకున్నారని ఆరోపించారు. గోదావరి జలాల్లో తెలంగాణకు చట్టబద్ధంగా 960 టీఎంసీల నీటి కేటాయింపులు ఉన్నప్పటికీ, రాష్ట్ర హక్కులు కాలరాస్తుంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చూస్తూ బొమ్మలాగా కూర్చున్నారని హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటివరకు ఒక్క ప్రాజెక్టుకు కూడా అనుమతులు తీసుకురాలేదని హరీశ్ రావు విమర్శలు గుప్పించారు. తెలంగాణకు తాగు, సాగునీరు దూరం చేసే కుట్ర జరుగుతోందని హరీశ్ ఆరోపించారు. రాష్ట్రానికి ద్రోహం జరుగుతుంటే ముఖ్యమంత్రి రేవంత్ ఎందుకు మౌనంగా ఉన్నారని నిలదీశారు. గురు దక్షిణ చెల్లించడం కోసం రేవంత్ మౌనంగా ఉన్నారా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో చేతగాని ప్రభుత్వం ఉందని విమర్శించారు. నీటి విషయంలో అన్యాయం జరిగితే తెలంగాణ ఊరుకోదని హెచ్చరించారు. కాళేశ్వరం అనుమతులు రద్దు చేయడమంటే సగం తెలంగాణకు అన్యాయం చేయడమే అని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పాలనలో కృష్ణా జలాలను కూడా సరిగా వాడటం లేదని మాజీ మంత్రి విమర్శించారు. గోదావరిపై ఉన్న నీళ్లను ఎత్తిపోయడం లేదన్నారు. తెచ్చిన అనుమతులు కూడా ఇప్పుడు రద్దయ్యే ప్రమాదం ఉందని తెలిపారు. సమ్మక్క బ్యారేజీకి అనుమతి ఇవ్వొద్దని ఏపీ చెబితే ఉఖీఓఃలో పెట్టారని మండిపడ్డారు. బనకచర్ల, మల్లన్నసాగర్ కడతారు కానీ.. సమ్మక్క బ్యారేజీ ఎందుకు వద్దని హరీశ్ రావు ప్రశ్నించారు.

# తాళ్లపల్లి గ్రామంలో మహిళా గ్రామసభ నిర్వహణ




**ప్రజావాణి/ఇల్లంతకుంట** :ఇల్లంతకుంట మండలంలోని తాళ్లపల్లి గ్రామంలో బుధవారం సర్పంచ్ సింగిరెడ్డి రచన అధ్యక్షతన మహిళా గ్రామసభ నిర్వహించారు. ఈ సమావేశంలో మహిళా సంఘాల సభ్యులు పాల్గొని తమ సమస్యలు, సంఘాల (వీవో) నిర్వహణకు సంబంధించిన అంశాలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. మహిళా సంఘాలకు సంబంధించిన సమస్యలను పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని సర్పంచ్ హామీ ఇచ్చారు.అనంతరం గ్రామంలో పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ మహిళలకు ఉచితంగా మొక్కలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని సర్పంచ్ సింగిరెడ్డి రచన మరియు వెంకటరామిరెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎలుక రామస్వామి మరియు పాలకవర్గం.. గ్రామ పెద్దలు, మహిళా సంఘాల సభ్యులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పెద్దలు,యువకులు,పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మాతా-శిశు సేవలను సద్వినియోగం చేసుకోండి: సూపరింటెండెంట్ డా. టీ.వీ. రాజశేఖర్ రెడ్డి




**మంథని నియోజకవర్గ ప్రతినిధి, ఆగస్టు 5, ప్రజావాణి:** మంథని ఏరియా ఆసుపత్రి మాతా-శిశు ఆరోగ్య కేంద్రంలో గైనకాలజిస్ట్ డా. మామిడిపల్లి స్రవంతి, అనస్థీషియా స్పెషలిస్ట్ డా. గుంట మౌనిక, చిన్నపిల్లల వైద్య నిపుణుడు డా. చిలకలపల్లి నరేష్ ఆధ్వర్యంలో రెండు సిజేరియన్ శస్త్రచికిత్సలు విజయవంతంగా నిర్వహించారు. ఒక బాబు, ఒక పాప జన్మించగా తల్లులు, శిశువులు ఆరోగ్యంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు.మెడికల్ సూపరింటెండెంట్ డా. టీ.వీ. రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రత్యేక చొరవతో రెగ్యులర్ వైద్యులను నియమించడం వల్ల గర్భిణులు, చిన్నారులకు ఉచితంగా నాణ్యమైన వైద్య సేవలు అందుతున్నాయని తెలిపారు. ప్రైవేట్ ఆసుపత్రులకు దీటుగా సేవలు అందిస్తున్న మంథని ఏరియా ఆసుపత్రి మాతా-శిశు సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సమస్యలు ఉంటే నేరుగా సూపరింటెండెంట్‌ను 9885808589 నంబర్‌లో సంప్రదించాలని సూచించారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబుకు గర్భిణులు, ఆశా వర్కర్లు కృతజ్ఞతలు తెలియజేయగా, మంథని ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## 15000 కోట్ల ఫీజు రియంబర్స్ మెంట్స్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి

- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాజీ పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు.
- చందుపట్ల సునీల్ రెడ్డి.



**మన ప్రజావాణి. మంథని ప్రతినిధి.** రామగిరి మండలంలోని జేఎన్టీయూ కాలేజీని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాజీ పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు చందుపట్ల సునీల్ రెడ్డి సందర్శించి స్కాలర్షిప్ బకాయిల సమస్య గురించి తెలుసుకొని బీజేపీ పార్టీ అన్ని విధాలుగా విద్యార్థులకు అండగా ఉంటుందని అన్నారు ఫీజు రియంబర్స్ మెంట్ స్కాలర్షిప్ బాధ్యతలు మరిచిన ప్రభుత్వం 40 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు అగమ్య గోచరం చేసింది సోయి లేని పాలనలో నిజమైన ఫీజు రియంబర్స్మెంట్ పథకం వన్ టైం సెటిల్మెంట్ పేరుతో హామీలను గాలిలో కలిపిన చేతగాని ప్రభుత్వం ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిలో ఇబ్బందుల్లో ఉన్న విద్యార్థులకు అత్యవసర ఆర్థిక ఉపశమనం కల్పించాలి ఎస్సీ ఎస్టీ బీసీ విద్యార్థుల భవిష్యత్తును కాపాడండి అన్నారు పేద కుటుంబాల పిల్లలు బకాయిలు చెల్లించక విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుంది ఈ కార్యక్రమంలో వివిధ మండలాల అధ్యక్షులు బీజేవైఎం నాయకులు సీనియర్ నాయకులు పాల్గొన్నారు

## హబ్సిగూడ డివిజన్ లో పర్యటించిన ఎమ్ ఎల్ ఏ

- ఉప్పల్ ఎమ్ ఎల్ ఏ బండారి లక్ష్మా రెడ్డి





**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 5 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** హబ్సిగూడ డివిజన్‌లోని స్ట్రీట్ నెం. 8లో పర్యటించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హబ్సిగూడ డివిజన్ పరిధిలోని స్ట్రీట్ నెం. 8లో స్థానిక ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి బుధవారం నాడు పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీలోని రహదారులు, డ్రైనేజీ, తాగునీటి సరఫరా, వీధి దీపాలు తదితర మౌలిక సదుపాయాలను పరిశీలించి స్థానికులతో మాట్లాడారు.కాలనీవాసులు తమ ప్రాంతంలో ఉన్న వివిధ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, వాటిని ప్రాధాన్యత ఆధారంగా పరిష్కరించేలా సంబంధిత అధికారులకు తక్షణ ఆదేశాలు జారీ చేశారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే తమ లక్ష్యమని, ఉప్పల్ నియోజకవర్గంలోని ప్రతి కాలనీ అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తెలిపారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అధికారులు పార్టీ నాయకులు పాల్గొన్నారు .

# హైకోర్టుకు యాదాద్రి ఆలయ ట్రస్ట్ బోర్డు ఏర్పాటు వ్యవహారం...

- ట్రస్ట్ బోర్డు ఏర్పాటుపై వివరణ ఇవ్వాలని ప్రభుత్వం బోర్డ్ చైర్మన్ సభ్యులకు నోటీసులు జారీ చేసిన హైకోర్టు.
- పిటిషన్ దాఖలు చేసిన నాగిళ్ల శ్రీనివాస్ వ్యవ స్థాపక ట్రస్టీ భాస్కరయాని నరసింహమూర్తి.





**ఆగస్టు 05 యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెంట బాలరాజు**:యాదాద్రి దేవాలయ ట్రస్ట్ బోర్డు ఏర్పాటు చేస్తూ తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన జీవో నంబర్ 392ను సవాల్ చేస్తూ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన నాగిళ్ల శ్రీనివాస్ , వ్యవస్థాపక ట్రస్టీ భాస్కరయాని నరసింహమూర్తి అనే ఇద్దరు వ్యక్తులు. రాజ్యాంగంలోని 24 , 25 సవరణల ప్రకారం ఆలయ బోర్డులో ప్రజా ప్రతి నిధులకు అవకాశం ఇవ్వ కూడదని కోర్టుకు తెలిపిన పిటిషనర్ తరపు న్యాయ వాది. దీంతో ట్రస్ట్ బోర్డు ఏర్పాటు పై పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వం , దేవాదాయ శాఖ , ఆలయ ఈవో , చైర్మన్ , యాదాద్రి జిల్లా కలెక్టర్ , ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి , ప్రధాన అర్చకులను ఆదేశించిన తెలంగాణ హైకోర్టు.

# గ్రామాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట...

- ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య.




**ఆగస్టు 05 యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెంట బాలరాజు** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం గౌరాయిపల్లి గ్రామంలో ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య బుధవారం రోజు విస్తృతంగా పర్య టించారు. గ్రామంలో ఉదయం మార్నింగ్ వాక్ నిర్వహిస్తూ ఇంటింటికీ వెళ్లి ప్రజలను ఆప్యాయం గా పలకరించి వారి సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ప్రజలు తెలిపిన సమస్య లను శ్రద్ధగా విన్న ఆయన, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకునేలా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.అనంతరం గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను సందర్శించి పనుల పురోగతిని పరిశీలించారు. నాణ్యతతో పాటు నిర్ణీత గడువులోపు ఇళ్ల నిర్మాణం పూర్తయ్యేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ రెండవ విడతలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని , ఆలేరు నియోజకవర్గానికి రెండవ విడతలో అత్యధికంగా ఇళ్ల మంజూరుకు ప్రత్యేకం గా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా గ్రామంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి , నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించారు. గ్రామాభి వృద్ధి కోసం అవసరమైన రహదారులు , తాగునీటి సౌకర్యం , మౌలిక వస తుల కల్పనకు ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయి స్తోందని తెలిపారు.తదుపరి గ్రామ చేనేత సంఘం నూతన పాలక వర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొని సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. చేనేత రంగాన్ని బలోపేతం చేసేందుకు ప్రభుత్వం అన్ని విధాలా సహక రిస్తుందని , చేనేత కార్మికుల సంక్షేమానికి అనేక సంక్షేమ కార్య క్రమాలు అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. గౌరాయిపల్లి గ్రామంలో ఇప్పటికే అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని , రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చి దిద్దుతామని తెలిపారు. ఆలేరు నియోజకవర్గం లోని చెరువులను నీటితో నింపేందుకు ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపడుతోందని , గ్రామాల్లో తాగునీటి సమస్య రాకుండా అవసరమైన చర్యలు తీసు కుంటున్నామని విప్ అయిలయ్య వెల్లడించారు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం లో ఆలేరు నియోజక వర్గాన్ని తెలంగాణలోనే అగ్రస్థానంలో నిలిపేందుకు సమష్టిగా పనిచేయాలని అధికారులు , ప్రజా ప్రతి నిధులకు సూచించారు. రెండవ విడత ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో ఆలేరు నియోజకవర్గానికి ప్రాధాన్యం కల్పించేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని , ప్రతి అర్హ కుటుంబానికి సొంత ఇంటి కలను సాకారం చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని బీర్ల అయిలయ్య స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు , కార్యకర్తలు , ప్రజా ప్రతి నిధులు , సర్పంచులు , ఉప సర్పంచ్లు , వార్డు నెంబర్లు , గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఇక నుంచి ఎంపీడీవో కార్యాలయంలో ప్రజావాణి నిర్వహణ...?

- ప్రజావాణి పోర్టల్‌లోనే ఫిర్యాదుల నమోదు.?
- ట్రాకింగ్ 23 శాఖల అధికారులు హాజరు.
- ప్రజల వినతులకు తక్షణమే పరిష్కారం చూపాలి.
- ప్రజల వద్దకే ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ.




**ఆగస్టు 05 యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెంట బాలరాజు** ప్రజల సమస్యల పరిష్కారాన్ని మరింత వేగవంతం చేసి , ప్రజలకు చేరువ చేయడానికి తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమాన్ని అధికారికంగా అమలు చేస్తూ ప్రణాళిక (వి) శాఖ జీఓ ఎంఎస్ నెం. 4ను మంగళవారం రోజున విడుదల చేసింది. ఉత్తర్వుల ప్రకారం , ప్రతి సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు మండల పరిషత్ (ఎంపీడీవో) కార్యాలయం లో ప్రజావాణి నిర్వహించ నున్నారు. ఈ కార్య క్రమానికి ఎంపీడీవో నోడల్ అధికారిగా వ్యవహరిస్తారు. ప్రజావాణి లో తహసీల్దార్ , ఎంపీఓ , వ్యవసాయ , ఉద్యాన , పశుసంవర్ధక , మత్స్య , విద్య , వైద్య , ఐసీడీఎస్ , బీసీ , ఎస్సీ , ఎస్టీ , మైనార్టీ సంక్షేమ , హౌసింగ్ , ఆర్ అండ్ బీ , ఇరిగేషన్ , విద్యుత్ , మున్సిపల్ తది తర శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరై ప్రజల ఫిర్యాదులను స్వీకరించి వెంటనే చర్యలు చేపట్టాల్సి ఉంటుంది. ప్రజల నుంచి స్వీకరించే ప్రతి ఫిర్యాదు ను ప్రజావాణి పోర్టల్‌లో నమోదు చేసి , ఫిర్యాదు ఐడీతో కూడిన రసీదును అందజేస్తారు. అలాగే ప్రతి మండల ప్రజావాణి కేంద్రం లో కంప్యూటర్ , స్కానర్ , ఇంటర్నెట్ సౌకర్యాలతో ప్రత్యేక హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. వృద్ధులు , దివ్యాంగులు , గర్భిణులు , చిన్నారులతో వచ్చిన మహిళలకు ప్రజా వాణిలో ప్రత్యేక ప్రాధాన్యం కల్పించాలని ఉత్తర్వుల్లో పేర్కొంది. మండల స్థాయిలో ప్రజల సమస్యలకు త్వరితగతిన పరిష్కారం అందించడం , సేవల పంపిణీలో పార దర్శకత , జవాబు దారీతనం పెంపొందించ డమే ఈ నిర్ణయం లక్ష్యమని రాష్ట్ర ప్రభుత్వం వెల్లడించింది.

# హబ్సిగూడ శ్రీ శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి కల్యాణ మహోత్సవం

- పాల్గొన్న ఉప్పల్ కాంగ్రెస్ ఇంచార్జీ మందుముల పరమేశ్వర్ రెడ్డి



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 5 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి హబ్సిగూడ సీట్ నెంబర్ 1 శ్రీ మహంకాళి శ్రీ రామ్ మందిర్ లోని రేణుక ఎల్లమ్మ అమ్మవారి కళ్యాణ మహోత్సవం కార్యక్రమంలో ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు బుధవారం నాడు ముఖ్యఅతిథిగా పరమేశ్వర్ రెడ్డి హాజరయ్యి ఆ రేణుక ఎల్లమ్మ అమ్మవారి దర్శించుకున్నారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రేణుక ఎల్లమ్మ అమ్మవారి ఆశీస్సులు కృపా కటాక్షాలు, ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉప్పల్ నియోజకవర్గ ప్రజలందరూ సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు అనంతరం అర్చకులు ఆలయ కమిటీ సభ్యులు పరమేశ్వర్ రెడ్డి ని శాలువాతో సత్కరించి ఆ అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ బాబు రావు ధర్మకర్తలు విపిన్ అగర్వాల్ ,రఘు సింగమనేని మల్లాది రమాకాంత్ రెడ్డి,అమర వాణి మేక , పెద్దోళ్ల విజయలక్ష్మి, రామేశ్వరం ధర్మరాజు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు విజయ్ కుమార్, జావిద్,మల్లు నాయక్,రామారావు, సాయి, సుమన్ నాయక్,వాసు నాయక్, గణేష్ నాయక్,కిరణ్ నాయక్ పాల్గొన్నారు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు భక్తులు పాల్గొన్నారు.

## తెలంగాణలో అత్యవసర సేవలకు ఇకపై డయల్ 112

**మన సమగ్ర ప్రజావాణి ఆగస్టు 05** తెలంగాణలో పోలీస్, ఫైర్, అంబులెన్స్ తదితర అత్యవసర సేవలను ఒకే నంబర్ ద్వారా ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తూ ఇకపై డయల్ 100 స్థానంలో డయల్ 112 సేవలను ప్రారంభించారు. ఈ కొత్త అత్యవసర స్పందన వ్యవస్థను తెలంగాణ డీజీపీ సివి ఆనంద్ ప్రారంభించారు.ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో పోలీస్, అగ్నిమాపక, అంబులెన్స్ సేవల కోసం వేర్వేరు నంబర్లకు కాల్ చేయాల్సిన అవసరం లేకుండా, 112 నంబర్‌కు కాల్ చేస్తే అవసరమైన సేవలను వేగంగా పొందేలా ఈ వ్యవస్థ రూపొందించబడింది. ప్రజలు ఇకపై అత్యవసర పరిస్థితుల్లో 112 నంబర్‌ను వినియోగించాలని పోలీసు శాఖ సూచించింది.



గురువారం ,
ఆగస్టు 06, 2026
మన సమగ్ర ప్రజావాణి
తెలుగు డైలీ



# ప్రజలకు మంచి చేసే కార్యక్రమానికి నా సహకారం ఉంటుంది

- పద్మశాలి టౌన్ షిప్ కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం లో పాల్గొన్న ఎమ్ ఎల్ ఏ
- ఉప్పల్ ఎమ్ ఎల్ ఏ బండారి లక్ష్మా రెడ్డి







**మేడ్చెల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 5 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** శ్రీ భావన ఋషి వెల్ఫేర్ అసోసియేషన్ ప్రమాణ స్వీకార మహోత్సవానికి బుధవారం నాడు హాజరైన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కాప్రా పద్మశాలి టౌన్షిప్‌లోని కొండా లక్ష్మణ్ బాపూజీ పార్క్‌లో నిర్వహించిన శ్రీ భావన ఋషి వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షురాలు దీప యెములతో పాటు కార్యవర్గ సభ్యులకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలియజేశారు. సమాజఅభివృద్ధి, సేవా కార్యక్రమాలు, ఐక్యతను పెంపొందించే దిశగా అసోసియేషన్ మరింత సమర్థవంతంగా పనిచేయాలని ఆకాంక్షించారు. సామాజిక సేవ, పరస్పర సహకారం, ఐక్యతతో సమాజాభివృద్ధికి కృషి చేసే సంస్థలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజల సంక్షేమం కోసం చేపట్టే ప్రతి మంచి కార్యక్రమానికి తన పూర్తి సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు సోమ శేఖర్ రెడ్డి, సాయి జెన్ శేఖర్, పార్టీ నాయకులు ,కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు

# అభివృద్ధి పనుల లో దూసుకుపోతున్న చిల్కానగర్ డివిజన్

- ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి





**మేడ్చెల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 5 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** 25 లక్షల రూపాయలతో వాటర్ పైప్ లైన్ నిర్మాణానికి శంకుస్థాపన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాజీ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ బీరప్ప గడ్డ డివిజన్లోని శ్రీ సాయిరాం నగర్ కాలనీ, ధర్మపురి కాలనీ, శ్రీనగర్ కాలనీకి సంబంధించిన సుమారు 25 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న మెయిన్ మంచినీటి పైప్ లైన్ శంకుస్థాపనకు ముఖ్య అతిథులుగా ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి మాజీ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ తో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రజలకు మౌలిక సదుపాయాలు అందించడమే మా ముఖ్య లక్ష్యం అని ఎమ్మెల్యే ఎలక్షన్లో ఇచ్చిన ప్రతి ఒక్క హామీని దశలవారీగా పూర్తి చేసుకుంటూ ముందుకు సాగుతున్నామని అన్నారు. బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ పదవీకాలం పూర్తి అయిన కూడా ప్రజల అవసరాలను గుర్తిస్తూ నిరంతరం ప్రజలతో మమేకమై పని చేస్తూ ముందుకు సాగుతున్నారని అభినందించారు. అదేవిధంగా ఒక మంచి నాయకున్ని ఎన్నుకుంటే మౌలిక సదుపాయాల ఏర్పాటుకు అహర్నిశలు కృషి చేస్తాడని, అదేవిధంగా ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా పనిచేస్తారని అన్నారు. కార్యక్రమంలో డీజీఎం సుప్రియ, మేనేజర్ కిష్టయ్య, వర్క్ ఇన్స్పెక్టర్ శేఖర్, సాయిరాం నగర్ కాలనీ , ధర్మపురి కాలనీ, శ్రీనగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కాలనీ మహిళలు బిఆర్ఎస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# శిథిలావస్థలో పారిగాం వంతెన.. ప్రమాదం పొంచి ఉందని స్థానికుల ఆందోళన





**ప్రజావాణి ప్రతినిధి, నక్క సునీల్ కుమార్, ఆగస్టు 05,**సిర్పూర్(టీ): మండలంలోని పారిగాం సమీపంలో ఉన్న వంతెన శిథిలావస్థకు చేరి ప్రమాదకరంగా మారడంతో స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దాదాపు 20 సంవత్సరాల క్రితం నిర్మించిన ఈ వంతెన ప్రస్తుతం కాలక్రమేణా బలహీనపడింది. వర్షాల ప్రభావంతో వంతెనపై పలు చోట్ల పగుళ్లు, గుంతలు ఏర్పడటంతో పాటు కాంక్రీట్ కూడా ఊడిపోతున్నట్లు గ్రామస్తులు చెబుతున్నారు ఈ వంతెనపై ప్రతిరోజూ పారిగాం, సిర్పూర్(టీ)తో పాటు పరిసర గ్రామాలకు చెందిన వందలాది మంది ప్రజలు, విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు రాకపోకలు సాగిస్తున్నారు. అయితే వంతెన శిథిలావస్థకు చేరినప్పటికీ సంబంధిత అధికారులు ఇప్పటివరకు కనీస మరమ్మతులు కూడా చేపట్టకపోవడంపై స్థానికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. భారీ వాహనాలు వెళ్లే సమయంలో వంతెన కంపిస్తున్నట్లు అనిపిస్తోందని, దీంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనన్న భయం వెంటాడుతోందని వారు అంటున్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలతో వంతెన పరిస్థితి మరింత దయనీయంగా మారిందని స్థానికులు చెబుతున్నారు. గతంలో వరదల సమయంలో ఈ వంతెనపై రాకపోకలు నిలిపివేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని, ప్రస్తుతం కూడా వంతెన బలహీనంగా ఉండటంతో ప్రజలు భయభయంగా ప్రయాణిస్తున్నారని తెలిపారు. ప్రమాదం జరిగిన తర్వాత స్పందించే బదులు ముందస్తు చర్యలు తీసుకోవాలని, వంతెనకు సాంకేతిక నిపుణులతో వెంటనే తనిఖీలు నిర్వహించి అవసరమైన మరమ్మతులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. అవసరమైతే వంతెనను పునర్నిర్మించి ప్రజలకు సురక్షిత రాకపోకలు కల్పించాలని వారు అధికారులకు విజ్ఞప్తి చేశారు.

# తల్లిపాలే శిశువుకు తొలి రక్షణ కవచం:

- హరిత, ఏసీడీపీఓ
- ప్రపంచ తల్లిపాల వారోత్సవాల నిర్వహణ





**ప్రజావాణి,నంగునూరు, ఆగస్టు 5:**తల్లిపాలు శిశువు ఆరోగ్యానికి తొలి రక్షణ కవచమని ఏసీడీపీవో హరిత పేర్కొన్నారు. ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా సిద్దిపేట జిల్లా నంగునూరు మండలంలోని మగ్దుంపూర్ గ్రామంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ పాకాల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఏసీడీపీఓ హరిత ముఖ్య అతిథిగా పాల్గొని తల్లిపాల ప్రాధాన్యతపై వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, శిశువు జన్మించిన మొదటి గంటలోపే తల్లిపాలు పట్టించడం ద్వారా బిడ్డకు అవసరమైన పోషకాలు అంది రోగనిరోధక శక్తి పెరుగుతుందని తెలిపారు. పుట్టిన గంటలోపు ముర్రు పాలను (కొలస్ట్రం) తప్పనిసరిగా శిశువుకు ఇవ్వాలని చెప్పారు. అవే బిడ్డకు తొలి టీకాల వంటివని వివరించారు. పుట్టిన తర్వాత మొదటి ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని చెప్పారు. నీరు లేదా ఇతర ఆహార పదార్థాలు ఇవ్వకూడదని సూచించారు. ఆరు నెలలు పూర్తయిన తర్వాత అనుబంధ ఆహారాన్ని ప్రారంభించాలని చెప్పారు. రెండు సంవత్సరాల వయస్సు వచ్చే వరకు తల్లిపాలను కొనసాగించడం వల్ల పిల్లల శారీరక, మానసిక ఎదుగుదల మెరుగు పడుతుందని చెప్పారు. అలాగే వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం ద్వారా తల్లి, బిడ్డ ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని వివరించారు. ప్రతి నెలా చిన్నారులను అంగన్వాడీ కేంద్రానికి తీసుకువచ్చి బరువు తూకం వేయించాలని, ఎత్తు కలిపించుకోవాలని చెప్పారు. తద్వారా పిల్లల ఎదుగుదలను నిరంతరం పర్యవేక్షించ వచ్చని సూచించారు. కార్యక్రమంలో ఆరు నెలలు పూర్తిచేసుకున్న చిన్నారులకు సంప్రదాయబద్ధంగా అన్నప్రాసన నిర్వహించారు. గ్రామ సర్పంచ్ పాకాల శ్రీనివాస్ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించే సేవలను పొందాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ పర్యవేక్షకులు రమాదేవి, ఏఎన్ఎం మంజుల, అంగన్వాడీ టీచర్లు పద్మ, వసంత, ఆశ కార్యకర్త స్వరూప, సీఆర్పీ శిరీష, ఉపసర్పంచ్ సామంతుల లాస్య, గ్రామ కార్యదర్శి గౌతమ్, గ్రామ తల్లులు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# మతిస్థిమితం లేని వ్యక్తికి కడుపునిండా అన్నం పెట్టి ఆర్థిక సాయం చేసిన గ్రామ సామాజిక సేవాకర్త గుగులోతు నరేందర్ నాయక్



**(ప్రజావాణి 5 ఆగస్టు 2026 గరిడేపల్లి మండల రిపోర్టర్)** తమిళనాడుకు చెందిన వ్యక్తి మతిస్థిమితం లేక రోడ్డుపై వెళ్తుండగా గారకుంట తండా గ్రామానికి చెందిన సామాజిక సేవాకర్త గుగులోతు నరేందర్ నాయక్ తన పొలం దగ్గర తీసుకెళ్లి కడుపునిండా అన్నం పెట్టి వాటర్ బాటిల్ థమ్స్ అప్ తిన బండారాలు ఇప్పించి మరియు తాత్కాలిక ఖర్చులకోసం 200 రూపాయలు ఇవ్వడం జరిగింది

# మఠంపల్లి లో వీబీజీరాంజీ ఉద్యోగుల 5వ రోజు నిరసన



**మఠంపల్లి ఆగస్టు 5 (ప్రజావాణి)** పే స్కేలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ వీబీజీరాంజీ ఉద్యోగులు చేపట్టిన పెన్ డౌన్-షట్ డౌన్ నిరసన బుధవారం 5వ రోజుకు చేరుకుంది. మఠంపల్లి మండలంలోని ఉపాధి హామీ కార్యాలయంలో విధులకు దూరంగా ఉంటూ ఉద్యోగులు తమ నిరసనను కొనసాగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న పే స్కేలు, బేసిక్ స్కేల్ కల్పించకపోవడం వలన ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి తమ సమస్యలను తెలియజేస్తున్నప్పటికీ ఎలాంటి స్పందన లేకపోవడం బాధాకరమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే తమకు వేతన శ్రేణి అమలు చేయడంతో పాటు గత 20 సంవత్సరాలుగా పనిచేస్తున్న అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను ఎఫ్టిఈలుగా మార్చాలని, పెండింగ్ వేతనాలను విడుదల చేసి సకాలంలో జీతాలు చెల్లించాలని కోరారు. అదే విధంగా ఇంద్రవెల్లి సభలో మంత్రి సీతక్క ఇచ్చిన హామీని త్వరగా నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించే వరకు పెన్ డౌన్ -- షట్ డౌన్ నిరసన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ నిరసనలో ఏపీఓ ఉమ దేవి, ఈసి సందీప్, సిఓలు రమాదేవి, అఫ్జల్, టెక్నికల్ అసిస్టెంట్లు సక్రు, బుంగయ్య, మల్సూర్ పాల్గొన్నారు.ఐ

# తెలుగు జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ నర్సాపూర్ వైస్ ప్రెసిడెంట్‌గా డి. వినోద్ కుమార్‌కు అపాయింట్‌మెంట్ లెటర్ -- జోగిపేట్ ఎస్సై గిరి శ్రీకాంత్ చేతుల మీదుగా శాలువాతో సత్కారం





**మన సమగ్ర ప్రజావాణి ఆగస్టు 05 (జోగిపేట్) సంగారెడ్డి జిల్లా ప్రతినిధి :**తెలుగు జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ యూనియన్ నూతనంగా నియమితులైన నర్సాపూర్ వైస్ ప్రెసిడెంట్ డి. వినోద్ కుమార్‌కు జోగిపేట్ ఎస్సై గిరి శ్రీకాంత్ చేతుల మీదుగా అపాయింట్‌మెంట్ లెటర్ అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎస్సై గిరి శ్రీకాంత్ మాట్లాడుతూ, సమాజానికి నిజాయితీతో కూడిన వార్తలను అందించడంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. జర్నలిస్టులు ప్రజా సమస్యలను బాధ్యతాయుతంగా వెలుగులోకి తీసుకురావాలని, నూతన బాధ్యతలు స్వీకరించిన డి. వినోద్ కుమార్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగు జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ నేషనల్ సెక్రటరీ టి. సంగమేశ్వర్, నేషనల్ ప్రచార కార్యదర్శి కే. సంగమేశ్వర్, స్టేట్ వైస్ ప్రెసిడెంట్ కృష్ణ, స్టేట్ సహాయ కార్యదర్శి మన్నే పోచయ్యతో పాటు ఇతర సభ్యులు పాల్గొని నూతనంగా నియమితులైన డి. వినోద్ కుమార్‌ను అభినందించారు.

# మంత్రి శ్రీధర్ బాబును మర్యాదపూర్వకంగా కలిసి బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్



**మేడిపల్లి ఆగస్టు 05( మన ప్రజావాణి)** తెలంగాణ రాష్ట్ర ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుని బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ మర్యాద పూర్వకంగా కలిసి, నూతనంగా నియమితులైన బోడుప్పల్ డివిజన్ అధ్యక్షుడు బొమ్మక్ కళ్యాణ్,చెంగిచెర్ల డివిజన్ అధ్యక్షుడు పొగుల దిలీప్ రెడ్డిని మంత్రికి పరిచయం చేశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ నూతనంగా బాధ్యతలు స్వీకరించిన డివిజన్ అధ్యక్షులకు శుభాకాంక్షలు తెలియజేసి,పార్టీ బలోపేతం ప్రజా సమస్యల పరిష్కారంలో సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ బి-బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్,బోడుప్పల్ మాజీ కార్పొరేటర్ కిరణ్ కుమార్ రెడ్డి, పాల్గొన్నారు.

# ఘనంగా ఉప్పల్ మాజీ ఎమ్ ఎల్ ఏ బేతి సుభాష్ రెడ్డి జన్మదిన వేడుకలు



**మేడ్చెల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 5 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా ముందుండి పోరాడిన ఉద్యమకిరీటం ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర స్పెషల్ ఇన్వైటీ బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి బేతి సుభాష్ రెడ్డి జన్మదిన సందర్భంగా చిలుకానగర్ డివిజన్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చిలుకానగర్ డివిజన్ అధ్యక్షులు డప్పు దత్తసాయి, కంటెస్టెడ్ కార్పోరేటర్ గోనె శ్రీకాంత్ ముదిరాజ్, సీనియర్ నాయకులు గోనె అంజయ్య, ఆడేపు అంజయ్య, కావలి నరసింహ, ప్రధాన కార్యదర్శి పెరుమాళ్ శివకుమార్, ఉపాధ్యక్షులు పారుపాటి రామ్ రెడ్డి, పోలోజు శ్రీనివాస్ చారి, నాయకులు ఎక్కలదేవి నర్సింలు, సీకూరి కృష్ణ, రాచకొండ శివకుమార్, కాసుల రామకృష్ణ గౌడ్, కార్తిక్ రెడ్డి, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# చేతి పంపు మొరాయింపుతో ప్రజల అవస్థలు



**ప్రజావాణి ప్రతినిధి, నక్క సునీల్ కుమార్, ఆగస్టు 05,**సిర్పూర్(టీ): మండలంలోని పారిగాం గ్రామం 7వ వార్డులో తాగునీటి సమస్య రోజురోజుకూ తీవ్ర రూపం దాల్చుతోంది. వార్డులోని ప్రధాన చేతి పంపు సరిగా పనిచేయకపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పంపును చాలాసార్లు ఊపిన తర్వాతే నీరు వస్తుండటంతో మహిళలు, వృద్ధులు, చిన్నారులు తాగునీటి కోసం నానా అవస్థలు పడుతున్నారు. ఉదయం, సాయంత్రం నీటి అవసరాలు ఎక్కువగా ఉండే సమయంలో చేతి పంపు వద్ద ప్రజలు ఎక్కువసేపు వేచి ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. ఒక బిందె నీటి కోసం పంపును పలుమార్లు ఊపాల్సి రావడంతో శారీరకంగా ఇబ్బందులు ఎదురవుతున్నాయని గ్రామస్తులు చెబుతున్నారు. ముఖ్యంగా వృద్ధులు, మహిళలు ఈ సమస్యతో మరింత ఇబ్బందులు పడుతున్నారని పేర్కొంటున్నారు. ఈ సమస్యపై పలుమార్లు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఇప్పటివరకు ఎలాంటి శాశ్వత చర్యలు తీసుకోలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. చేతి పంపుకు మరమ్మతులు చేయకపోవడం వల్ల సమస్య మరింత తీవ్రమవుతోందని, తాగునీటి వంటి మౌలిక సదుపాయంపై నిర్లక్ష్యం తగదని గ్రామస్తులు అంటున్నారు. వెంటనే సంబంధిత అధికారులు స్పందించి చేతి పంపును పరిశీలించి అవసరమైన మరమ్మతులు చేపట్టడంతో పాటు, భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు తలెత్తకుండా శాశ్వత చర్యలు తీసుకోవాలని 7వ వార్డు ప్రజలు కోరుతున్నారు.

# సీసీ రోడ్డు నిర్మాణంలో నాణ్యత పాటించాలి

- మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్
- 18 లక్షల సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన మాజీ మేయర్,మాజీ కార్పొరేటర్లు,నాయకులు



**మేడిపల్లి ఆగస్టు 05 ( మన ప్రజావాణి)** సీసీ రోడ్డు నిర్మాణంలో నాణ్యత పాటించాలని బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ అన్నారు. బోడుప్పల్ డివిజన్ పరిధిలోని చిటారమ్మ ఆలయం సమీపంలో రూ. 18 లక్షల వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను, రానున్న బోనాల మహోత్సవాల నేపథ్యంలో మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్,డివిజన్ అధ్యక్షుడు బొమ్మక్ కళ్యాణ్ కుమార్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీ వాసుల సౌకర్యం కోసం నాణ్యతతో కూడిన సీసీ రోడ్డు నిర్మించాలని అధికారులకు సూచించారు. బోనాల పండుగకు ముందే సీసీ రోడ్డు పనులను పూర్తి చేసి భక్తులు,స్థానిక ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సంబంధిత అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో చెంగిచెర్ల డివిజన్ అధ్యక్షుడు పొగుల దిలీప్ రెడ్డి,మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ బి–బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, మాజీ కార్పొరేటర్ కిరణ్ కుమార్ రెడ్డి,స్థానిక నాయకులు జెనిగె వెంకటేష్,ఉప్పరి అనిల్, పక్కా రాజు,కొత్త రఘు, శ్రీనివాస్,సురేష్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# గుంతను పూడ్చడం మర్చిపోయిన అధికారులు



**మన ప్రజావాణి. మంథని ప్రతినిధి.** మంథని మండలం గుంజపడుగు గ్రామంలోని మెయిన్ రోడ్డుకు ఆనుకొని ఉన్న మంచినీటి పైప్ లైన్ ను రిపేర్ చేసి న తర్వాత తీసిన గుంతను నెల రోజులైనా పూడ్చకపోవడంతోని పరిసరాలలో ఉన్నటువంటి ప్రజలు ఇబ్బందికి గురవుతున్నారు ప్రమాదవశాత్తు గుంతలో పడి ప్రమాదానికి గురైతే ఎవరు బాధ్యత వహిస్తారని వాపోతున్నారు దీనిని గమనించి సంబంధిత అధికారులు గుంతను పూడ్చివేయాలని ప్రజలు కోరుతున్నారు

# కన్నెపల్లిలో సంకల్ప్ గ్రామసభ.. గ్రామాభివృద్ధికి ప్రజల భాగస్వామ్యమే కీలకం



**ప్రజావాణి ప్రతినిధి, నక్క సునీల్ కుమార్, ఆగస్టు 5,**కౌటాల:మండలంలోని కన్నెపల్లి గ్రామ పంచాయతీలో గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక (GPDP)లో భాగంగా బుధవారం సంకల్ప్ గ్రామసభను నిర్వహించారు. గ్రామాభివృద్ధి ప్రణాళిక రూపకల్పనలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించడం, గ్రామ అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులకు ప్రాధాన్యత కల్పించడం ఈ సమావేశం ప్రధాన ఉద్దేశంగా నిర్వహించారు. సమావేశంలో గ్రామంలోని మౌలిక సదుపాయాల అభివృద్ధి, తాగునీటి సౌకర్యం, పారిశుద్ధ్యం, అంతర్గత రహదారులు, వీధి దీపాలు, డ్రైనేజీ వ్యవస్థ, విద్య, ఆరోగ్యం, పచ్చదనం పెంపు వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. గ్రామ ప్రజలు తమ వార్డుల్లో ఎదురవుతున్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి, పరిష్కారానికి అవసరమైన సూచనలు చేశారు. గ్రామ ప్రజల అభిప్రాయాలు, అవసరాలను పరిగణనలోకి తీసుకొని గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికను రూపొందిస్తామని అధికారులు తెలిపారు. గ్రామాభివృద్ధి ప్రభుత్వంతో పాటు ప్రజల సహకారంతోనే సాధ్యమవుతుందని, ప్రతి ఒక్కరూ గ్రామసభల్లో చురుకుగా పాల్గొని తమ అభిప్రాయాలను తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మోర్లె పార్వతి, ఉపసర్పంచ్ మోర్లె సమత––రాజు, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి, గ్రామస్థులు పాల్గొని గ్రామాభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు.

# డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

- మాదకద్రవ్యాల నిర్మూలనకు యువత ముందుండాలి: ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి




**పటాన్‌చెరు, ఆగస్టు 5 (ప్రజావాణి):**మాదకద్రవ్యాల నిర్మూలన ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని, డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని మైత్రి మైదానంలో నషా ముక్తి భారత్ అభియాన్, బ్రహ్మకుమారీస్ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన మాదకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల, కళాశాల విద్యార్థులతో కలిసి మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని ప్రతిజ్ఞ చేయించిన ఎమ్మెల్యే, అనంతరం మాట్లాడుతూ యువత దేశ భవిష్యత్తు అని,వారిని మాదకద్రవ్యాల బారిన పడకుండా కాపాడాల్సిన బాధ్యత తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు,ప్రజాప్రతినిధులు, పోలీసులు,సామాజిక సంస్థలు,ప్రజలందరిపై ఉందన్నారు. డ్రగ్స్ వినియోగం వల్ల వ్యక్తిగత ఆరోగ్యంతో పాటు కుటుంబాలు, సమాజం, దేశ భవిష్యత్తు కూడా దెబ్బతింటుందని ఆయన పేర్కొన్నారు. మాదకద్రవ్యాల వ్యసనం నేరాలు, హింస, ఆరోగ్య సమస్యలు, ఆర్థిక ఇబ్బందులకు దారితీస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు డ్రగ్స్ నియంత్రణకు కఠిన చర్యలు చేపడుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద కార్యకలాపాలపై వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. యువత చదువు, క్రీడలు, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాలపై దృష్టి సారించి తమ జీవితాలను ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలని సూచించారు. ప్రతి గ్రామం, ప్రతి కాలనీ, ప్రతి విద్యాసంస్థ డ్రగ్స్ రహిత ప్రాంతంగా మారాలంటే ప్రజల సహకారం అత్యంత అవసరమని, సమాజంలో విస్తృత అవగాహన కల్పించడం ద్వారానే మాదకద్రవ్యాల నిర్మూలన సాధ్యమవుతుందని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు విజయ్ కుమార్, బాల్ రెడ్డి, నర్రా బిక్షపతి, అశోక్, హనుమంత్ రెడ్డి, మైత్రి క్లబ్ అధ్యక్షుడు హనుమంత్ రెడ్డి, పృథ్వీరాజ్, బ్రహ్మకుమారీస్ సంస్థ ప్రతినిధులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల విద్యుత్ సమస్యలపై కిసాన్ మోర్చా ఆందోళన

- నిరంతర నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలి:
- విద్యుత్ శాఖ ఎస్ఈకి వినతిపత్రం



**ప్రజావాణి,సిద్ధిపేట/నంగునూరు, ఆగస్టు 5:**సిద్ధిపేట జిల్లా రైతులు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు ఆధ్వర్యంలో విద్యుత్ శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ (ఎస్ఈ)కు బుధవారం వినతిపత్రం సమర్పించారు. వ్యవసాయ రంగానికి వెన్నెముకైన రైతులకు నాణ్యమైన, నిరంతర విద్యుత్ సరఫరా అందించాల్సిన బాధ్యత విద్యుత్ శాఖపై ఉందని, ప్రస్తుతం అనేక గ్రామాల్లో విద్యుత్ సమస్యలతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని నాయకులు పేర్కొన్నారు. నిర్ణీత సమయాల్లో నాణ్యమైన విద్యుత్ సరఫరా లేకపోవడంతో రైతులు రాత్రింబవళ్లు మోటార్ స్టార్టర్ల వద్దే కాపలా కాయాల్సిన పరిస్థితి నెలకొన్నదని తెలిపారు. విద్యుత్ ఎప్పుడు వస్తుందో, ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి వల్ల రైతుల శ్రమ, సమయం వృథా అవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో అనేక ప్రాంతాల్లో ట్రాన్స్‌ఫార్మర్లు అధిక లోడ్‌తో పనిచేస్తుండటంతో తరచూ విద్యుత్ అంతరాయాలు ఏర్పడుతున్నాయని పేర్కొన్నారు. అందువల్ల ఓవర్‌లోడ్ ట్రాన్స్‌ఫార్మర్ల స్థానంలో అదనపు ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేసి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ క్షేత్రాల్లో ఉన్న లూజ్ విద్యుత్ స్తంభాలు రైతులకు, వ్యవసాయ కూలీలకు ప్రమాదకరంగా మారాయని, వర్షాకాలంలో ప్రమాదాల ముప్పు మరింత పెరుగుతుందని పేర్కొంటూ వెంటనే వాటిని సరిచేయాలని కోరారు. అలాగే పంట పొలాల్లో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లను సాధ్యమైనంత వరకు రహదారుల పక్కకు మార్చి, విద్యుత్ శాఖ నిర్వహణ సిబ్బంది, వాహనాలు సులభంగా చేరుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

ప్రతి విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో సీఎల్, జేఎల్ఎం, ఏఎల్ఎం సిబ్బంది అందుబాటులో ఉండేలా చూసి రైతుల నుంచి వచ్చే ఫిర్యాదులను వెంటనే పరిష్కరించే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో కోరారు. చిన్నచిన్న సమస్యల పరిష్కారానికే రైతులు గంటల తరబడి ఎదురు చూడాల్సి వస్తోందని పేర్కొన్నారు. లో వోల్టేజ్ కారణంగా వ్యవసాయ మోటార్లు తరచూ కాలిపోతుండటంతో రైతులు వేలాది రూపాయల నష్టాన్ని చవిచూస్తున్నారని, తగిన వోల్టేజ్‌తో నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించేందుకు విద్యుత్ శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. రైతుల సమస్యలను అత్యవసరంగా పరిశీలించి, జిల్లా వ్యాప్తంగా విద్యుత్ వ్యవస్థను బలోపేతం చేసి వ్యవసాయానికి ఆటంకం లేకుండా చర్యలు తీసుకోవాలని కిసాన్ మోర్చా నాయకులు ఎస్ఈను కోరారు. రైతుల సంక్షేమమే ప్రభుత్వాల ప్రధాన లక్ష్యంగా ఉండాలని, విద్యుత్ సమస్యల పరిష్కారంలో అధికారులు చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కిసాన్ మోర్చా నాయకులు మాట్లాడుతూ, రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించడం వ్యవసాయాభివృద్ధికి కీలకమని, విద్యుత్ సమస్యలు కొనసాగితే రైతుల పంటలపై తీవ్ర ప్రభావం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. వినతిపత్రంలో పేర్కొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని, లేకపోతే రైతులతో కలిసి ప్రజాస్వామ్యబద్ధంగా ఉద్యమ కార్యక్రమాలు చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి కిసాన్ మోర్చా సిద్ధిపేట జిల్లా అధ్యక్షులు వల్లపు రెడ్డి రజనీకర్ రెడ్డి కిసాన్ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి ముత్తినేని రాజు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నత్తి తిరుమల్ రెడ్డి, ఉపాధ్యక్షులు పరకాల తిరుపతిరెడ్డి, బీజేపీ నంగునూరు మండల్ అధ్యక్షులు చౌడుచర్ల వెంకటరామిరెడ్డి, కోశాధికారి నారాయణరెడ్డి, జిల్లా కార్యదర్శి మర్కంటి ఏకొండ, పంగ నర్సింహారెడ్డి, సుతారి కార్తీక్ ముదిరాజ్, రైతులు తదితరులు పాల్గొన్నారు

# గ్రామపంచాయతీ కార్మికుల క్రమబద్ధీకరణకు వినతి

- మిగిలిన 9 మందిని రెగ్యులరైజ్ చేయాలని మంత్రి దనసరి అనసూయ (సీతక్క)కు విజ్ఞప్తి



**ప్రజావాణి,నంగునూరు, ఆగస్టు 5:**సిద్ధిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలోని గ్రామపంచాయతీలో విధులు నిర్వహిస్తున్న కార్మికులను పూర్తిస్థాయిలో క్రమబద్ధీకరించాలని కోరుతూ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దేవులపల్లి యాదగిరి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క)కు బుధవారం వినతిపత్రం సమర్పించారు.

వినతిపత్రంలో పేర్కొన్న వివరాల ప్రకారం నంగునూరు గ్రామపంచాయతీలో సుమారు 20 మంది కార్మికులు పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, వీధుల పరిశుభ్రత తదితర ప్రజా సేవా కార్యక్రమాల్లో ఎన్నో సంవత్సరాలుగా పనిచేస్తున్నారు. వీరిలో ఇప్పటికే 11 మంది కార్మికులు రెగ్యులరైజ్ కాగా, ఇంకా 9 మంది క్రమబద్ధీకరణ కోసం ఎదురుచూస్తున్నారు. మిగిలిన 9 మంది కార్మికులను కూడా తక్షణమే రెగ్యులరైజ్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని, అనంతరం గ్రామంలో అవసరాలను దృష్టిలో ఉంచుకుని కొత్తగా నలుగురిని నియమించాలని వినతిపత్రంలో కోరారు. గ్రామంలో మహిళా కార్మికుల సంఖ్య అధికంగా ఉండటంతో పాటు పారిశుద్ధ్య నిర్వహణ, ఇతర సేవల కోసం అదనపు సిబ్బంది అవసరం ఉందని వివరించారు. గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి, మిగిలిన కార్మికులకు న్యాయం చేయాలని, గ్రామాభివృద్ధికి అవసరమైన సిబ్బందిని నియమించాలని దేవులపల్లి యాదగిరి ప్రభుత్వాన్ని కోరారు.

# నంగునూరు అభివృద్ధికి ప్రత్యేక నిధుల కోసం సీతక్కకు వినతి

- 20 గ్రామాల అసంపూర్తి పనులు పూర్తి చేయాలని ఏఎంసీ చైర్మన్ దేవులపల్లి యాదగిరి విజ్ఞప్తి
- కుల సంఘ భవనాలు, రోడ్లు, మురుగు కాలువలు, ఎస్సీ––ఎస్టీ కాలనీల మౌలిక వసతులకు నిధులు కోరుతూ వినతి పత్రం



**ప్రజావాణి,నంగునూరు,ఆగస్టు 5:**సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలంలోని గ్రామాల సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరుతూ నంగునూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ) చైర్మన్ దేవులపల్లి యాదగిరి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి శ్రీమతి ధనసరి సీతక్కకు వినతిపత్రం అందజేశారు. బుధవారం హైదరాబాద్ లోని గాంధీ భవన్లో మంత్రిని కలిశారు. మండలంలోని సుమారు 20 గ్రామాల్లో ఎన్నో అభివృద్ధి పనులు నిధుల కొరతతో అసంపూర్తిగా ఉండిపోయాయని, వాటిని పూర్తి చేయడానికి ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. వినతిపత్రంలో పేర్కొన్న వివరాల ప్రకారం, గ్రామాల్లో కుల సంఘాల భవనాల నిర్మాణాలు పూర్తి కాకపోవడం వల్ల సామాజిక కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అదే విధంగా మురుగు కాలువలు లేకపోవడం లేదా మధ్యలోనే నిలిచిపోవడంతో వర్షాకాలంలో పారిశుద్ధ్య సమస్యలు తీవ్రంగా మారుతున్నాయని పేర్కొన్నారు. అంతేకాకుండా గ్రామీణ రహదారులు, లింక్ రోడ్లు పూర్తికాకపోవడంతో రవాణా సౌకర్యాలు దెబ్బతింటున్నాయని తెలిపారు. కొన్ని గ్రామపంచాయతీ భవనాలు, కళ్యాణ మండపాలు కూడా అసంపూర్తిగా ఉండటంతో ప్రజలకు అవసరమైన సేవలు సక్రమంగా అందడం లేదని వివరించారు.

ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో తాగునీటి ట్యాంకులు, బీటీ రోడ్లు వంటి మౌలిక వసతులు అత్యవసరంగా అవసరమని వినతిపత్రంలో పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో అదనపు తరగతి గదుల నిర్మాణానికి కూడా నిధులు కేటాయించాలని కోరారు. ఈ అభివృద్ధి పనులు పూర్తయితే నంగునూరు మండల గ్రామాల రూపురేఖలు మారడంతో పాటు గ్రామీణ ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని దేవులపల్లి యాదగిరి అభిప్రాయపడ్డారు. స్థానిక ప్రజాప్రతినిధులు, మండల ప్రజల ఆకాంక్షలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం ప్రత్యేక నిధులు మంజూరు చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

వినతిపత్రంలో ఉమ్మడి మెదక్ జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధుల సహకారంతో ఈ పనులను చేపట్టాలని కూడా కోరినట్లు తెలుస్తోంది. అభివృద్ధి పనులపై ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తే నంగునూరు మండలంలోని గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పన వేగవంతమై గ్రామీణాభివృద్ధికి కొత్త ఊపునిస్తుందని స్థానికులు భావిస్తున్నారు.

# నేటి నుంచి ఎరువుల కొనుగోలుకు కొత్త విధానం

- ఎఫ్ఎఫ్ఎస్ యాప్ ద్వారానే విక్రయాలు
- నంగునూరు రైతులు ముందస్తుగా సిద్ధం కావాలి
- ఆధార్, ఫార్మర్ ఐడీ, మొబైల్ నంబర్ తప్పనిసరి
- బి.గీత, మండల వ్యవసాయ అధికారి

**ప్రజావాణి,నంగునూరు, ఆగస్టు 5:**కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎరువుల విక్రయ విధానంలో కీలక మార్పులు అమల్లోకి రానున్నాయి. ఆగస్టు 6 వ తేదీ నుంచి యూరియా, డీఏపీ, ఎన్‌పీకే కాంప్లెక్స్, ఎంఓపీ తదితర అన్ని రకాల ఎరువుల కొనుగోలు ఎఫ్ఎఫ్ఎస్ యాప్ ద్వారానే నిర్వహించనున్నట్లు నంగునూరు మండల వ్యవసాయ అధికారి బి.గీత తెలిపారు. ఈ కొత్త విధానం ప్రకారం రైతులు ఫార్మర్ ఐడీ లేదా ఆధార్ ఆధారంగా యాప్‌లో లాగిన్ కావాల్సి ఉంటుందన్నారు. ఫార్మర్ ఐడీ లేని వారు ఆధార్ ద్వారా నమోదు చేసుకోవచ్చు అని చెప్పారు. ఆధార్‌కు అనుసంధానమైన మొబైల్ నంబర్ తప్పనిసరిగా పనిచేసే స్థితిలో ఉండాలని తెలిపారు. ఓటీపీ ద్వారా ధృవీకరణ పూర్తయిన తర్వాత భూమి, పంట, అవసరమైన ఎరువుల వివరాలను నమోదు చేయాల్సి ఉంటుందని తెలిపారు. రైతులు తమకు అనుకూలమైన ఎరువుల విక్రయ కేంద్రాన్ని ఎంపిక చేసుకునే అవకాశం ఉండటంతో పాటు అవసరమైతే ఒకటి కంటే ఎక్కువ డీలర్లను కూడా ఎంపిక చేసుకోవచ్చని చెప్పారు. నమోదు పూర్తయిన తర్వాత రూపొందే క్యూ ఆర్ కోడ్ లేదా టోకెన్‌ను డీలర్‌కు చూపించి ఎరువులు పొందవచ్చని వివరించారు. రైతు స్వయంగా వెళ్లలేని పరిస్థితుల్లో ప్రతినిధిని యాప్‌లో నమోదు చేసి అతని ద్వారా కూడా ఎరువులు పొందే వెసులు బాటు కల్పించినట్లు తెలిపారు. బుధవారం రాత్రి నుంచి ప్రస్తుతం ఉపయోగిస్తున్న పాత యాప్ పని చేయదని తెలిపారు. కొత్త ఎఫ్ఎఫ్ఎస్ యాప్‌ను ముందుగానే డౌన్ లోడ్ చేసుకొని అవసరమైన వివరాలను సిద్ధం చేసుకోవాలని రైతులకు సూచించారు. ఎరువుల కొనుగోలు సమయంలో ఆధార్, మొబైల్ ఫోన్, భూమి వివరాలు అందుబాటులో ఉంచుకోవాలని పేర్కొన్నారు. రైతులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొన్నా సమీప ఎరువుల విక్రయ కేంద్రం లేదా వ్యవసాయ శాఖ సిబ్బందిని సంప్రదించి నమోదు పూర్తి చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి బి.గీత విజ్ఞప్తి చేశారు.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారమే లక్ష్యం

- జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సాధనకు ప్రత్యేక ప్రణాళిక
- ఐజేయూ జాయింట్ సెక్రటరీ సుమన్



**మన సమగ్ర ప్రజావాణి ఆగస్టు 05 సంగారెడ్డి జిల్లా ప్రతినిధి** జర్నలిస్టుల సమస్యల సాధనకు నిరంతరం కృషి చేస్తానని సంగారెడ్డి జిల్లా జర్నలిస్టు యూనియన్ ఐజేయు జాయింట్ సెక్రటరీ సుమన్ తెలిపారు. ఇటీవల సదాశివపేట పట్టణంలో జరిగిన సంగారెడ్డి జిల్లా కార్యవర్గ సమావేశంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై విస్తృతంగా చర్చించడం జరిగిందన్నారు. ముఖ్యంగా జిల్లాలోని అర్హులైన ప్రతి జర్నలిస్టుకు ఇళ్ల స్థలాలు సాధించే దిశగా కృషి చేయాలని సమావేశంలో తీర్మానించామని ఆయన పేర్కొన్నారు. ఇందుకోసం త్వరలోనే పకడ్బందీ ప్రణాళిక సిద్ధం చేస్తామన్నారు. అలాగే జర్నలిస్టుల సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వ ప్రజా ప్రతినిధులకు, ప్రభుత్వ ఉన్నతాధికారులకు త్వరలోనే వినతి పత్రాలు సమర్పిస్తామని తెలిపారు. తనకు జాయింట్ సెక్రటరీగా అవకాశం కల్పించిన యూనియన్ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపిన ఆయన, తనకు ఇచ్చిన పదవికి పూర్తి న్యాయం చేస్తానని స్పష్టం చేశారు.

# ఈనెల పది న జైల్ బరో కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి

● సిపిఎం పార్టీ కార్యదర్శి వర్గ సభ్యులు నాగారపు పాండు



**(ప్రజావాణి 5 ఆగస్టు 2026 గరిడేపల్లి మండల రిపోర్టర్)** గరిడేపల్లి మండల కేంద్రంలో ఈ రోజు ఎమ్మెస్ భవన్ లో రౌండ్ టేబుల్ సమావేశం నర్వహించారు ఈ కార్యక్రమాన్ని నిర్దేశించి సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నాగారపు పాండు మాట్లడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్మికులు రైతులు వ్యవసాయ కూలీలపై సూపిస్తున్న విక్షతను నిరసిస్తూ జైల్బరో కార్యక్రమం జయప్రదం చేయాలని కోరారు బుధవారం రోజు గరిడేపల్లి ఎమ్మెస్ భవన్లో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశం సిపిఎం మండల కార్యదర్శి ఎస్ కే యాకూబ్ అధ్యక్షతన జరిగినది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాండు గారు మాట్లాడుతూ 12 సంవత్సరాలుగా అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం 44 చట్టాలను నాలుగు చట్టాలుగా కూడికరించి కార్మికులకు సమ్మె హక్కు లేకుండా చేస్తుందని అన్నారు వేల కోట్ల రూపాయలు ఆదోని లాంటి సంస్థలకు మాఫీ చేస్తున్న కేంద్ర ప్రభుత్వం కార్మికులపై కక్ష కట్టిందని అన్నారు రైతాంగానికి పండించిన పంట చేతికొచ్చే వరకి నమ్మకం లేకుండా పోయిందని మధ్య దళారుల వల్ల రైతుల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కొత్తగా విత్తన చట్టం తీసుకొచ్చి ఆదోనిలో కొమ్ముకాస్తున్న ఈ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందని అన్నారు భారతదేశంలో ఉన్న వ్యవసాయ రంగాన్ని దెబ్బతీసే విధంగా ఈ ప్రభుత్వం తీసుకునే నిర్ణయాల వల్ల దేశవ్యాప్తంగా ఆందోళన కొనసాగుతున్నాయని అన్నారు వ్యవసాయ కార్మికులకు ఉపాధి హామీ చట్టం పని లేకుండా ఇప్పటికే దేశవ్యాప్తంగా ఐదు కోట్ల జాబు కార్డులు తొలగించి ఇందులో పనిచేసే ఉద్యోగస్తులకు కూడా కొంతమందిని తొలగించడం కోసం ప్రయత్నాలు చేస్తుందని అన్నారు ఇప్పటికే ఏలినో ప్రభావంతో వర్షాలు సరిగా లేకపోవడం వలన కూలీలు వలసలు పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ప్రజల నివారణకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తగు చర్యలు తీసుకోవాలని కోరారు రైతు కార్మిక వ్యవసాయ కూలీల సమస్యలపై ఈనెల 10న హుజూర్నగర్ లో జరిగే జైల్ బరో కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పల్లె వెంకటరెడ్డి జిల్లా కమిటీ సభ్యులు కే అనంత ప్రకాష్ కొదమగుండ్ల నగేష్ కొట్టేపు సైదులు పాండు నాయక్ దుగ్గి బ్రహ్మం హుజూర్నగర్ మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్ నేరేడుచర్ల మండల కార్యదర్శి శ్రీనివాస్ మఠంపల్లి మండల కార్యదర్శి బాలు నాయక్ దోసపాటి బిక్షం నందిపాటి మట్టయ్య రావుల వెంకన్న శీలం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# మృతి చెందిన కార్మిక కుటుంబానికి రూ.28 లక్షల డెత్ రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

● కిర్బీపరిశ్రమ యాజమాన్యం--యూనియన్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం



**పటాన్‌చెరు, ఆగస్టు 5 (ప్రజావాణి):** పటాన్‌చెరు మండలంలోని కిర్బీ పరిశ్రమలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన కార్మికుడు కే. మల్లేష్ కుటుంబ సభ్యులకు రూ.28 లక్షల డెత్ రిలీఫ్ ఫండ్ చెక్కును బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమ వైస్ ప్రెసిడెంట్ రాజమహేందర్, యూనియన్ గౌరవ అధ్యక్షుడు కే. రాజయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ మాణిక్యం, జనరల్ సెక్రటరీ వి.ఎస్. రాజు తదితరులు పాల్గొని మల్లేష్ కుటుంబ సభ్యులకు చెక్కును అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కిర్బీ పరిశ్రమలో కార్మికుల సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. డెత్ రిలీఫ్ ఫండ్‌లో భాగంగా కార్మికులు ఒక రోజు వేతనం విరాళంగా ఇవ్వగా, యాజమాన్యం దానికి రెట్టింపు మొత్తాన్ని జత చేసి నిధిని అందజేస్తోందన్నారు. కార్మికులు తమ ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని, అనారోగ్య లక్షణాలు కనిపించిన వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. "ఆరోగ్యమే మహాభాగ్యం" అనే విషయాన్ని ప్రతి కార్మికుడు గుర్తుంచుకోవాలని పేర్కొన్నారు. అలాగే డెత్ రిలీఫ్ ఫండ్ ద్వారా అందిన ఆర్థిక సహాయాన్ని కుటుంబ భవిష్యత్తు అవసరాల కోసం జాగ్రత్తగా వినియోగించుకోవాలని సూచించారు.

# ఇంకుడు గుంతలను నిర్మిద్దాం - వర్షపు నీటిని సంరక్షించుకుందాం

● కడియాల పద్మ అప్పయ్య గానుగబండ గ్రామ సర్పంచ్ ఎంపిడిఓ వనజ



**(ప్రజావాణి 5 ఆగస్టు 2026 గరిడేపల్లి మండల రిపోర్టర్)** రాష్ట్ర ప్రభుత్వం వర్షపు నీటిని సంరక్షించి భవిష్యత్తులో ముందు తరాల వారు కూడా నీటి కోసం ఇబ్బంది పడకూడదనే మంచి ఉద్దేశంతో ప్రతి ఇంటికి ఇంకుడు గుంతలు ప్రభుత్వం నిర్మిస్తున్నదని,వీటిని మనందరం సద్వినియోగ పరచుకోవాలని గ్రామ సర్పంచ్ కడియాల పద్మ అప్పయ్య గరిడేపల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారి వనజ గ్రామ ప్రజలను కోరారు. ఈ రోజు గరిడేపల్లి మండలంలోని గానుగబండ గ్రామంలో ఇంకుడు గుంతల నిర్మాణానికి శంకుస్థాపన చేసినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంకుడు గుంతలను నిర్మించుకునే వారికి ప్రభుత్వం ఆర్థిక సహాయం చేస్తుందని ప్రభుత్వ అధికారుల సూచనల ప్రకారం గుంతల వైశాల్యం నిర్ధారించుకొని నిర్మించుకోవాలని వారు గ్రామస్తులను కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు ఎంపీ ఓ ఇబ్రహీం ఏపీవో సురేష్ పంచాయతీ కార్యదర్శి బాల సైదులు ఫీల్డ్ అసిస్టెంట్ సరిత తదితరులు పాల్గొన్నారు.

# కోదాడ శ్రీ చైతన్య స్టార్ కిడ్స్ పాఠశాలలో ఘనంగా ఇన్వెస్టిచర్ కార్యక్రమం

● హాజరైన ఏజీయమ్ మురళీకృష్ణ, ఆర్ఐ దండా వెంకటేశ్వర్లు విద్యార్థి నాయకులుగా బాధ్యతలు స్వీకరించిన విద్యార్థులు..



**కోదాడ టౌన్ , ఆగస్టు 05 ప్రజావాణి ప్రతినిధి** కోదాడ పట్టణంలోని గణేష్ నగర్ స్థానిక శ్రీ చైతన్య స్టార్ కిడ్స్ పాఠశాల బ్రాంచ్‌లో ఇన్వెస్టిచర్ (ప్రమాణ స్వీకారోత్సవం) కార్యక్రమం బుధవారం ఎంతో ఘనంగా మరియు ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. పాఠశాల విద్యార్థి నాయకులు, హౌస్ కెప్టెన్లుగా ఎన్నికైన విద్యార్థులు ఈ సందర్భంగా అధికారికంగా తమ బాధ్యతలను స్వీకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీ చైతన్య విద్యాసంస్థల ఏజీయమ్ మురళీకృష్ణ, ఆర్ఐ దండా వెంకటేశ్వర్లు హాజరై,జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వారు విద్యార్థి నాయకులకు బ్యాడ్జీలు, గుర్తింపు కార్డులను అందజేసి ప్రమాణ స్వీకారం చేయించారు.నాయకత్వం అంటే ఒక గొప్ప బాధ్యత: ముఖ్య అతిథులుఈ సందర్భంగా ముఖ్య అతిథులు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ..పాఠశాలల్లో నిర్వహించే ఇన్వెస్టిచర్ కార్యక్రమం విద్యార్థుల జీవితాల్లో ఎంతో ప్రత్యేకమైనదని పేర్కొన్నారు. ఈ రోజు బాధ్యతలు స్వీకరించిన విద్యార్థులు తమ నాయకత్వ ప్రయాణాన్ని ఇక్కడి నుంచే ప్రారంభిస్తున్నారని తెలిపారు. పదవి అనేది కేవలం ఒక బ్యాడ్జ్ లేదా హోదా మాత్రమే కాదని, అది ఒక గొప్ప బాధ్యత అని గుర్తుచేశారు. ఒక మంచి నాయకుడు ముందు తాను క్రమశిక్షణ పాటించి, తన ప్రవర్తన ద్వారా ఇతరులకు ఆదర్శంగా నిలవాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. యాజమాన్యం తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత విద్యార్థి నాయకులపై ఉందన్నారు. ప్రతి విద్యార్థిని గౌరవిస్తూ, వారి సమస్యలను అర్థం చేసుకుంటూ, ఉపాధ్యాయులతో సమన్వయం చేసుకొని పాఠశాల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. నాయకత్వం అంటే ఆదేశాలు ఇవ్వడం కాదు.. సేవ చేయడం, సహకరించడం, బాధ్యతగా వ్యవహరించడం మరియు సరైన నిర్ణయాలు తీసుకోవడమేనని స్పష్టం చేశారు. పాఠశాల విలువలను కాపాడుతూ క్రమశిక్షణ, నిజాయితీ, సమయపాలన, సేవాభావంతో ముందుకు సాగితే భవిష్యత్తులో ఉత్తమ పౌరులుగా ఎదుగుతారని ఆకాంక్షించారు. బాధ్యతలు స్వీకరించిన ప్రతి విద్యార్థికి వారు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ఈ ఘనమైన కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ వీరారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ ఝాన్సీ, డీన్ గౌతమ్, ప్రైమరీ ఇన్‌చార్జ్ సుధారాణి, జోనల్ పిఈటి సైదేశ్వరరావు, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో తల్లులకు అవగాహన సదస్సు



**ప్రజావాణి శాయంపేట :** మండలంలోని కొత్తగట్టు సింగారం గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం రోజున ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లిపాల ప్రాముఖ్యతను తల్లులకు తెలియజేశారు. పుట్టిన పిల్లలకు డబ్బా పాలను కాకుండా తల్లిపాలనే తాగించడం వల్ల ఆరోగ్యంగా ఎదుగుతారని తెలిపారు. బిడ్డకు ఆరు నెలల వరకు తల్లిపాలనే తాగించాలని సూచించారు,మరియు గ్రామంలో ర్యాలీలను నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో హెచ్ఎం రాజా యుగేందర్ గ్రామ సర్పంచ్ కూకిడి శివాజీ, ఉప సర్పంచ్ కొత్తగట్టు సాయి కృష్ణ, 8 వ వార్డు మెంబర్ వినయ్ స్వర్ణ,అంగన్వాడీ టీచర్స్ దౌడు మధుర, బలెరావు రేవతి,మామిడి సరిత, ఆయలు పెంబర్తి నీల, రమాదేవి,పిల్లలు,బాలింతలు, గర్భిణీలు తదితరులు పాల్గొన్నారు..

# మొండ్రాయిగూడెంలో ఘనంగా అంతర్జాతీయ తల్లిపాల వారోత్సవాలు





**కొత్తగూడ మండల ప్రతినిధి:- ఆగస్టు 05. (మన సమగ్ర ప్రజావాణి):-** మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ మండల కేంద్రం పరిధిలోని మొండ్రాయి గూడెం అంగన్వాడీ కేంద్రంలో "అంతర్జాతీయ తల్లిపాలవారోత్సవాలు" (ఆగస్టు 1 నుండి ఆగస్టు 7 వరకు) అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కార్యకర్తలు, ఆయా సిబ్బంది, ప్రజాప్రతినిధులు కలిసి గ్రామంలోని బాలింతలు, గర్భిణులకు తల్లిపాల విశిష్టతపై విస్తృత అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి హాజరైన సర్పంచ్ వంక రామయ్య, ఉపసర్పంచ్ బంగారి నరేష్, పంచాయతీ కార్యదర్శి స్వరూప, ఏఎన్ఎం. వసంత, ఆశ వర్కర్స్ ఎలంద్ర, విజయ దేవి, అంగన్వాడీ టీచర్ మౌనిక, పాఠశాల ఉపాధ్యాయులు సంపత్, మహేష్, ఆయా అలాగే సిబ్బంది మాట్లాడుతూ.. బిడ్డ పుట్టిన వెంటనే ఇచ్చే ముర్రుపాలు పసికందు ఆరోగ్యానికి అమృతంతో సమానమని పేర్కొన్నారు. మొదటి ఆరు నెలల పాటు బిడ్డకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వడం ద్వారా రోగనిరోధక శక్తి పెరుగుతుందని, వ్యాధుల నుండి రక్షణ లభిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా పిల్లలు, బాలింతలు, అంగన్వాడీ సిబ్బంది మరియు ప్రజాప్రతినిధులు కలిసి ప్లకార్డులు పట్టుకుని అవగాహన నినాదాలు చేశారు. తల్లి పాల ప్రాముఖ్యత అలాగే బాలింతల పోషకాహారంపై అవగాహన, ప్లకార్డుల ప్రదర్శన, నినాదాలు అలాగే తల్లిపాల ప్రయోజనాల వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, ఆయా, బాలింతలు, గర్భిణులు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలు కూడా పాల్గొన్నారు.

# ఈవిఎం గోడౌన్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్





**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి :** సమీకృత జిల్లా కలెక్టరేట్ లోనీ ఈ.వి.ఎం. గోడౌన్ ను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస్ రెడ్డితో కలిసి బుధవారం తనిఖీ చేశారు. నెలవారి తనిఖీల్లో భాగంగా జిల్లా కలెక్టర్ ఈవిఎం గోడౌన్ ను తనిఖీ చేసి గోడౌన్ రూం సీల్ ను, సీసీ కెమెరాల పని తీరును పరిశీలించి తనిఖీ రిజిస్టర్ లో సంతకం చేసి భద్రతా సిబ్బంది షిఫ్టుల వారీగా చేస్తున్న డ్యూటీలో ఖచ్చితంగా సమయపాలన పాటించాలని, భద్రతా సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ పరాస్ కుమార్, కలెక్టరేట్ ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ రాజు, డిటి అన్సారీ ఆర్ అండ్ బి, సంబంధిత అధికారులు, తదితరులు ఉన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా గోరింటాకు పండుగ

● సేవతో పాటు సాంప్రదాయాల పరిరక్షణకు లయన్స్ క్లబ్ కృషి.

● క్లబ్ అధ్యక్షురాలు డా.శరణ్య యాదవ్





**రామగిరి,మన సమగ్ర ప్రజావాణి ఆగస్టు 05** ఆషాఢ మాసం సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ ఆధ్వర్యంలో సెంటినరీ కాలనీలోని సింగరేణి టి టూ గృహాల్లో మహిళలతో కలిసి గోరింటాకు పండుగను ఘనంగా నిర్వహించారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించే లక్ష్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మహిళలు ఉత్సాహంగా పాల్గొని ఒకరికొకరు గోరింటాకు పెట్టుకుని ఆషాఢ మాస విశిష్టతను చాటిచెప్పారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షురాలు డా.శరణ్య మారుతి యాదవ్ మాట్లాడుతూ...సమాజ సేవతో పాటు మన సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు చేరవేయడం కూడా లయన్స్ క్లబ్ బాధ్యతగా భావిస్తోందన్నారు. మహిళల ఐక్యత,కుటుంబ విలువలు,సాంస్కృతిక వారసత్వాన్ని పెంపొందించే ఇలాంటి కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గోరింటాకు అలంకరణ,సాంప్రదాయ ఆటలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం పాల్గొన్న మహిళలకు శుభాకాంక్షలు తెలియజేసి అల్పాహారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు, మహిళా సభ్యులు,స్థానిక మహిళలు,కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# పలు కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జారే ఆదినారాయణ





**దమ్మపేట, ప్రజావాణి న్యూస్, ఆగస్టు 05:** అశ్వారావుపేట నియోజకవర్గం దమ్మపేట మండలం పార్కెలగండి గ్రామంలో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ బుధవారం పర్యటించారు. మొదటిగా పార్కెలగండి ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్‌ను సందర్శించి, హాస్టల్ మెస్‌ను పరిశీలించారు. అలాగే విద్యార్థుల విద్యా నాణ్యత గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం కొత్తూరు ఎంపీపీఎస్ (MPPS) పాఠశాలను పరిశీలించారు. అదే గ్రామంలోని కూరం జయ నివాసాన్ని సందర్శించి, వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు కోసం అధికారులతో చర్చించారు. అనంతరం ఆస్పత్రిలో చికిత్స పొంది ఇంటికి తిరిగి వచ్చిన పొట్ట అర్జున రావుని పరామర్శించారు. అలాగే స్వయంగా తనే ఆస్పత్రిలో చికిత్స చేయించిన కూరం ముత్యాలుని వారి ఇంటి వద్ద పరామర్శించి, ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని వారికి ఫిజియోథెరపీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా మండల నాయకులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# 'ఇనుగుర్తి'కిరూ.2కోట్లతో'తహసీల్'కార్యాలయం

● 'భూ'పరిశీలన చేసిన అదనపు కలెక్టర్ అనిల్ కుమార్



**ప్రజావాణి,ఇనుగుర్తి:** మండల కేంద్రం ఇనుగుర్తికి మంజూరైన తహసిల్దార్ కార్యాలయం నిర్మాణానికి జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ అనిల్ కుమార్ బుధవారం భూ పరిశీలన చేశారు.సుమారు రూ.2 కోట్లతో మోడల్ తహసిల్దార్ కార్యాలయం నిర్మించనున్న నేపథ్యంలో ఏ సిటీ నిర్మాణం కోసం కేటాయించిన భూమి పక్కనే 1-20 గుం.(ఒక ఎకరం 20 గుంటలు) స్థలం కేటాయించారు.స్థానిక తహసిల్దార్ సుంకరి శ్రీనివాసులు,ఎంపీడీవో పార్థసారథి,సర్పంచి తమ్మడపల్లి కుమార్ తదితరులతో క్షేత్రస్థాయిలో సందర్శించిన అనంతరం అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఆధునిక హంగులతో మోడల్ తహసిల్దార్ ఆఫీస్ నిర్మించనున్నట్లు తెలిపారు. సంబంధిత భూమిని త్వరగా చదును చేయాలని సూచించారు. గతంలో ఏటీసీకి కేటాయించిన స్థలాన్ని సైతం వేగంగా చదును చేసి స్వాధీనపరచాలన్నారు. తహసీల్దార్ శ్రీనివాసులు మాట్లాడుతూ తహసిల్దార్ కార్యాలయం ఏర్పాటు కోసం సర్వేనెంబర్ 1196లో భూమి కేటాయించగా, దీనిని డి ఐ లూ ర్థ సర్వే చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో దిశ కమిటీ సభ్యులు గుజ్జునూరి బాబురావు, రెవిన్యూ ఇన్స్పెక్టర్ బషీర్, జిపిఓ యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

# మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ లో బోనాల ఉత్సవాలు




**మేడ్చెల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 5 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** తార్నాక మల్కాజ్గిరి మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలో ఘనంగా బోనాల ఉత్సవాలు అమ్మవారికి పూజలు నిర్వహించిన బి జె పి రాష్ట్ర అధికార ప్రతినిధి తాడూరి శ్రీనివాస్ కమిషనర్ వినయ్ కృష్ణ రెడ్డి తార్నాకలోని మల్కజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ హెడ్ క్వార్టర్స్ సిబ్బంది యూనియన్ నాయకుల ప్రత్యేక ఆహ్వానం మేరకు, బోనాల పండుగ ఉత్సవాలను పురస్కరించుకుని ఈరోజు ఘనంగా అమ్మవారికి పూజలు నిర్వహించారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి తెలంగాణ మొదటి ఎమ్ బి సి కార్పొరేషన్ చైర్మన్ తాడూరి శ్రీనివాస్ , అలాగే కమిషనర్ వినయ్ కృష్ణ రెడ్డి పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి, రాష్ట్ర ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చిల్కానగర్ కంటెస్టెడ్ కార్పొరేటర్ గోనె శ్రీకాంత్ ముదిరాజ్, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా ఓ బి సి మోర్చా సెక్రటరీ రత్నపురం వెంకటేశ్వర్లు, ఘా.వా. రావు నగర్ డివిజన్ సీనియర్ నాయకులు ఏనుగు సీతారాం రెడ్డి, అలాగే పలువురు యూనియన్ నాయకులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# ఖబర్దార్ కాంగ్రెస్ నాయకుల్లారా...

- ప్రజల మనిషి ,పినపాక నియోజకవర్గ , మాజీ ఎమ్మెల్యే రేగా. కాంతారావు గారి పై అసత్య ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకోం...
- భూక్యా. రాంబాబు నాయక్,
- గిరిజన శక్తి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు,...



**బూర్గంపాడు మండలం,(ప్రజావాణి) న్యూస్ ఆగస్టు5,.** బి ఆర్ ఎస్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు , పినపాక మాజీ ఎమ్మెల్యే రేగ కాంతారావు గారి ఎదుగుదలను చూసి ఓర్వలేక, మరియు రాజకీయంగా ఎదురుకోలేక రేగ కాంతారావు పై అసత్య ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నట్టు గిరిజన శక్తి , భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు భూక్యా రాంబాబు నాయక్ పేర్కొన్నారు. బుధవారం బూర్గంపాడు మండల కేంద్రంలో జరిగిన సంఘం కార్యకర్తల సమావేశంలో రాంబాబు నాయక్ మాట్లాడుతూ, నిత్యం ప్రజల శ్రేయస్సు కోరే రేగా కాంతారావు గారి పై కాంగ్రెస్ నాయకులు,కల్లి,బొల్లి తప్పుడు ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకోమన్నారు. కాంగ్రెస్ నాయకులు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను పక్కనపెట్టి ప్రజాలలో ఆదరణ ఉన్న మనిషి రేగ కాంతారావు గారిపై విమర్శలు చేయడం మొదలు పెట్టారు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలం వెళ్ళదిస్తుందన్నారు. ప్రభుత్వం ఎన్నికల సమయంలో వచ్చిన ఆరు6 గ్యారంటీలను అమలు చేసేదాకా వదిలే ప్రసక్తే లేదన్నారు. కాంగ్రెస్ నాయకులు చిల్లర రాజకీయాలు మానుకొని ప్రజలకిచ్చిన హామీలను అమలు చేసే విధంగా చూడాలన్నారు. రోజురోజుకీ ప్రజా మద్దతు పెరుగుతున్న మా నాయకుడు రేగా కాంతారావు గారి పై జరుగుతున్నా అసత్య, ఆరోపణలు పూర్తిగా అవస్తవం అన్నారు. అసత్య ఆరోపణలా వెనక ఎవరున్నారో త్వరలో బయిట పడుతుందన్నారు.

# గుడిపల్లిలో నూతన ఎమ్మార్వో కార్యాలయానికి ఆర్డీవో, ట్రైనీ సబ్ కలెక్టర్ సందర్శన

- బోకేలు అందించి శాలువాలతో ఘన సన్మానం చేసిన సర్పంచ్ కున్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి



**దేవరకొండ, ఆగస్టు 5 (ప్రజావాణి):** గుడిపల్లి మండల కేంద్రంలో ఇటీవల గౌరవ ఎమ్మెల్యే ప్రారంభించిన ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్ర భవనాన్ని తాత్కాలికంగా మండల రెవెన్యూ కార్యాలయం (ఎమ్మార్వో కార్యాలయం)గా ఏర్పాటు చేశారు. నూతన తహసీల్దార్ కార్యాలయ భవనం నిర్మాణం పూర్తయ్యే వరకు అద్దె భవనంలో కొనసాగుతున్న ఎమ్మార్వో కార్యాలయాన్ని గుడిపల్లి గ్రామపంచాయతీ ఎదురుగా ఉన్న నూతన భవనానికి మార్చారు. ఈ సందర్భంగా నూతన ఎమ్మార్వో కార్యాలయాన్ని దేవరకొండ ఆర్డీవో పద్మప్రియ, ట్రైనీ సబ్ కలెక్టర్ పవన్ కుమార్ సందర్శించారు. వారికి ఎమ్మార్వో మధుహాసిని, గుడిపల్లి గ్రామ సర్పంచ్ కున్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి బోకేలు అందించి, శాలువాలతో ఘనంగా సన్మానించి సాదరంగా స్వాగతం పలికారు. అనంతరం అధికారులు నూతన కార్యాలయాన్ని పరిశీలించి, ప్రజలకు వేగవంతమైన, పారదర్శకమైన రెవెన్యూ సేవలు అందేలా అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గణపురం గ్రామ సర్పంచ్ తోటకూరి వెంకటయ్య, గుడిపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి విజయ్ రెడ్డి, ఉప సర్పంచ్ అర్వపల్లి సీనయ్య, వార్డు సభ్యుడు కత్తుల రమేష్, మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ఎమ్మార్వో కార్యాలయ సిబ్బంది, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మహాభారత రంగస్థల కళాకారుల సంక్షేమ సంఘానికి నూతన కార్యవర్గం ఏర్పాటు...!

- నూతన కార్యవర్గం రాజన్న సిరిసిల్ల జిల్లా మహాభారత రంగస్థల కళాకారుల సంక్షేమ సంఘం.
- నూతన అధ్యక్షులు నాయని సత్యనారాయణ రెడ్డి.


అధ్యక్షుడు : నాయిని సత్యనారాయణ రెడ్డి.



**//వేములవాడ// ఆగస్టు - 05 (ప్రజావాణి) ఆర్. సి. ఇంచార్జ్. తాటిపల్లి నరసింహస్వామి.** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మహాభారత రంగస్థల కళాకారుల సంక్షేమ సంఘం సర్వ సభ్య సమావేశం అగ్రహారం హనుమాన్ దేవాలయం వద్ద ఘనంగా నిర్వహించబడింది. ఈ సమావేశంలో సంఘం నూతన కార్యవర్గ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికైన నూతన కార్యవర్గం గౌరవ అధ్యక్షులు: బొడ్డు రాములు. అధ్యక్షులు: నాయిని సత్యనారాయణ రెడ్డి. వర్కింగ్ ప్రెసిడెంట్: ఏరెడ్డి వెంకట్ రెడ్డి. ఉపాధ్యక్షులు: మాంకాల మల్లేశం. ప్రధాన కార్యదర్శి: కందుకూరి లక్ష్మణ్. కార్యదర్శి: రెడ్డవేణి మల్లేశం. కోశాధికారి: శ్రీరాముల శ్రీనివాస్. ప్రచార కార్యదర్శి: చల్లా రాజలింగం. సలహాదారులు: రేపాక భూమయ్య, తక్కల్ల బాపురెడ్డి, ఎండి హైదర్. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కళాకారుల వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొడ్డు రాములు, రాష్ట్ర ఉపాధ్యక్షులు సావనపెల్లి శ్రీనివాస్, రాజన్న సిరిసిల్ల జిల్లా మహాభారత రంగస్థల కళాకారుల సంక్షేమ సంఘం ముఖ్య నాయకులు ఎర్ర దేవరాజు తో పాటు సంఘ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు. కళాకారుల సంక్షేమం కోసం అందరం కలిసి పనిచేస్తామని నూతన కార్యవర్గ సభ్యులు ఈ సందర్భంగా తెలిపారు.

# రైతు భాంధవుడు కామ్రేడ్ బోడేపూడి

- ఖమ్మం లో 29వ వర్ధంతిలో సిపిఎం నేతల నివాళి






**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** అమరజీవి సి.పి.ఎం రాష్ట్ర నాయకులు.. మాజీ శాసనసభ పక్ష నేత కామ్రేడ్ బోడెపూడి వెంకటేశ్వరావు 29 వర్ధంతి సభ స్థానిక సిపిఎం ఆఫీస్ నందు జరిగింది.. ఈ సభకు బివికె ట్రస్టు జనరల్ మేనేజర్ వై శ్రీనివాసరావు అధ్యక్షత వహిస్తూ బివికె ట్రస్టు తరుపున చేస్తున్న వివిధ కార్యక్రమాలను వివరించారు.. బోడెపూడి ట్రస్ట్ పేరుతో పేద పిల్లలకు హాస్టల్, నెల నెలా ఉచిత వైద్య శిబిరం, ఉచిత టైలరింగ్ సెంటర్, కంప్యూటర్ సెంటర్, లైబ్రరీ ఇలా అనేక కార్యక్రమాలు చేస్తున్న విషయాలు వివరించారు..ముఖ్య వక్తలుగా విచ్చేసిన సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదినేని రమేష్, సీనియర్ నాయకులు పొన్నం వెంకటేశ్వరావు మాట్లాడుతూ కామ్రేడ్ బోడెపూడి రైతు నేతగా రైతు సమస్యలపై నిరంతర అసెంబ్లీలో తన గళం వినిపించాడని అందరికీ ఆజాత శత్రువు అని తర తరాలు చెప్పుకోదగ్గ నాయకుడని, ప్రజా ప్రతినిధిగా తనకు తానే సాటిగా ఉన్నాడని.. పాలేరు నుండి శాసన సభ పక్ష నాయకుడిగా ఎదిగిన తీరు, అందరినీ బాబు అంటూ పలకరించే తీరు తనకున్న ఆభరణాలు అనీ చెప్పారు..పార్టీలో సాధారణ కార్యకర్త నుండి జిల్లా కార్యదర్శిగా ఎదిగిన తీరు అందరికీ ఆదర్శం అని అన్నారు. 104 గ్రామాలకు ఫ్లోరైడ్ రహిత నీరు అందించిన ఘనత దానికి బోడేపూడి సుజల స్రవంతి అని పేరు పెట్టడం ఈనాడు కొంత మంది దానిని తొలిగించిన ప్రజల గుండెల్లో చిరస్థాయిగా ఉన్నాడనీ అది ఎవ్వరు తొలిగించలేరని వారి నాయకత్వంలో పని చేసినందుకు గర్వంగా ఉన్నదని తెలిపారు. ఇంకా ఈ సభలో ఈ సభలో యర్రా శ్రీనివాసరావు, మల్లెంపాటి వీరభద్రం, బండి పద్మ,మెరుగు సత్యనారాయణ, కె దేవేంద్ర, పి ఝాన్సీకుమారి, పి ప్రమీల, బండారు రమేష్, నందిపాటి మనోహర్, వాసిరెడ్డి దయానంద్ మరియు బివికె ట్రస్టు సభ్యులు, వివిధ ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు. ముందుగా వక్తలను బివికె సెంటర్ కార్యదర్శి ఎస్ కె అఫ్జల్ వేదిక మీదకు ఆహ్వానించారు. తొలుత బోడేపూడి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.. ప్రజానాట్యమండలి కార్యదర్శి వి సదానంద్ టీమ్ బోడెపూడి పాటలు పాడి అలరించారు.

# కాప్రా చెరువులో హైడ్రా ఆధ్వర్యంలో కొనసాగుతున్న సుందరీకరణ పనులు

- పరిశీలించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





**మేడ్చెల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 5 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** ఉప్పల్ నియోజకవర్గంలోని కాప్రా చెరువులో హైడ్రా ఆధ్వర్యంలో కొనసాగుతున్న సుందరీకరణ, అభివృద్ధి పనులను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కాలనీ వాసులు, అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా చెరువు చుట్టూ చేపడుతున్న అభివృద్ధి పనుల పురోగతిని క్షుణ్ణంగా పరిశీలించిన ఎమ్మెల్యే, పనులు నాణ్యతతో పాటు నిర్ణీత గడువులో పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. చెరువును ప్రజలకు ఆహ్లాదకరమైన విహార ప్రదేశంగా తీర్చిదిద్దడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. చెరువు అభివృద్ధి ద్వారా స్థానిక ప్రజలకు మెరుగైన వాతావరణం, వాకింగ్ ట్రాక్, పచ్చదనం, విశ్రాంతి కోసం అవసరమైన సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజల అభిప్రాయాలు, సూచనలను పరిగణనలోకి తీసుకుంటూ అభివృద్ధి పనులు చేపట్టాలని అధికారులకు సూచించారు. స్థానికులు చెరువు అభివృద్ధిపై తమ అభిప్రాయాలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, వాటిని పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. కాప్రా చెరువును నియోజకవర్గానికి ఆదర్శవంతమైన పర్యావరణ, వినోద కేంద్రంగా తీర్చిదిద్దేందుకు తాను కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు నవీన్ గౌడ్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# సింగరేణి అభివృద్ధే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం

- కార్మికుల సంక్షేమానికి ఐఎన్టియుసి నిరంతర పోరాటం.
- మినిమమ్ వేజ్ బోర్డు చైర్మెన్ జనక్ ప్రసాద్.



**రామగిరి, మన సమగ్ర ప్రజావాణి ఆగస్టు 5** సింగరేణి సంస్థ అభివృద్ధి, కార్మికుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్,మినిమమ్ వేజ్ బోర్డు చైర్మన్ జనక్ ప్రసాద్ అన్నారు. బుధవారం సెంటినరీ కాలనీలోని ఐఎన్టియుసి కార్యాలయంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో తీసుకున్న నిర్ణయాల కారణంగా సింగరేణి సంస్థ అనేక సవాళ్లను ఎదుర్కొంటోందని ఆయన విమర్శించారు. నూట ఇరవై ఏడు సంవత్సరాల చరిత్ర కలిగిన సింగరేణిని రాజకీయ ప్రయోజనాలకు వినియోగించడం వల్ల సంస్థకు నష్టం జరిగిందని పేర్కొన్నారు. సింగరేణి కార్మికులు తెలంగాణ ఉద్యమంలో పోషించిన పాత్రను ఎప్పటికీ మరవకూడదని,కార్మికుల ప్రయోజనాల పేరుతో రాజకీయాలు చేసే వారిని అప్రమత్తంగా గమనించాలని సూచించారు. గుర్తింపు సంఘాలు కార్మికుల సమస్యల పరిష్కారంలో సమర్థవంతంగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సింగరేణి అభివృద్ధి, కార్మికుల సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నారని చెప్పారు. కాంట్రాక్ట్ కార్మికులకు రూ.ఐదు వేల బోనస్ అందించడం ప్రభుత్వ కార్మిక సంక్షేమానికి నిదర్శనమని పేర్కొన్నారు. నిర్లక్ష్యానికి గురైన నైనీ బ్లాక్‌లో ఉత్పత్తి ప్రారంభమై జైపూర్ ప్లాంట్‌కు బొగ్గు సరఫరా జరుగుతోందని తెలిపారు. కోయగూడెం మందమర్రి బ్లాకుల కేటాయింపులో కూడా ప్రజా ప్రభుత్వం కృషి చేసిందని చెప్పారు. రాబోయే నాలుగేళ్లలో పన్నెండు కొత్త గనుల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని,మారు పేర్లు,సొంతింటి పథకం,మెడికల్ బోర్డుతదితర కార్మిక సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని వెల్లడించారు. ఈ సమావేశానికి ఆర్జీ త్రి వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి అధ్యక్షత వహించగా, సీనియర్ వైస్ ప్రెసిడెంట్లు నర్సింహారెడ్డి, ధర్మపురి,ఆర్జీ వన్ వైస్ ప్రెసిడెంట్ సదానందం,ఆర్జీ టు వైస్ ప్రెసిడెంట్ సత్యనారాయణ రెడ్డి,కేంద్ర కార్యదర్శులు గడ్డం తిరుపతి,ఎల్లంకి రామారావు,మడ్డి రాజకుమార్,బిక్ష నాయక్, బ్రాంచ్ కార్యదర్శులు,పిట్ సెక్రటరీలు,కార్మిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 10న జైల్ భరోలో పంచాయతీ కార్మికుల భాగస్వామ్యం

- కేంద్ర, రాష్ట్ర కార్మిక సంఘాల పిలుపునకు సంపూర్ణ మద్దతు
- కార్మిక హక్కుల పరిరక్షణ కోసం పోరాటం తప్పదని చిట్యాల కనకయ్య వెల్లడి
- ఎంపీడీవో కార్యాలయంలో వినతిపత్రం



**ప్రజావాణి -నంగునూరు ఆగస్టు 05:** కేంద్ర, రాష్ట్ర కార్మిక సంఘాలు, సంయుక్త కిసాన్ మోర్చా ఇచ్చిన పిలుపు మేరకు ఈ నెల 10న నిర్వహించనున్న జైల్ భరో కార్యక్రమంలో తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో పంచాయతీ కార్మికులు పెద్దఎత్తున పాల్గొంటారని ఆ సంఘం జిల్లా కోశాధికారి చిట్యాల కనకయ్య తెలిపారు. బుధవారం నంగునూరు ఎంపీడీవో కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కార్మిక విధానాల కారణంగా కార్మికుల హక్కులు, ఉద్యోగ భద్రత, సంక్షేమ పథకాలకు తీవ్ర విఘాతం కలుగుతోందని ఆయన పేర్కొన్నారు. గతంలో అమలులో ఉన్న కార్మిక చట్టాలను రద్దు చేసి కొత్త కార్మిక నియమావళిని అమలు చేయడం వల్ల పని భారం పెరగడమే కాకుండా ఉద్యోగుల హక్కులు బలహీనపడే పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో తీసుకొస్తున్న మార్పులు గ్రామీణ కార్మికుల ఉపాధిపై ప్రతికూల ప్రభావం చూపుతున్నాయని, నూతన విద్యా విధానం ప్రభుత్వ విద్యను బలహీనపరిచి విద్యా రంగాన్ని ప్రైవేటీకరణ దిశగా నడిపిస్తోందని అన్నారు. విద్యుత్ రంగంలో తీసుకొస్తున్న మార్పుల వల్ల వినియోగదారులపై అదనపు భారం పడుతుందని, రైతులు గిట్టుబాటు ధరలు, ఇతర సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ సమస్యల పరిష్కారంతో పాటు కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను ఉపసంహరించు కోవాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు 10న జరిగే జైల్ భరో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా గ్రామ పంచాయతీ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని ఐక్యతను చాటాలని కోరారు. ఈ మేరకు సంబంధిత అధికారులకు ముందస్తు సమాచారం అందజేసినట్లు జిల్లా కోశాధికారి చిట్యాల కనకయ్య తెలిపారు.

# కమర్షియల్ వాణిజ్య వాహనాలకు ఫిట్నేస్ టెస్టులు...

- జిల్లా రవాణా శాఖాధికారి సంగెం నరేష్.





**ఆగస్టు 05 యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెంట బాలరాజు** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన ఫిట్నెస్ స్టేషన్ నందు ఈనెల 17 తేదీ నుండి యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని రకాల వాణిజ్య కమర్షియల్ వాహనాలకు సామర్థ్య పరీక్షలు (ఫిట్నెస్ టెస్టులు) నిర్వహించబడతాయని జిల్లా రవాణా శాఖ అధికారి (డిటిఓ) సంగెం నరేష్ నేడొక ప్రకటనలో వెల్లడించారు. దీనికి సంబంధించి జిల్లాలోని వాహనదారులందరూ సహకరించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా డిటిఓ మాట్లాడుతూ సరియైన వాహనాలకు ఫిట్నెస్ లేని ఎడల అట్టి వాహనాలు సీజ్ చేయబడుతాయని , మీ వాహనాలకు సంబంధించి ఫిట్నెస్ టెస్ట్ లు ముందుగా సరి చూసుకోగలరని తెలిపారు. ముఖ్యంగా పాఠశాల , కళాశాల వాహనాలు , ప్రభుత్వ ప్రైవేటు వాహన దారులు సహకరించగలరు.

# దక్షిణ కాశి వేములవాడలో భక్తిశ్రద్ధలతో శ్రీ బద్దిపోచమ్మ అమ్మవారి బోనాల మహోత్సవం

● బద్దిపోచమ్మ బోనా ల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్



**ప్రజావాణి వేములవాడ టౌన్ 5 జులై 2026**దక్షిణ కాశిగా ప్రసిద్ధి చెందిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో గ్రామదేవత శ్రీ బద్దిపోచమ్మ అమ్మవారి బోనాల మహోత్సవం బుధవారం భక్తిశ్రద్ధలతో, అత్యంత వైభవంగా జరిగింది. ఉదయం శ్రీ భీమేశ్వర స్వామివారికి కోడె మొక్కులు చెల్లించి, ప్రత్యేక అభిషేకాలు నిర్వహించడంతో వేడుకలు ప్రారంభమయ్యాయి. అనంతరం దేవస్థానం యూనియన్ కార్యాలయంలో సంప్రదాయబద్ధంగా బోనాల పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ?ఉప్పుగడ్డ హనుమాన్ ఆలయం నుండి శ్రీ బద్దిపోచమ్మ అమ్మవారి ఆలయం వరకు నిర్వహించిన బోనాల ఊరేగింపు భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. డప్పు వాయిద్యాలు, పోతురాజుల విన్యాసాలు, ఉద్యోగుల సాంప్రదాయ నృత్యాలు మరియు భక్తుల జైజైధ్వానాల నడుమ ఈ శోభాయాత్ర కన్నులపండువగా సాగింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు సమర్పించారు. ఆలయ ప్రాంగణానికి విచ్చేసిన ఆయనకు అర్చకులు, అధికారులు శేషవస్త్రం కప్పి స్వాగతం పలికి వేదాశీర్వచనం అందించారు. దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎల్. రమాదేవి స్వయంగా బోనం ఎత్తి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. అమ్మవారిని రంగురంగుల పూలతో సుందరంగా అలంకరించి కల్లు, బెల్లం, శాకం వంటి సంప్రదాయ నైవేద్యాలను నివేదించారు. ఈ వేడుకల్లో ఆలయ అధికారులు, యూనియన్ ప్రతినిధులు, టీఎన్జీవో నాయకులు మరియు వేలాదిగా తరలివచ్చిన భక్తులు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు.

# పి ఎస్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ తరుపున ఆర్థిక సహాయం

● బాధిత కుటుంబాలకు అందించిన నేలకొండపల్లి మార్కెట్ చైర్మన్ వెన్నపూసల సీతారాములు



**నేలకొండపల్లి ప్రతినిధి మన ప్రజావాణి ఆగస్టు 5 బుధవారం:**ఇటీవల మరణించిన కుటుంబ సభ్యులకు పి ఎస్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ తరపున ఒక్కో కుటుంబానికి 10 వేల రూపాయలను పొంగులేటి శ్రీనివాసరెడ్డి (రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణం సమాచార శాఖ మంత్రి ఆదేశానుసారం నే లకొండపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు ఆధ్వర్యంలో బుధవారం నేలకొండపల్లి మండలం చెరువు మాదారం లో మరణించిన వారి కుటుంబాలకు అందజేయడం జరిగింది. దీంతో బాధిత కుటుంబ సభ్యులు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థుల విజయానికి క్రమశిక్షణే పునాది

● గూడూరు సర్కిల్ ఇన్ స్పెక్టర్ వస్రా వినయ్ కుమార్





**కొత్తగూడ మండల ప్రతినిధి:- ఆగస్టు 05. (మన సమగ్ర ప్రజావాణి):- మహబూబాబాద్ జిల్లా,** కొత్తగూడ మండల కేంద్రం పరిధిలోని పొగుళ్లపల్లి గ్రామంలోని ఏకలవ్య మోడల్ స్కూల్‌లో, గూడూరు సీఐ వస్రా వినయ్ కుమార్ విద్యార్థులతో ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించి, క్రమశిక్షణ, విద్య యొక్క ప్రాముఖ్యత, వ్యక్తిత్వ వికాసం, ఉన్నత విద్య, కెరీర్ మార్గదర్శకత్వం, మాదక ద్రవ్యాల దుష్పరిణామాలు, సైబర్ నేరాల పట్ల అప్రమత్తత వంటి పలు అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. విద్యార్థి జీవితంలో క్రమశిక్షణే విజయానికి మొదటి మెట్టు అని అన్నారు. ప్రతిరోజూ సమయపాలన పాటిస్తూ, ఉపాధ్యాయులు అలాగే తల్లిదండ్రుల సూచనలను గౌరవించి, పట్టుదలతో చదివితే జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని తెలిపారు. ప్రతి విద్యార్థి చిన్నప్పటి నుంచే ఒక స్పష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించుకుని, దానిని సాధించేందుకు నిరంతరం శ్రమించాలన్నారు. అపజయాలను చూసి నిరాశ చెందకుండా, వాటిని విజయానికి పునాదులుగా మార్చుకోవాలని సూచించారు. నేటి పోటీ ప్రపంచంలో విద్యతో పాటు కమ్యూనికేషన్ నైపుణ్యాలు, నాయకత్వ లక్షణాలు, సమస్యలను పరిష్కరించే సామర్థ్యం, ఆత్మవిశ్వాసం కూడా ఎంతో అవసరమని పేర్కొన్నారు. విద్యార్థులు తమ ఆసక్తులు, ప్రతిభకు అనుగుణంగా కెరీర్‌ను ఎంపిక చేసుకుని, సివిల్ సర్వీసెస్, పోలీస్ శాఖ, సైన్యం, వైద్య, ఇంజినీరింగ్, ఉపాధ్యాయ వృత్తి, వ్యవసాయ శాస్త్రం, న్యాయశాఖ, ఐటీ రంగం వంటి వివిధ రంగాల్లో ఉన్న అవకాశాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. ప్రభుత్వ విద్యార్థులకు అందుబాటు లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, పోటీ పరీక్షలు, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. విద్యార్థులు మొబైల్ ఫోన్లు, సోషల్ మీడియాను అవసరమైన మేరకే వినియోగించాలని, తప్పుడు సమాచారం, ఫేక్ లింకులు, ఆన్‌లైన్ మోసాలు, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అలాగే మాదక ద్రవ్యాలు, ధూమపానం, మద్యం వంటి చెడు అలవాట్లకు పూర్తిగా దూరంగా ఉండి ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని చెప్పారు. శారీరక దృఢత్వం కోసం క్రీడలు, యోగా, వ్యాయామం, పుస్తక పఠనం వంటి మంచి అలవాట్లను పెంపొందించుకోవాలని సూచించారు. అదేవిధంగా ప్రతి విద్యార్థి చట్టాలను గౌరవిస్తూ బాధ్యతాయుతమైన పౌరుడిగా ఎదగాలని, సమాజంలో శాంతి, భద్రతల పరిరక్షణలో పోలీసులకు సహకరించాలని తెలిపారు. పాఠశాల పరిసరాల్లో లేదా గ్రామంలో ఏవైనా అనుమానాస్పద సంఘటనలు, మాదక ద్రవ్యాల విక్రయం, బాల్య వివాహాలు, బాల కార్మికులు లేదా ఇతర చట్టవ్యతిరేక కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే పోలీసులకు లేదా ఉపాధ్యాయులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. కార్యక్రమం అనంతరం గూడూరు సీఐ విద్యార్థులతో కలిసి అల్పాహారం చేసి, వారితో ఆత్మీయంగా ముచ్చటించారు. విద్యార్థుల చదువులు, భవిష్యత్ లక్ష్యాలు, ఆసక్తుల గురించి అడిగి తెలుసుకుని, వారు ఎలాంటి రంగాన్ని ఎంచుకున్నా కష్టపడి, నిజాయితీతో, క్రమశిక్షణతో ముందుకు సాగితే విజయాన్ని తప్పకుండా సాధించగలరని ప్రోత్సహించారు. విద్యార్థులు కూడా సీఐతో స్వేచ్ఛగా తమ సందేహాలను పంచుకోగా, ఆయన వాటికి సమగ్రంగా సమాధానాలు ఇస్తూ వారికి స్ఫూర్తినిచ్చారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో నూతన ఉత్సాహాన్ని నింపడంతో పాటు, వారి భవిష్యత్ లక్ష్యాల సాధనకు మార్గనిర్దేశకంగా నిలుస్తుందని ఆకాంక్షించారు.

# సంగారెడ్డి జిల్లా విద్యాశాఖాధికారిణి రోహిణి చేతుల మీదుగా టీపీఎస్ఎంఎ అకాడమిక్ క్యాలెండర్ విడుదల





**సంగారెడ్డి మన ప్రజావాణి ప్రతినిధి ఆగస్ట్:04** సంగారెడ్డి: తెలంగాణ ప్రైవేట్ స్కూల్స్ మేనేజ్‌మెంట్స్ అసోసియేషన్ (టీ ర్ ఎస్ ఎం ఏ ) ఆధ్వర్యంలో రూపొందించిన 2026--27 విద్యా సంవత్సర అకాడమిక్ క్యాలెండర్ను సంగారెడ్డి జిల్లా విద్యాశాఖాధికారిణి శ్రీమతి రోహిణి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, జిల్లాలో విద్యాభివృద్ధికి ప్రైవేట్ పాఠశాలల సహకారం ఎంతో అవసరమని పేర్కొన్నారు. విద్యా ప్రమాణాల పెంపు కోసం ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలు చేస్తున్న కృషిని అభినందించారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి ఎంఈఓ విద్యాసాగర్, జిల్లా సైన్స్ సెంటర్ ఇన్‌చార్జ్ సిద్ధారెడ్డి, టీపీఎస్ఎంఏ రాష్ట్ర సలహాదారు పూసల లింగా గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రశాంత్ కుమార్, జిల్లా అధ్యక్షుడు పి. వెంకటేష్, ప్రధాన కార్యదర్శి ఆంథోనీ రెడ్డి, రాష్ట్ర సభ్యులు పి. నాగిరెడ్డి, కిషన్, సతీష్, శేఖర్, రామకృష్ణ, వాసుతో పాటు సదాశివపేట, పటాన్‌చెరు, జోగిపేట, రామచంద్రపురం ప్రాంతాల ప్రైవేట్ పాఠశాలల యాజమాన్య ప్రతినిధులు పాల్గొన్నారు

# వేములవాడ సుమిత్ర శ్రీ, శివాని కళాశాలల్లో ఘనంగా 'ఫ్రెషర్స్ డే' వేడుకలు

● అన్ని రంగాల్లో విద్యార్థులు ముందంజలో ఉండాలి: మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి

● కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ప్రముఖ వైద్యులు ఆనంద రెడ్డి




**ప్రజావాణి వేములవాడ టౌన్ 5 జులై 2026:**వేములవాడ పట్టణంలోని సుమిత్ర శ్రీ ఒకేషనల్ కళాశాల, శివాని పారామెడికల్ కళాశాల ప్రాంగణంలో ఫ్రెషర్స్ డే (నూతన విద్యార్థుల ఆహ్వానోత్సవం) వేడుకలను బుధవారం కళాశాల కరస్పాండెంట్లు మడ్డి స్వప్న, శేఖర్‌ల ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వేములవాడ మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి, అమృత నర్సింగ్ హోమ్ ప్రముఖ వైద్యులు డాక్టర్ ఆనంద్ రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరై, జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి మాట్లాడుతూ...విద్యార్థులు చదువుతోపాటు అన్ని రకాల సృజనాత్మక రంగాల్లో ముందుండాలని పిలుపునిచ్చారు. క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసిస్తూ మంచి భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని ఆకాంక్షించారు. ప్రతియేటా సుమిత్ర శ్రీ, శివాని కళాశాలల యాజమాన్యం విద్యార్థుల్లోని ప్రతిభను వెలికితీసేలా వేడుకలు నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు. అనంతరం నూతనంగా చేరిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థి-విద్యార్థినులు సాంప్రదాయ దుస్తులు ధరించి మోడల్ వాక్ చేయడంతో పాటు చేసిన పలు నృత్య రూపకాలు, సాంస్కృతిక కార్యక్రమాలు హాజరైన వారిని విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ వేడుకల్లో కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది లత, పద్మ, మమత, వర్ష, ప్రతిభ, ప్రణయ్‌లతో పాటు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చదువుల బడిలో.. స్ఫూర్తి అడుగులు! ఢీకొట్టు.. గెలుచుకో

● విద్యార్థులకు కలెక్టర్ భరోసా

● పట్టుదల ఉంటే విజయం ఖాయం: తహసీల్దార్ దిలావర్ మొహమ్మద్ ఆబిద్ అలీ

● అమీనాబాద్ మోడల్ స్కూల్‌లో స్ఫూర్తిదాయక సదస్సు






**చెన్నారావుపేట ఆగస్టు 05 ప్రజావాణి** విద్యార్థుల్లో దాగివున్న భయాన్ని పారద్రోలి,వారిలో ఆత్మవిశ్వాస దీపాలను వెలిగించడమే లక్ష్యంగా జిల్లా కలెక్టర్ శ్రీకారం చుట్టిన 'స్ఫూర్తి' కార్యక్రమం మండలంలో దిగ్విజయంగా కొనసాగుతోంది. బుధవారం మండల కేంద్రంలోని అమీనాబాద్ మోడల్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన ఈ ప్రత్యేక కార్యక్రమంలో చెన్నారావుపేట తహసీల్దార్ దిలావర్ మొహమ్మద్ ఆబిద్ అలీ పాల్గొని విద్యార్థులకు మార్గనిర్దేశం చేశారు. కలెక్టర్ దిశానిర్దేశంతో ప్రతి శనివారం క్రమం తప్పకుండా పాఠశాలల్లో ఈ వేదిక ద్వారా పిల్లలకు మార్గదర్శనం చేస్తున్నామని చెప్పారు. పాఠశాలల్లో జరుపే ఈ కార్యక్రమం పిల్లల్లోని భయాలను పటాపంచలు చేసి, మానసిక ధైర్యాన్ని నూరుపాళ్ళు పెంచుతుందని పేర్కొన్నారు. జీవితంలో ఎదురయ్యే సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొంటూ, ప్రతి ప్రతికూలత నుంచి పాఠాలు నేర్చుకుని విజేతలుగా నిలవాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ?చదువుతో పాటు సమాజంలో ఉన్నతమైన ఆశయాలతో స్ఫూర్తిదాయక జీవితాన్ని రూపుదిద్దుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపల్, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ రషీద్, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు సైబర్ క్రైమ్ పై అవగాహన...

■ సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి

■ క్లిక్ చేసే ముందు ఆలోచించండి.

■ ఆగి పరిశీలించండి.. సురక్షితంగా ఉండండి.

■ సైబర్ సురక్షిత సమాజ నిర్మాణానికి కృషి చేయాలి.

■ సైబర్ భద్రత పట్ల విద్యార్థులకు దిశా నిర్దేశం చేసిన జిల్లా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్ ఐపీఎస్.





**ఆగస్టు 05 యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెంట బాలరాజు** సురక్షా కా తిరంగా కార్య క్రమంలో భాగంగా భువనగిరి డిఎస్పీ రవీందర్ ఆధ్వర్యంలో జిల్లా పోలీసులచే భువనగిరి పట్టణ సుమంగళి ఫంక్షన్ హాల్‌లో ప్రత్యేక సైబర్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్య క్రమానికి యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్ ఐపీఎస్ ముఖ్య అతిథిగా హాజరై సైబర్ భద్రత ప్రాముఖ్య తను విద్యార్థినీ విద్యార్థు లకు వివరించారు. ప్రస్తుత డిజిటల్ యుగంలో సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని , వ్యక్తిగత , ఆర్థిక సమాచారాన్ని భద్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ప్రముఖ సైబర్ ఒ ఫోరెన్సిక్ నిపుణులు సందీప్ ముదల్కర్ అత్యంత సమగ్రంగా , ఆసక్తికరంగా పిపిటి ప్రజెంటేషన్ ద్వారా సైబర్ నేరాల తీరు తెన్నులు , సైబర్ నేరగాళు ఉపయోగించే పద్ధతులు వాటి నుంచి రక్షించుకునే మార్గాలను వివరించారు. కార్యక్రమంలో లైవ్ డెమోస్ , ప్రాక్టికల్ ప్రయోగాలు నిర్వ హించడం ద్వారా సైబర్ మోసాలు వాస్తవ జీవితంలో ఎలా జరుగు తున్నాయో విద్యార్థులు పట్టణ ప్రజలకు ప్రత్యక్షం గా వివరించారు. ఈ ప్రత్యక్ష ప్రదర్శనలలో పాల్గొన్న వారిలో సైబర్ నేరాలపై మరింత అవగాహన కల్పించాయి. ఓటిపి మోసాలు , ఫిషింగ్ లింకులు , నకిలీ కాల్స్ , సోషల్ మీడియా మోసాలు , ఆన్‌లైన్ ఆర్థిక మోసాలు తదితర సైబర్ నేరాల పై అవగాహన కల్పించారు. ఓటిపిలు , పాస్‌వర్డ్లు , పిన్ లు , బ్యాంకింగ్ వివరాలు ,వ్యక్తిగత సమాచారాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతరులతో పంచుకో కూడదని సూచించారు. అనుమానాస్పద లింకులు , మెసేజ్‌లు లేదా కాల్స్ వచ్చినప్పుడు వెంటనే స్పందించకుండా వాటి నిజానిజాలను పరిశీలించాలని , తెలియని లింకులపై క్లిక్ చేయకూడదని అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రదర్శించిన అవగాహన వీడియోలు పిపిటి ప్రజెంటేషన్ విద్యార్థులు , ప్రజలు సైబర్ నేరాల పై అవగాహన పెంపొందించు కోవడానికి , భవిష్యత్తులో సైబర్ నేరాల బారిన పడకుండా తమను తాము రక్షించుకోవడానికి ఎంతగానో ఉపయోగ పడతాయి. సైబర్ నేరాల నివారణలో ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమని అధికారులు పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండి , అనుమానాస్పద ఆన్‌లైన్ కార్యకలాపాలను గుర్తించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని యాదాద్రి భువనగిరి జిల్లా పోలీసులు సూచించారు. సైబర్ నేరాల నివారణకు ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు యాదాద్రి భువనగిరి పోలీసులు నిరంతరం వివిధ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ సైబర్ సురక్షిత సమాజం నిర్మాణానికి కృషి చేస్తున్నారు. ఈ కార్య క్రమంలో అదనపు ఎస్పీలు లక్ష్మీనారాయణ , వినోద్ కుమార్ , జిల్లా డీఎస్పీలు , సీఐలు , ఎస్ఐలు , ఇతర పోలీసు అధికారులు సిబ్బంది, విద్యార్థులు , ప్రజలు , ప్రెస్ మీడియా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గ్రామీణ పేదలకు ఉచిత వైద్యసేవలు అందించడం అభినందనీయం: వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు







**హన్మకొండ**,సహృదయ సేవా ట్రస్ట్ వ్యవస్థాపకులు, లయన్స్ క్లబ్ ఆఫ్ వరంగల్ ట్రైసిటీ ప్రెసిడెంట్ మహ్మద్ మహబూబ్ అలీ (చోటు) పుట్టినరోజు సందర్భంగా బుధవారం వర్ధన్నపేట మండలం కట్ర్యాల గ్రామంలోని ప్రైమరీ స్కూల్ లో ఉచిత మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి శ్రీ కేఆర్ నాగరాజు హెల్త్ క్యాంప్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతాల్లోని పేద ప్రజలకు వైద్య సేవలు ఉచితంగా అందించేందుకు ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం ఎంతో అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు మహమ్మద్ వలి,వర్ధన్నపేట మార్కెట్ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, మండల పార్టీ నాయకుడు మహమ్మద్ అక్బర్,ఉపసర్పంచ్ నాంపల్లి రవీందర్ , రెండో వార్డ్ మెంబర్ మహమ్మద్ రషీద్, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇటికాల రాజు ముత్యాల దీపక్ తాటికొండ వీరేశం,చెంగల రవీందర్,ఇందిరమ్మ కమిటీ సభ్యుడు తాటికాయల కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.


Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com

## టీబీ ముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా పెద్దపల్లి-3లో ఉచిత ఛాతీ ఎక్స్‌రే శిబిరం నిర్వహణ

- కౌన్సిలర్ జగదీష్ కొమ్ము





**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, ఆగస్టు 5:** టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా రాగినేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని హెచ్‌డబ్ల్యుసీ పెద్దపల్లి-3 ఆధ్వర్యంలో, మున్సిపల్ కార్యాలయం సమీపంలో బుధవారం ఉచిత ఛాతీ ఎక్స్‌రే శిబిరాన్ని నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు, జిల్లా వైద్య ఒ ఆరోగ్య శాఖ అధికారి మరియు జిల్లా క్షయ నిర్మూలన అధికారి పర్యవేక్షణలో నిర్వహించిన ఈ శిబిరం ద్వారా టీబీ రహిత మున్సిపాలిటీ లక్ష్య సాధనకు చర్యలు చేపట్టారు. టీబీ లక్షణాలతో బాధపడుతున్న వారు, అలాగే టీబీ అనుమానిత లక్షణాలు ఉన్న వారికి ఉచితంగా ఛాతీ ఎక్స్‌రే పరీక్షలు నిర్వహించి, అవసరమైన వైద్య సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేశ్వర్లు, 12వ వార్డు కౌన్సిలర్ దొడ్డుపల్లి జగదీష్, పీహెచ్‌ఎన్ మెరిసి ప్రమోద, ఎంఎల్‌హెచ్‌పీ మమత, ఏఎన్‌ఎం నిర్మల, ఆశా కార్యకర్తలు మమత, పద్మ తదితరులు పాల్గొన్నారు. టీబీని ముందస్తుగా గుర్తించి చికిత్స అందించడం ద్వారా వ్యాధి వ్యాప్తిని అరికట్టవచ్చని, ప్రజలు దగ్గు రెండు వారాలకుపైగా కొనసాగడం, జ్వరం, బరువు తగ్గడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే సమీప ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని వైద్య అధికారులు సూచించారు

## మంగోల్లు గ్రామంలో ఏలిని నో గురించి రైతులకు సూచనలు ఇస్తున్న ఆర్ ఏ ఆర్ యస్, ఎల్.ఏ. ఎం. ప్రిన్సిపల్ సైంటిస్ట్ Dr. చంద్రమోహన్ రెడ్డి

**మంగోల్లు ఆగష్టు 5 మన ప్రజావాణి** గోపినేనిపాలెం మంగోల్లు గ్రామాలలో ఎల్నినో కంబాట్ టీమ్ పర్యటించడం జరిగింది. ఇందులో భాగంగా రెండు గ్రామాల్లో ఎల్నినో పై అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. వర్షాభావ పరిస్థితులు తక్కువగా ఉన్నందున ప్రత్తిలో రసం పిల్చే పురుగుల ఉధృతి ఎక్కువగా ఉంటుందని అలాగే మొక్క ఎదుగుదల క్షీణిస్తుందని దాని నివారణకు 19.19.19 10గ్రా లేదా 13.0.45 10 గ్రా, మెగ్నీషియం సల్ఫేట్ 10 గ్రా, వేప నూనె 10000 పి పి యం 1 మి. లీ లీటరు నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలి. వరిలో జంకు లోప నివారణకు జింకుసుల్ఫేట్ 2 గ్రా లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలని కృషి విజ్ఞాన కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త మరియు అధిపతి డా. ఎం. రవి కిషోర్ తెలిపారు. తదుపరి డా. సి. చంద్ర మోహన్ రెడ్డి ప్రధాన శాస్త్రవేత్త చిరుధాన్యాలు మరియు మొక్క జొన్న ప్రాంతీయ పరిశోధన కేంద్రం లాం వారు నీటి ఎద్దడిని తట్టుకుని దిగుబడులు ఇచ్చే పంటలని ఎంచుకోవాలని అలానే నీటి కుంటలను ఏర్పాటు చేసుకోవటం వల్ల ఇలాంటి కరువు పరిస్థితులను తట్టుకోవచ్చని తెలిపారు. శ్రీమతి సి. భవాని, ఏ. డి. ఏ జగ్గయ్యపేట వారు కరువుని దృష్టిలో పెట్టుకొని పంటలను ఎంచుకోవాలని సాగర్ నీరు రాని పక్షాలలో మిరప



తోటలు వేయడం మంచిది కాదని అలాగే ఉన్న పంటలను శాస్త్రవేత్తలు చెప్పిన జాగ్రత్తలను పాటించి కాపాడుకోవాలని రక్షక నీటి తడులని ఇవ్వాలని తెలిపారు. మిరప తోట వేసే ముందు పచ్చి రొట్ట ఎరువులను కలియ దున్నటం, జీవ శిలీంద్ర నాశునులైనా ట్రైకోడెర్మ విరిడినీ పశువుల ఎరువు మరియు వేప పిండిలో కలిపి వేసుకోవటం వల్ల ఎండు తెగులు మరియు నల్ల తామర




పురుగును నివారించుకోవచ్చని వాటి ఉపయోగాలను అలాగే నీరు వృధా అవ్వకుండా డ్రిప్ అలాగే మల్చింగ్ వేసుకోవటం వల్ల కలిగే ప్రయోజనాలను శాస్త్రవేత్తలు వివరించారు. ఈ కార్యక్రమంలో డా. శైలజ రాణి , డా. కె. లహరి , డా. కె. లక్ష్మీకళ మండల వ్యవసాయ అధికారి శ్రీ జి. సత్యనారాయణ , డా. శ్రీను నాయక్ వెటర్నరీ సర్జన్, సొసైటీ అధ్యక్షులు, రైతులు పాల్గొన్నారు. తదుపరి ప్రత్తి, మిరప, గడ్డి పొలాలను పరిశీలించి తగిన సూచనలు తెలిపారు.

## ముర్రుపాలు... పసికందుకు శ్రీరామరక్ష!

- తిమ్మరాయిని పహాడ్ లో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు, అన్నప్రాశన
- ముఖ్యఅతిథిగా పాల్గొన్న సర్పంచ్ రమేష్





**చెన్నారావుపేట ఆగస్టు 5 ప్రజావాణి** తల్లి ముర్రుపాలు పసికందుకు అమృతంతో సమానం.. బిడ్డ ఆరోగ్యానికి అవే శ్రీరామరక్ష అని తిమ్మరాయినిపహాడ్ సర్పంచ్ రమేష్ స్పష్టం చేశారు. ప్రపంచ తల్లిపాల వారోత్సవాలలో భాగంగా బుధవారం గ్రామంలోని మూడోవ అంగన్వాడీ సెంటర్‌లో సూపర్‌వైజర్ రాధా నాయకత్వంలో తల్లిపాల ప్రాశస్త్య కార్యక్రమంతో పాటు చిన్నారులకు అన్నప్రాశన మహోత్సవాన్ని కన్నులపండువగా నిర్వహించారు.?ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. జన్మించిన వెంటనే ఇచ్చే ముర్రుపాలు శిశువులో రోగనిరోధక శక్తిని, జ్ఞాపకశక్తిని ఊహించని రీతిలో పెంపొందిస్తాయని చెప్పారు. క్రమం తప్పకుండా పాలివ్వడం వల్ల తల్లికి కూడా రొమ్ము క్యాన్సర్ వంటి మహమ్మారుల నుండి రక్షణ లభిస్తుందని వివరించారు.?ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బానోతు రవి, అంగన్వాడీ టీచర్లు అరుణకుమారి, మేరీ రాజ్యం, కవిత, సుగుణ, సుజాత, ఏఎన్ఎం సరిత, ఆశా కార్యకర్తలు రజిత, అనిత, ఆయమ్మలు శాంతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## ఆగస్టు 10 న వీర్నపల్లి మండల కేంద్రం బంద్

- ప్రజలు సహకరించాలని కోరిన భాజపా నాయకులు ..!

**వీర్నపల్లి ఆగస్టు 05 ప్రజావాణి:** వీర్నపల్లి మండల కేంద్రంలో బుధవారం రోజు భాజపా మండల ప్రధాన కార్యదర్శి పిట్ల నాగరాజు విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మండల కేంద్రంలో చినుకు పడితే చిత్తడిగా మారి గుంతల మాయమైనా రోడ్లు కాంగ్రెస్ ప్రభుత్వా పెద్దలకు కనిపించడం లేదా అధికార కాంగ్రెస్ నాయకులకు పట్టించేది అని పాలకులు మారిన ప్రభుత్వాలు మారిన వీర్నపల్లి మండల కేంద్రంలో రోడ్ మారడం లేదాని ప్రధాన రోడ్లన్నీ శిథిలావస్థకు చేరుకు న్నాయని చినుకు పడితే చిత్తడిగా మారి రోడ్లు చెరువులను తలపిస్తూన్నాయనీ రోజు వందలాది వాహనాలు, వేలాది మంది ప్రజలు ప్రయాణించే రోడ్ల పరిస్థితి అత్యంత దయనీయంగా



ఉందాని. ఆకాశం నుండి చిన్న చినుకు పడినా చాలు రోడ్లన్నీ చిత్తడిగా మారిపో తున్నాయని. పెద్ద పెద్ద గుంతలు నీటితో నిండి చెరువుల్లా కనిపిస్తున్నాయని ద్విచక్ర వాహనం పై వెళ్లేవారు రోడ్డుపై ఏర్పడిన గుంతల వాల్ల నరకయాతన అనుభవిస్తున్నారని అన్నారు ఎన్నికల ముందు అభివృద్ధి చేస్తానని వాగ్దానం చేసిన నాయకులు హామీలను మర్చిపోతున్నారని ప్రభుత్వాలు మారిన నాయకులు మారిన మండల కేంద్ర రోడ్లు దుస్థితి మాత్రం మారడం లేదు అని అన్నారు పలుమార్లు బిజెపి నాయకులు అధికారులకు వినతి పత్రాలు సమర్పించినప్పటికీ ధర్నాలు రాస్తారోకోలు నిరసన కార్యక్రమాలు తెలిపినప్పటికీ పట్టించుకోని అధికార యంత్రంగా కాంగ్రెస్ ప్రభుత్వం మొండి వైఖరికి నిరసనగా ఈ నెల 10 వ తేదీ సోమవారం రోజున వీర్నపల్లి మండల కేంద్రం బందుకు పిలుపునిస్తున్నాం అని తెలిపారు దీనికి వాణిజ్య వ్యాపారలు రైతులు విద్యార్థులు యువకులు మేధావులు కుల సంఘం నాయకులు మద్దతుగా నిలవాలని మండల కేంద్రం బందులో పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు లకావత్ రాజు నాయక్, పోతారం నరేష్, నక్క పరశురాములు, మామిండ్ల మోహన్, తౌటు మహేందర్. శేఖర్. వంశి నవీన్. మహేష్.వేణు తదితరులు పాల్గొన్నారు

## నూతన తహసిల్దార్ భవన పరిశీలన.



**కమాన్ పూర్,మన సమగ్ర ప్రజావాణి ఆగస్టు 5** కమాన్ పూర్ మండల కేంద్రంలో సుమారు 75 లక్షల వ్యయంతో నిర్మించిన తహసిల్దార్ భవనాన్ని తహసిల్దార్ మరియు కాంగ్రెస్ నాయకులు పరిశీలించారు. త్వరలో రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చేతులమీదుగా ప్రారంభం కానున్న నూతన తహసిల్దార్ భవనాన్ని సందర్శించిన తహసిల్దార్ ముస్త్యాల వాసంతి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి గాండ్ల మోహన్, కమాన్ పూర్ మండల కేంద్రంలోని తాసిల్దార్ నూతన భవనాన్ని తహసిల్దార్ వాసంతి తొ పాటు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి గాండ్ల మోహన్ సందర్శించారు. వారి వెంట మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మల్యాల తిరుపతి ఉన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా తాసిల్దార్ ఆఫీస్ అద్దె భవనంలో ఉండగా రాష్ట్ర ఐటీ శాఖ పరిశ్రమల మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ప్రత్యేక చొరవ తీసుకొని తాసిల్దార్ భవన నిర్మాణానికి నిధులు కేటాయించడం జరిగింది. త్వరితగతిన భవన నిర్మాణం పూర్తి చేయాలని కాంట్రాక్టర్కు మంత్రి ఆదేశించడంతో వెంటనే తాసిల్దార్ కార్యాలన్నీ పూర్తి చేయడం జరిగింది త్వరలో తాసిల్దార్ కార్యాలన్నీ రాష్ట్ర ఐటీ శాఖ పరిశ్రమలు మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ప్రారంభిస్తారని తెలుపడం జరిగింది.

## భూ సేకరణలో భూములు కోల్పోయిన రైతులకు ఇండ్ల పట్టాల పంపిణీ...





**ప్రజా వాణి, వికారాబాద్ జిల్లా,ఆగస్టు05:** కొడంగల్ నియోజకవర్గం టి.జి.ఐ.సి.ఇండస్ట్రియల్ కారిడార్ భూ సేకరణలో భాగంగా భూములు కోల్పోయిన లగచెర్ల, హకీంపేట్,పోలెపల్లి గ్రామాలకు చెందిన అర్హులైన రైతులకు ప్రభుత్వం మంజూరు చేసిన ఇండ్ల స్థలాల పట్టాలను కొడంగల్ నియోజకవర్గం బసి రెడ్డి ఫంక్షన్ హాలు నందు జిల్లా కలెక్టర్ దీపక్ తివారి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పారిశ్రామిక అభివృద్ధితో పాటు భూములు కోల్పోయిన రైతుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. అర్హులైన ప్రతి లబ్ధిదారునికి పారదర్శకంగా ఇండ్ల స్థలాల పట్టాలు అందజేయడం జరిగిందని తెలిపారు. ఇండ్ల స్థలాల పట్టాలు పొందిన రైతులు ప్రభుత్వం కల్పిస్తున్న సంక్షేమ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. భూ సేకరణకు సంబంధించి ప్రభుత్వం ప్రకటించిన పునరావాస,పునర్నిర్మాణ చర్యలను సమర్థవంతంగా అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. టి.జి.ఐ.సి.ఇండస్ట్రియల్ కారిడార్ భూ సేకరణలో భాగంగా భూములు కోల్పోయిన కొడంగల్ నియోజక వర్గంలోని లగచెర్ల, హకీంపేట్,పోలెపల్లి గ్రామాలకు చెందిన అర్హులైన రైతులకు ప్రభుత్వం మంజూరు చేసిన ఇండ్ల స్థలాల పట్టాల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని జిల్లా కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా ఇండ్ల స్థలాల కేటాయింపునకు డ్రా నిర్వహించారు. గ్రామాల వారీగా వివరాలు ఇలా ఉన్నాయి,

- హకీంపేట్ (అసైన్డ్ భూములు): 175 మంది లబ్ధిదారులకు 17 సార్లు డ్రా నిర్వహించారు.
- హకీంపేట్ (పట్టా భూములు): 113 మంది లబ్ధిదారులకు 16 సార్లు డ్రా నిర్వహించారు.
- లగచెర్ల (అసైన్డ్ భూములు): 54 మంది లబ్ధిదారులకు 7 సార్లు డ్రా నిర్వహించారు.
- లగచెర్ల (పట్టా భూములు): 173 మంది లబ్ధిదారులకు 31 సార్లు డ్రా నిర్వహించారు.
- పోలెపల్లి (అసైన్డ్ భూములు): 38 మంది లబ్ధిదారులకు 6 సార్లు డ్రా నిర్వహించారు.

మొత్తంగా 432 మంది లబ్ధిదారులకు డ్రా ఆఫ్ లాట్స్ ద్వారా, 121 మంది లబ్ధిదారులకు నేరుగా(డైరెక్ట్ అలాట్‌మెంట్)ద్వారా ఇండ్ల స్థలాలు కేటాయించబడ్డాయన్నారు. మొత్తం 553 మంది లబ్ధిదారులకు ఇండ్ల స్థలాలు మంజూరు చేయగా, ఇందుకోసం మొత్తం 77 సార్లు డ్రా నిర్వహించారు, భూములు కోల్పోయిన రైతుల పునరావాసానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, అర్హులైన ప్రతి లబ్ధిదారునికి పారదర్శక విధానంలో ఇండ్ల స్థలాలు కేటాయిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. లగ చెర్ల,హకీంపేట్,పోలె పల్లి,రోటి బండ తండా రైతుల సహకారం తో 553 పట్టాల పంపిణీ కార్యక్రమం పారదర్శ కంగా నిర్వహించడం జరిగిందన్నారు. అందరి సహకారం తో 230 ఎకరాలలో ఇంటిగ్రెటెడ్ స్కూల్ ఎడుకేషన్ హబ్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. త్వరలోనే ఇండస్ట్రీయల్ పార్క్ వస్తుందని, 501 లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించిన పట్టాలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. హైదరాబాద్ నుండి కొడంగల్ వరకు రేడియల్ రోడ్డు ఏర్పాటు కు మీ అందరి సహకారమందించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్ పి స్నేహ మెహర, ప్రజా ప్రతి నిధి తిరుపతి రెడ్డి,జిల్లా అదనపు కలెక్టర్ వెంకటాచారి,అదనపు ఎస్ పి రాజేష్ మీనా,తాండూర్ ఆర్ డి ఓ అనిత,మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంపయ్య గౌడ్,హకీంపేట్,లగ చెర్ల,పోలె పల్లి సర్పంచ్ లు,రవీంద్ర, చంద్రయ్య,వెంకట్రాములు గౌడ్,కృష్ణం రాజు,సంబంధిత శాఖల అధికారులు,ప్రజాప్రతినిధులు,రైతులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ఇక నుంచి ఎంపీడీవో కార్యాలయంలో ప్రజావాణి నిర్వహణ.

- ప్రజావాణి పోర్టల్‌లోనే ఫిర్యాదుల నమోదు.
- ప్రజల వినతులకు తక్షణమే పరిష్కారం చూపాలి.
- ప్రజల వద్దకే ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ.



**మఠంపల్లి ఆగస్టు 5 (ప్రజావాణి):** ప్రజల సమస్యల పరిష్కారాన్ని మరింత వేగవంతం చేసి, ప్రజలకు చేరువ చేయడానికి తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమాన్ని అధికారికంగా అమలు చేస్తూ ప్రణాళిక (వి) శాఖ జీఓ ఎంఎస్ నెం. 4ను మంగళవారం రోజున విడుదల చేసింది. ఉత్తర్వుల ప్రకారం ప్రతి సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు మండల పరిషత్ (ఎంపీడీవో) కార్యాలయం లో ప్రజావాణి నిర్వహించనున్నారు. ఈ కార్య క్రమానికి ఎంపీడీవో నోడల్ అధికారిగా వ్యవహరిస్తారు. ప్రజావాణి లో తహసీల్దార్, ఎంపీఓ, వ్యవసాయ, ఉద్యాన, పశుసంవర్ధక, మత్స్య, విద్య, వైద్య, ఐసీడీఎస్, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమ, హౌసింగ్, ఆర్ అండ్ బీ, ఇరిగేషన్, విద్యుత్, తదితర శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరై ప్రజల ఫిర్యాదులను స్వీకరించి వెంటనే చర్యలు చేపట్టాల్సి ఉంటుంది. ప్రజల నుంచి స్వీకరించే ప్రతి ఫిర్యాదు ను ప్రజావాణి పోర్టల్‌లో నమోదు చేసి, ఫిర్యాదు ఐడీతో కూడిన రసీదును అందజేస్తారు. అలాగే ప్రతి మండల ప్రజావాణి కేంద్రం లో కంప్యూటర్, స్కానర్, ఇంటర్నెట్ సౌకర్యాలతో ప్రత్యేక హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. వృద్ధులు, దివ్యాంగులు, గర్భిణులు, చిన్నారులతో వచ్చిన మహిళలకు ప్రజా వాణిలో ప్రత్యేక ప్రాధాన్యం కల్పించాలని ఉత్తర్వుల్లో పేర్కొంది. మండల స్థాయిలో ప్రజల సమస్యలకు త్వరితగతిన పరిష్కారం అందించడం, సేవల పంపిణీలో పార దర్శకత, జవాబు దారీతనం పెంపొందించ డమే ఈ నిర్ణయం లక్ష్యమని రాష్ట్ర ప్రభుత్వం వెల్లడించింది. మండల స్థాయిలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం ద్వారా జిల్లా కేంద్రానికి వెళ్లాల్సిన పని తగ్గి సత్వర న్యాయం, సమస్యలకు పరిష్కారం జరుగుతుందని ప్రజలు భావిస్తున్నారు.

## భూ రీ-సర్వేతో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం...!

- జిల్లా కలెక్టర్ దివాకర్ టీఎస్





**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన భూ రీ-సర్వే ద్వారా రైతుల భూములపై ఉన్న వివాదాలు, విస్తీర్ణ వ్యత్యాసాలు, రికార్డులలోని లోపాలను పూర్తిగా పరిష్కరించి శాశ్వతమైన, పారదర్శకమైన భూ రికార్డులను రూపొందించేందుకు అవకాశం ఉంటుందని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ స్పష్టం చేశారు. పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండలం కొంగర గ్రామంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో బుధవారం భూ రీ-సర్వే పై నిర్వహించిన గ్రామ సభలో జిల్లా కలెక్టర్ దివాకర్ టీఎస్ పాల్గొని రైతులకు, గ్రామ ప్రజలకు సమగ్రంగా అవగాహన కల్పించారు. ప్రజలు భూ సర్వే పై అడిగిన పలు సందేహాలకు కలెక్టర్ నివృత్తి చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ గ్రామంలో ముందుగా రెవెన్యూ గ్రామ సరిహద్దులను పూర్తిగా ఖరారు చేస్తున్నామని, అనంతరం ప్రభుత్వ భూములు, భూసేకరణ జరిగిన ప్రాంతాలు, ఇతర ప్రత్యేక భూములను గుర్తించి వేరు చేస్తున్నామని వివరించారు. తరువాత మాత్రమే వ్యవసాయ భూములు, రైతుల వ్యక్తిగత భూములను క్షేత్రస్థాయిలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో సర్వే చేస్తామని తెలిపారు. సర్వే ప్రక్రియను ఆధునిక యంత్రాల సహాయంతో పూర్తి స్థాయిలో కొలిచి సర్వే నిర్వహిస్తున్నామని చెప్పారు. గతంలో రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు లేకపోవడం, ఆన్లైన్ ప్రక్రియలో పేర్లు నమోదు కాకపోవడం, రికార్డుల్లో ఉన్న విస్తీర్ణానికి భూమిపై ఉన్న విస్తీర్ణానికి తేడాలు ఉండడం వంటి అనేక సమస్యలు రైతులు ఎదుర్కొన్నారని తెలిపారు. కొంతమందికి తక్కువ విస్తీర్ణం నమోదు కాగా, మరికొందరికి ఎక్కువగా నమోదైన సందర్భాలు కూడా ఉన్నాయని, రీ-సర్వే ద్వారా అలాంటి అన్ని లోపాలను సరిచేస్తామని చెప్పారు. గ్రామంలోనీ ప్రతి రైతుకు 48గంటల ముందుగానే నోటీసులు జారీ చేసి, రైతుల సమక్షంలోనే వారి పొలాలను కొలుస్తామని కలెక్టర్ తెలిపారు. రైతులు స్వయంగా తమ భూమి హద్దులను చూపిస్తారని, పక్కనే ఉన్న రైతులను కూడా పిలిచి పంచనామా నిర్వహించి హద్దులను నిర్ధారిస్తామని వివరించారు. సర్వే పూర్తయ్యాక ఎంత విస్తీర్ణం నమోదైందో రైతులకు అక్కడికక్కడే తెలియజేస్తామని చెప్పారు.

ఈ కార్యాక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట నేలకొండపల్లి తహసీల్దారు రాంప్రసాద్, ఎంపిడివో ఎర్రయ్య, గ్రామ సర్పంచ్, సంబంధిత అధికారులు, రైతులు తదితరులు ఉన్నారు.

# అసంపూర్తిగా చిలుకూరు పోలీస్ స్టేషన్ భవనం

- ఎన్నో ఏళ్లుగా పోలీసు సిబ్బంది ఎదురుచూపులు
- అసంపూర్తి ఉన్న పోలీస్ స్టేషన్ ని పరిశీలిస్తున్న ఎస్పీ నరసింహ (ఫైల్ ఫోటో)







**చిలుకూరు ఆగస్టు 05 (ప్రజావాణి) :** సూర్యాపేట జిల్లా చిలుకూరు మండల పోలీస్ స్టేషన్ పక్కా భవన నిర్మాణానికి ఆది నుంచి అన్ని అడ్డంకులే ప్రారంభం నుండి పనులు ముందుకు సాగడం లేదు. నిధులు సక్రమంగా విడుదల కాకపోవడంతో మొదటపనులు పిల్లర్ల గుంతల దశలోనే పనులు నిలిచిపోయాయి.కోన్నేళ్ళకు పిల్లర్ల దశలో నిలిచిపోయాయి.తర్వాత స్లాప్ వేసి వదిలేశారు. పోలీస్ స్టేషన్ నిర్మాణానికి పోలీస్ శాఖ నుంచి 2017లో రూ.1.30కోట్లు మంజూరు చేశారు. అయితే నిధులు మంజూరైన ప్రారంభంలో భవన నిర్మాణానికి పునాదులు తీశారు. కొద్ది రోజులకే కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో పనులు నిలిచిపో యాయి. చాలా ఏళ్ళ వరకు గుంతలే దర్శనమిచ్చాయి. పలుమార్లు ఎస్పీ స్థాయి అధికారులు పరిశీలించి 2022 లో తిరిగి రీటెండర్ వేశారు. దీంతో చిలుకూరు మండలానికి చెందిన ఓ కాంట్రాక్టర్ టెండర్ దక్కించుకొని తిరిగి పనులు ప్రారంభించాడు. బేస్మెంట్, పిల్లర్ల వరకు నిర్మించి వదిలేశాడు. 2024లో మరల రీటెండర్ వేసి మరల పనులు మొదలు పెట్టి స్లాబ్ వరకు వేసి బిల్లులు మంజూరు కాకపోవటంతో కాంట్రాక్టర్ వదిలేసినట్లు తెలిసింది. 2000 సంవత్సరంలో జన్మభూమి కార్యక్రమంలో భాగంగా చిలుకూరు మండల కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయాల సముదాయాల ఏర్పాటుకు సుమారుగా 3 ఎకరాల భూమిని కేటాయించారు. ఈ క్రమంలో మండల పరిషత్, తహసీల్దారు కార్యాలయాలు నిర్మించారు. వ్యవ సాయశాఖ కార్యాలయం ఆ తరువాత గృహ నిర్మాణ శాఖభవనాలు నిర్మించారు. కాగా అప్పుడు పోలీస్టేషన్ భవన నిర్మాణానికి మాత్రమే ముహూర్తం కుదరలేదు ఆ తర్వాత 2009 సంవత్సరంలో పోలీస్ స్టేషన్ స్థలం కేటాయించారు. ఆ స్థలంలో పోలీస్ స్టేషన్ తో పాటు సిబ్బందికి గృహ నిర్మాణాలు కూడా చేసేందుకు ఏర్పాట్లు చేశారు. పాత భవనం శిథిలావస్థకు చేరుకోవడంతో తర్వాత గృహ నిర్మాణ శాఖ భవనంలోకి మార్చారు. గృహ నిర్మాణ శాఖ భవనం రెండు గదులు ఇరుకుగా ఉండటంతో పోలీస్ స్టేషన్ నిర్వహణ కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సంవత్సరాలుగా పోలీస్ స్టేషన్ నిర్మాణ పనులు ముందుకు సాగటం లేదు. ఇప్పటికైనా జిల్లా పోలీసు అధికారులు ప్రజాప్రతినిధులు జోక్యం చేసుకొని పోలీస్ స్టేషన్ భవన నిర్మాణం తొందరగా పూర్తి చేయాలని కోరుతున్నారు. ఇటీవల వార్షిక తనిఖీలో పోలీస్ స్టేషన్ వచ్చిన ఎస్పీ నరసింహ అసంపూర్తిగా ఉన్న భవనాన్ని పరిశీలించారు. బిల్లుల మంజూరు కోసం పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ సంప్రదిస్తానని తెలిపారు.

ఉన్నత అధికారుల, నియోజకవర్గ ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్తాం..: ఎస్ఐ చిలుకూరు మోహన్ బాబు

పోలీస్ స్టేషన్ భవన నిర్మాణ పనులు నిలిచిపోయిన విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి, కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి దృష్టికి తీసుకెళ్తానని ఎస్ఐ బండి మోహన్ బాబు అన్నారు. ప్రస్తుత పోలీస్ స్టేషన్ ఇరుగ్గా ఉండటంతో పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులు సిబ్బంది తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. నిర్మాణం పూర్తి అయితే పోలీసులకు, స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులకు అనువుగా ఉంటుందని తెలిపారు.

# ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలి

- బిజెపి కార్మిక శాఖ కో కన్వీనర్ బద్రి దేవేందర్ పటేల్.



**రామగిరి,మన సమగ్ర ప్రజావాణి ఆగస్టు 5.**విద్యార్థుల ఫీజు రీయింబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని బిజెపి కార్మిక శాఖ కో కన్వీనర్ బద్రి దేవేందర్ పటేల్ ప్రభుత్వాన్ని కోరారు.బీజేపీ పార్టీ పెద్దపల్లిజిల్లా కర్రే సంజీవ రెడ్డి సూచన మేరకు యూవమోర్చ రాష్ట్ర అధ్యక్షుడు కుండే గణేష్ ఆదేశాలమేరకు రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు బద్రి దేవేందర్ పటేల్ పెద్దపల్లి జిల్లా మంథని జేఎన్టీయూతో లో బుధవారం వివిధ బీటెక్ విభాగాలకు చెందిన వందలాది విద్యార్థులతో కలిసి భారతీయ జనతా యువమోర్చాఆధ్వర్యంలో బీజేపీ లడాయి ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిల గోసా కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్రంలో సుమారు 40 లక్షల విద్యార్థుల భవిష్యత్తు అగమ్యగోచరంగా మారింది; కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ఫీజు రీయింబర్స్మెంట్ పథకం పూర్తిగా నిర్వీర్యమైంది.పేరుకు పోయిన రూ.15 వేల కోట్ల బకాయిలతో విద్యార్థులు ఫీజులు చెల్లించలేక చదువు,ఉద్యోగ అవకాశాలను కోల్పోతున్నారని ఆరోపించారు. విద్యా సంస్థలు సర్టిఫికెట్లు ఆపివేయడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.ఈ నేపథ్యంలో విద్యార్థుల తరఫున బీజేపీకి రిప్రెజెంటేషన్ అందజేసామని పేర్కొన్నారు.బీజేపీ టోల్‌ఫ్రీ నంబర్‌కు విద్యార్థులతో మిస్ కాల్స్ ఇప్పించి, ఆన్‌లైన్ ఎన్‌రోల్మెంట్ ద్వారా సంఘీభావం తెలియజేశారు. రూ.15 వేల కోట్ల ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని,ఫీజు బకాయిల కారణంగా నిలిచిన సర్టిఫికెట్లను తక్షణమే విడుదల చేయాలి,విద్యార్థుల చదువు,ఉద్యోగ అవకాశాలు దెబ్బతినకుండా తక్షణ చర్యలు తీసుకోవాలి, భవిష్యత్తులో బకాయిలు పేరుకుపోకుండా ప్రతి సంవత్సరంలో గడువులోగా చెల్లింపులు జరిగేలా ప్రత్యేక చట్టం తీసుకురావాలని,లేని పక్షంలో భారతీయ జనతా యువమోర్చా ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత ఉద్ధృతం చేస్తామని హెచ్చరిస్తున్నాం.ఈ కార్యక్రమంలో బిజెవైఎం కన్వీనర్ రామగిరి అఖిల్, చిప్పకుర్తి సతీష్,హరీష్ రావు,మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్ట్ లు ,కేసులకు కేరాఫ్ అడ్రస్ గా ఏపీ

- డిఎస్పి అక్రమాల నుండి డైవర్ట్ చేయడానికే ముస్తఫా అరెస్ట్
- వైసీపీ మైనార్టీ నేతల విమర్శలు.



**అనంతపురం బ్యూరో ఆగస్టు 05 ప్రజా వాణి** అక్రమ అరెస్ట్ లు అక్రమ కేసులకు ఆంధ్రప్రదేశ్ కేరాఫ్ అడ్రస్‌గా మారిందని వైసీపీ మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షులు మొఘల్ సైఫుల్లా బేగ్ విమర్శించారు. జిల్లా వైసీపీ కార్యాలయంలో వైసీపీ మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షులు మొఘల్ సైఫుల్లా బేగ్,మాజీ మేయర్ మహమ్మద్ వసీంతో కలసి విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మొఘల్ సైఫుల్లా బేగ్ మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి మాజీ మంత్రులు,ఎమ్మెల్యేలను సరైన ఆధారాలు లేకుండానే అరెస్ట్ లు చేస్తున్నారని విమర్శించారు. మాజీ ఎమ్మెల్యే, మైనార్టీ నేత ముస్తఫా కు భాగస్వాముల మధ్య వ్యాపార లావాదేవీలలో విబేధాలకు ఎస్సి ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి గుజరాత్ కు వెళ్లి మరీ అరెస్ట్ చేయడం దుర్మార్గకరమన్నారు.రాష్ట్రంలో పోలీసులు టీడీపీ నేతలు చెప్పినట్లు నడుస్తున్నారని,రాష్ట్రంలో అంబేద్కర్ రాజ్యాంగం ఉందా రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తోందా అని ప్రశ్నించారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పర్యటనలకు వస్తున్న స్పందన చూసి కూటమి నేతలు వైసీపీ నేతలను బయపెట్టేందుకు అక్రమ కేసులు పెడుతున్నారని విమర్శించారు. అక్రమ కేసులకు ఎవరూ బయపడరని, న్యాయబద్ధంగానే వాటిపై పోరాడుతామని ఆయన స్పష్టం చేశారు.మాజీ మేయర్ మహమ్మద్ వసీం మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి 25 నెలల పాలనలో రెడ్ బుక్ రాజ్యాంగం అమలు చేస్తూప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించే వారిని టార్గెట్ చేస్తూ అక్రమ కేసులు బనాయించి అక్రమ అరెస్ట్ లు చేస్తున్నారని విమర్శించారు.పోలీసులు సైతం ప్రజలను రక్షించాల్సింది పోయి టీడీపీ నేతలు చెప్పినట్లు నడుచుకుంటున్నారని ఆరోపించారు. ఎలాంటి నేర చరిత లేని మైనార్టీ సీనియర్ నేత ,మాజీ ఎమ్మెల్యే ముస్తఫా వ్యాపారాన్ని రాజకీయానికి లింక్ పెట్టి అక్రమ కేసులు నమోదు చేసి అరెస్ట్ చేశారన్నారు.ముస్తఫా కుటుంబానికి రాష్ట్రంలోని మైనార్టీ లు అండగా ఉంటారని పేర్కొన్నారు.డిఎస్పి అక్రమాలకు బాధ్యత వహించి మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలన్న డిమాండ్ పెరుగుతున్న నేపద్యంలో దాని నుండి డైవర్ట్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నారని అందులో భాగంగానే మాజీ ఎమ్మెల్యే ముస్తఫా ను అరెస్ట్ చేశారని ఆయన విమర్శించారు. మైనార్టీ విభాగం రాష్ట్ర కార్యదర్శి వేముల నదీమ్ మాట్లాడుతూ మచ్చలేని నాయకులు ముస్తఫాను కక్ష సాధింపులతో ముందుకు భాగంగా అరెస్ట్ చేశారన్నారు తొలి నుండి మైనార్టీలంతా వైసీపీ వెంట నడుస్తున్నారని దీనిని జీర్ణించుకోలేక మైనార్టీలను కూటమి నేతలు వేధిస్తున్నారన్నారు.మహిళా విభాగం నాయకురాలు ఖమర్ తాజ్ మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే ముస్తఫా అక్రమ అరెస్ట్ తో మైనార్టీల గొంతు నొక్కలేరని చంద్రబాబు నాయుడు ప్రభుత్వానికి బుద్ధి చెప్పేందుకు మైనార్టీలంతా సిద్ధంగా ఉన్నారన్నారు.కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఇషాక్. ,,మహబూబ్ బాషా,,ఏ1 రఫీ ,ఖాదర్,అబ్బాస్,కిషోర్ ,ఖమర్ తాజ్ ,అసిఫ్ ,తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌ను కలిసిన ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ



**అనంత పురం బ్యూరో ఆగస్టు 05 ప్రజా వాణి** అనంతపురం పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలు ఎదుర్కొంటున్న రైల్వే సమస్యల పరిష్కారం, ప్రయాణికులకు మెరుగైన రైల్వే సౌకర్యాల కల్పన, రైల్వే మౌలిక వసతుల అభివృద్ధి, కొత్త రైళ్ల మంజూరు, రైళ్ల నిలుపుదలలు, రైల్వే హాల్ట్‌లు, అండర్‌పాస్‌లు, ఫ్లైఓవర్ల నిర్మాణం తదితర అంశాలపై అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ న్యూఢిల్లీలో కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌ను ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి సమగ్ర వినతిపత్రాన్ని సమర్పించారు. అదే విధంగా గుంతకల్లు బళ్లారి మధ్యలో మూడు మరియు నాలుగు వరుసల ట్రాక్ నిర్మాణానికి 3500 కోట్లు నిధులు మంజూరు చేసినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ గారికి, రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ గారికి, రైల్వే శాఖ సహాయ మంత్రి సోమణ్ణ కి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా అనంతపురం జిల్లా ప్రజలు చాలా కాలంగా ఎదురుచూస్తున్న పలు రైల్వే సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లిన ఎంపీ, అనంతపురము, కల్లూరు,గుత్తి, రాయలచెరువు మరియు రాయదుర్గం స్టేషన్‌లలో పలు రైళ్ల నిలుపుదల, కొత్త రైలు సర్వీసుల ప్రారంభం, రైళ్ల సమయాల సవరణ, అండర్‌పాస్‌లు, ఫ్లైఓవర్ల నిర్మాణం, రైల్వే స్టేషన్ల అభివృద్ధి వంటి అంశాలను సమగ్రంగా వివరించారు.గత పది సంవత్సరాలు గా రోజు విడిచి రోజులో వారానికి మూడు రోజులు మాత్రమే నడుస్తున్న కొండవీడు ఎక్స్‌ప్రెస్ (17211/17212) రైలును ప్రతిరోజూ నడపాలని కోరారు.మచిలీపట్నం--యశ్వంత్‌పూర్ మార్గంలో ప్రయాణించే ఉద్యోగులు, విద్యార్థులు, వ్యాపారవేత్తలు, కుటుంబ సభ్యులు, ముఖ్యంగా అనంతపురం పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని వివరించారు. పెరుగుతున్న ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఈ రైలును రోజువారీ సర్వీసుగా మార్చాలని విజ్ఞప్తి చేశారు.అలాగే ఉదయంవేళలో గుంతకల్లు--బెంగళూరు ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్ రైలును ప్రారంభించాలని కోరారు.విజయవాడ--బెంగళూరు, వందేభారత్ ఎక్స్ ప్రెస్ మరియు విశాఖపట్నం--బెంగళూరు వందే భారత్ స్లీపర్ రైళ్లను అనంతపురం మీదుగా ప్రతిరోజూ నడపాలని ఆయా పార్లమెంట్ పరిధిలోని టీడీపీ ఎంపీలందరూ ఎంపీ అంబికా గారితో పాటు కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ని కోరారు.దీనిపై కేంద్ర మంత్రి అశ్విన్ వైష్ణవ్ సానుకులంగా స్పందించి, అక్టోబర్ నెల నుంచి విశాఖపట్నం--బెంగళూరు వందే భారత్ స్లీపర్ రైలును నడపడానికి సుముఖాత వ్యక్తం చేశారు.ప్రస్తుతం ఉన్న రైళ్లలో అధిక రద్దీ కారణంగా ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారవేత్తలు, కుటుంబాలకు వేగవంతమైన, సౌకర్యవంతమైన రైలు సేవలు అవసరమని, ఈ రైళ్లు ప్రారంభమైతే ప్రయాణ సమయం గణనీయంగా తగ్గడంతో పాటు ఆంధ్రప్రదేశ్--కర్ణాటక రాష్ట్రాల మధ్య ఆర్థిక, పారిశ్రామిక, విద్యా, వాణిజ్య, సాంస్కృతిక సంబంధాలు మరింత బలోపేతం అవుతాయని ప్రత్యేకంగా మంత్రి గారికి ఎంపీ అంబికా వివరించారు.ఎంపీ సమర్పించిన వినతిపత్రాన్ని సానుకూలంగా స్వీకరించిన కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్, అనంతపురం పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించిన అన్ని ప్రతిపాదనలను రైల్వే బోర్డు అధికారులతో సమీక్షించి, సాధ్యమైన మేరకు సానుకూల నిర్ణయాలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.అనంతపురం జిల్లాకు మెరుగైన రైల్వే సౌకర్యాలు, ఆధునిక మౌలిక వసతులు కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం చేస్తూ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు నిరంతరం కృషి చేస్తానని ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ తెలిపారు.

# ముర్రుపాలు... బిడ్డకు రోగనిరోధక శక్తి పెంచుతాయి: సర్పంచ్ యట సుధాకర్



**చెన్నారావుపేట ఆగస్టు 05 ప్రజావాణి** నవజాత శిశువులకు ముర్రుపాలు పట్టించడం వల్ల రోగనిరోధక శక్తి పెరిగి వ్యాధుల బారిన పడకుండా ఉంటారని జల్లి గ్రామ సర్పంచ్ యాట సుధాకర్ తెలిపారు. బుధవారం స్థానిక గ్రామపంచాయతీలో ఘనంగా నిర్వహించిన తల్లిపాల వారోత్సవాల కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ...ప్రతి తల్లి తప్పనిసరిగా బిడ్డకు ఆరు నెలల వరకు తల్లిపాలు పట్టాలని అవగాహన కల్పించారు. దీనితో బిడ్డతో పాటు తల్లి కూడా ఆరోగ్యవంతులు అవుతారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మేరుగు బాబు, సీసీ కట్టయ్య, వీవోఏలు పర్వీన్, అస్మా, అంగన్‌వాడీ టీచర్లు కృష్ణవేణి, రజిత, రమాదేవి, ఏఎన్ఎమ్ లలిత, ఆశాలు, ఆయాలు, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ మారుమోగిన భక్తి నాదాలు - బద్దిపోచమ్మకు ఘనంగా బోనాలు...!

- బద్దిపోచమ్మ బోనాల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్.





**//వేములవాడ// ఆగస్టు - 05 (ప్రజావాణి) ఆర్. సి. ఇంచార్జ్. తాటిపల్లి నరసింహస్వామి.**దక్షిణ కాశిగా ప్రసిద్ధి చెందిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో గ్రామదేవత శ్రీ బద్దిపోచమ్మ అమ్మవారి బోనాల మహోత్సవం బుధవారం భక్తిశ్రద్ధలతో, అత్యంత వైభవంగా జరిగింది. ఉదయం శ్రీ భీమేశ్వర స్వామివారికి కోడె మొక్కులు చెల్లించి, ప్రత్యేక అభిషేకాలు నిర్వహించడంతో వేడుకలు ప్రారంభమయ్యాయి. అనంతరం దేవస్థానం యూనియన్ కార్యాలయంలో సంప్రదాయబద్ధంగా బోనాల పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ?ఉప్పుగడ్డ హనుమాన్ ఆలయం నుండి శ్రీ బద్దిపోచమ్మ అమ్మవారి ఆలయం వరకు నిర్వహించిన బోనాల ఊరేగింపు భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. డప్పు వాయిద్యాలు, పోతురాజుల విన్యాసాలు, ఉద్యోగుల సాంప్రదాయ నృత్యాలు మరియు భక్తుల జైజైధ్వానాల నడుమ ఈ శోభాయాత్ర కన్నులపండువగా సాగింది ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు సమర్పించారు. ఆలయ ప్రాంగణానికి విచ్చేసిన ఆయనకు అర్చకులు, అధికారులు శేషవస్త్రం కప్పి స్వాగతం పలికి వేదాశీర్వచనం అందించారు. దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎల్. రమాదేవి స్వయంగా బోనం ఎత్తి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. అమ్మవారిని రంగురంగుల పూలతో సుందరంగా అలంకరించి కల్లు, బెల్లం, శాకం వంటి సంప్రదాయ నైవేద్యాలను నివేదించారు. ఈ వేడుకల్లో ఆలయ అధికారులు, యూనియన్ ప్రతినిధులు, టీఎన్జీవో నాయకులు మరియు వేలాదిగా తరలివచ్చిన భక్తులు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు.

# శ్రీ తిరుపతమ్మ అమ్మవారికి ఆషాడ మాసం సారె సమర్పణ...



**పెనుగంచిప్రోలు ఆగష్టు 5 మన ప్రజావాణి :**పెనుగంచిప్రోలు గ్రామంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ తిరుపతమ్మ అమ్మవారికి ఈరోజు జగ్గయ్యపేట గ్రామ మహిళలు ఆషాఢ మాసం సందర్భంగా భక్తిశ్రద్ధలతో సారె సమర్పించారు.... వీరికి ఆలయ అధికారులు స్వాగతం పలికి సారెను అమ్మవారికి అందజేశారు, అనంతరం సారె తీసుకువచ్చిన వారికి వేద పండితుల ఆశీర్వచనం, అన్నప్రసాదం అందజేశారు, ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈవో జంగం శ్రీనివాసరావు, టెంపుల్ ఇన్స్పెక్టర్ బద్దుల కృష్ణమోహన్, నవీన్, దేవస్థానం చైర్మన్ చుంచు రమేష్, దేవస్థానం మాజీ చైర్మన్ వాసిరెడ్డి బెనర్జీ, బొజ్జ సౌమ్య, తన్నీరు సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

# కోతుల బెడద నివారణకు గంగాపురిలో బోను ఏర్పాటు



**మంథని నియోజకవర్గ ప్రతినిధి, ఆగస్టు 5 ప్రజావాణి:** గంగాపురి గ్రామంలో కోతుల బెడదతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో,కోతులను సురక్షితంగా పట్టుకుని అటవీ ప్రాంతంలో విడిచిపెట్టేందుకు మంథని మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక బోనును ఏర్పాటు చేశారు.గంగాపురిలోని హనుమాన్ దేవాలయం సమీపంలో ఏర్పాటు చేసిన ఈ బోను ద్వారా కోతుల సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో 4వ వార్డు కౌన్సిలర్ ఎరుకల స్రవంతి రమేష్ బాబు మాట్లాడుతూ, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా కోతులను సురక్షితంగా పట్టుకునేందుకు ఈ చర్యలు చేపట్టామని తెలిపారు. ప్రజలు సహకరించి జాగ్రత్తలు పాటించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# అన్నప్రాశన కార్యక్రమంలో చిన్నారులకు ఆశీర్వాదం



**మంథని నియోజకవర్గ ప్రతినిధి, ఆగస్టు 5, ప్రజావాణి:**మల్లేపల్లి గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం చిన్నారులకు అన్నప్రాశన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ లక్కాకుల సత్యనారాయణ చిన్నారులకు అన్నప్రాశన చేయించి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా బాలింతలు, చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి రవి, ఆశా వర్కర్ జ్యోతి, సీఎం మమత, బాలింతలు, అంగన్‌వాడీ సిబ్బంది, పాలకవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం ఆనందోత్సాహాల మధ్య జరిగింది.

# కేంద్ర విధానాలను ఎండగడుతూ యువజన కాంగ్రెస్ పోరుబాట

● బోడుప్పల్ సర్కిల్‌లో బొమ్మక్ అజయ్ ఆధ్వర్యంలో స్టిక్కర్ ప్రచారం




**మేడిపల్లి ఆగస్ట్05( మన ప్రజావాణి)**మేడ్చల్ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బోమ్మక్ అజయ్ ఆధ్వర్యంలో బోడుప్పల్ సర్కిల్‌లో కేంద్ర ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ స్టిక్కర్ ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. మోదీ--షా ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లే ఉద్దేశంతో శాంతియుతంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రజాస్వామ్య విలువలు, రాజ్యాంగ స్ఫూర్తిని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. యువత,విద్యార్థులు, సామాన్య ప్రజల సమస్యలపై కేంద్ర ప్రభుత్వం జవాబు దారీతనంతో వ్యవహరించాలని డిమాండ్ చేశారు. ప్రజల గొంతుకను అణచివేయడం సాధ్యం కాదని,ప్రజా సమస్యలపై యువజన కాంగ్రెస్ నిరంతరం ప్రజల పక్షాన పోరాడుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు అజ్జు,చంద్రిక,మేడ్చల్ అసెంబ్లీ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు తోటకూర రాహుల్ యాదవ్, బోడుప్పల్ డివిజన్ అధ్యక్షులు బద్దుల శ్రీకాంత్ యాదవ్,అర్జున్ రెడ్డి, రాపోలు పవన్,రాపోలు రాము తదితరులతో పాటు జిల్లా వ్యాప్తంగా యువజన కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థి 'సైబర్ అంబాసిడర్'గా మారాలి: ఏఎస్పీ చైతన్య రెడ్డి








**సంగారెడ్డి మన ప్రజావాణి ప్రతినిధి అగస్టు :04** సంగారెడ్డి: పెరుగుతున్న సైబర్ నేరాలను అరికట్టడంలో ప్రతి విద్యార్థి 'సైబర్ అంబాసిడర్'గా మారి సమాజంలో అవగాహన కల్పించాలని అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి పిలుపునిచ్చారు. సంగారెడ్డి లోని సెయింట్ ఆంథోనీస్ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన 'సురక్ష తిరంగా' సైబర్ భద్రత అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా విద్యార్థులు అపరిచిత వ్యక్తులు పంపే అనుమానాస్పద లింకులను ఎట్టి పరిస్థితుల్లోనూ తెరవవద్దని, వ్యక్తిగత వివరాలు, బ్యాంకు సమాచారం, ఓటీపీ వంటి కీలక సమాచారాన్ని ఎవరికీ పంచుకోవద్దని సూచించారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండటంతో పాటు కుటుంబ సభ్యులు, స్నేహితులు మరియు ప్రజల్లోకూడా అవగాహన కల్పించాలని విద్యార్థులకు సూచించారు. సైబర్ మోసాల నుంచి ప్రజలను రక్షించడంలో యువత కీలక పాత్ర పోషించగలదని పేర్కొన్న ఏఎస్పీ చైతన్య రెడ్డి, ప్రతి విద్యార్థి సైబర్ అంబాసిడర్‌గా బాధ్యత తీసుకుని సురక్షిత డిజిటల్ సమాజ నిర్మాణానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు

# లింగాపూర్లో బీజేపీ నేత కోనేరు శశాంక్ మానవతా సహాయం

● బాధిత కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సహాయం అందజేత.



**కోటగిరి/ప్రజావాణి:-**నిజామాబాద్ జిల్లా బాన్సువాడ నియో జకవర్గం కోటగిరి మండలంలోని లింగాపూర్ గ్రామానికి చెందిన నిరడి సుజాత కూతురు మంగళవారం అనారోగ్యం తో మరణించింది. వారి ఆర్థిక పరిస్థితి బాగా లేదని స్థానిక బీజేపీ నాయకుల ద్వారా తెలుసుకున్న బాన్సువాడ బీజేపీ నాయకులు ఎన్ఆర్ఐ కోనేరు శశాంక్ వెంటనే స్పందించి బాధిత కుటుంబానికి స్థానిక,మండల నాయకుల ద్వారా రూ.5 వేల ఆర్థిక సహాయాన్ని పంపించి,అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. అలాగే కుటుంబానికి ఏ అవసరం వచ్చినా తాను తోడుగా ఉంటానని ఈ సందర్భంగా కోనేరు శశాంక్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోటగిరి బీజేపీ మండల అధ్యక్షులు ఏముల నవీన్,బీజేపీ బూత్ అధ్యక్షులు గంజిగా వ్ శేఖర్,సీనియర్ నాయకులు పత్తి సతీష్,గ్రామ పెద్దలు శివనంద్,భూమయ్య, గంగారాం,అనిల్,నిరడి సంతోష్, విఠల్,గంగారాం, తదితరులు పాల్గొన్నారు.

# రక్త దానం చేయడం సమాజానికి మేలు చెయ్యడం వంటిది





**మంథని నియోజకవర్గ ప్రతినిధి, ఆగస్టు 5, ప్రజావాణి:**మంథని ప్రాంతానికి చెందిన పోతారం మాజీ సర్పంచ్ జాగిరి సదానందం, వెంకీ వెడ్డింగ్ మాల్ అధినేత బొమ్మిడి వెంకటేష్ . లను కరీంనగర్ హాస్పిటల్ లోనీ అత్యవసర పరిస్థితుల్లో వ్యక్తికి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా సదానంద మాట్లాడుతూ తన మిత్రుల ద్వారా రక్తం అవసరం ఉందని తెలిసిందని వెంటనే స్పందించి కరీంనగర్ లో ఇవ్వడం జరిగిందని. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా రక్తదానం చెయ్యాలని కోరారు. రక్తదానం చేయడం వల్ల ఆపదలో ఉన్న వారిని రక్షించిన వారమవుతామని బాధ్యతగల ప్రతి పౌరుడు ఏదో ఒక సందర్భంలో రక్త దానం చేసి సమాజానికి ఉపయోగపడాలని కోరారు. ఈ సందర్భంగా సదానందం ను వెంకటేష్ ను పలువురు అభినందించారు.

# చౌడేపల్లిలో ఎస్‌టీయూఏపీ సభ్యత్వ నమోదు -- ఉపాధ్యాయుల సమస్యల సేకరణ

**మన ప్రజావాణి చౌడేపల్లి, ఆగస్టు 5:** చౌడేపల్లి మండలంలో ఎస్‌టీయూఏపీ (STUAP) ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు, ఉపాధ్యాయుల సమస్యల సేకరణ కార్యక్రమాన్ని మండల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా, రాష్ట్ర నాయకులు పాల్గొని సభ్యత్వ నమోదు ప్రక్రియను చేపట్టడంతో పాటు ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను స్వీకరించారుఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఉపాధ్యాయుల హక్కుల పరిరక్షణ, సమస్యల పరిష్కారానికి సంఘం ఎల్లప్పుడూ ముందుంటుందని భరోసా ఇచ్చారు. అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు సభ్యత్వం నమోదు చేసుకోవడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచిందన్నారు. సంఘాన్ని మరింత బలోపేతం చేసేందుకు ప్రతి ఉపాధ్యాయుడు సభ్యత్వం స్వీకరించాలని పిలుపునిచ్చారు. ముఖ్య



అతిథులుగా పాల్గొన్న జిల్లా ప్రధాన కార్యదర్శి పోకల మధుసూదన్, రాష్ట్ర కార్యదర్శి మోహన్ యాదవ్ మాట్లాడుతూ 12వ పీఆర్సీ అమలు దాదాపు మూడు సంవత్సరాలుగా ఆలస్యం అవుతోందని, ప్రభుత్వం వెంటనే స్పందించి ఉద్యోగులు, ఉపాధ్యాయులకు 30 శాతం మధ్యంతర భృతిని ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల మేనిఫెస్టోలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని కోరారు. జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు లింగమూర్తి మాట్లాడుతూ జిల్లాల పునర్విభజన నేపథ్యంలో ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను ముందుగా పరిష్కరించిన అనంతరమే బైఫర్కేషన్ ప్రక్రియ చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మండల గౌరవ అధ్యక్షుడు ఏ.వి. సుబ్రహ్మణ్యం, మండల ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, జిల్లా నాయకులు మురళీమోహన్, ఆంజనేయులు, సుబ్రహ్మణ్యం తదితర నాయకులతో పాటు పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అధికారుల నిర్లక్ష్యంతో కోటగిరి దామర చెరువు దీనదుస్థితి

- తూము పనిచేయక ఆయకట్టు రైతులు ఆందోళనలు.
- 24 గంటల్లో మరమ్మత్తు చేయకపోతే కలెక్టర్‌ను కలుస్తాం.
- ఆయకట్టు రైతుల పక్షాన బిఆర్ఎస్ పార్టీ పోరాటం.
- చెరువుతూము మరమ్మత్తు చేయాలని డిమాండ్.
- బీఆర్ఎస్ నాయకులు తెల్ల రవి కుమార్.





**కోటగిరి/ప్రజావాణి:-**కోటగిరి మండల కేంద్రంలోని దామర చెరువు దుస్థితిపై ఇరిగేషన్ అధికారులు,జిల్లా యంత్రాంగం తక్షణమే స్పందించాలనీ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకు లు తెల్ల రవి కుమార్ డిమాండ్ చేశారు. బుధవారం ఆయన మండల బీఆర్ఎస్ నాయకులు,ఆయకట్టు రైతులతో కలిసి చెరువుతూమును పరిశీలించారు. ఈ సందర్భంగా తెల్ల రవి కుమార్ మాట్లాడుతూ. గత 4 సం.లు గా చెరువు తూము పరిస్థితిపై అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినా పట్టిం చుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారుల నిర్లక్ష్యం వల్లనే ఈ పరిస్థితి ఏర్పడిందని వారు ఆరోపించారు. గత ఏడాది కూడా తూము పరిస్థితి అగమ్యగోచరంగా ఉండటం తో రైతులు తమ సొంత డబ్బులతో తాత్కాలిక మరమ్మతు లు చేయించుకున్నారని తెలిపారు. వర్షాకాలం ప్రారంభంలో (ఓ.ఎం.డి) ఆపరేషన్ మెయింటెనెన్స్ కింద చెరువుల మర మ్మతులకు ప్రతిపాదనలు పంపాల్సి ఉండగా ఇక్కడి ఇరిగేషన్ అధికారులు కనీస ప్రతిపాదనలు కూడా పంపారో లేదో అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి ఏటా వర్షాకాలం ప్రారంభంలో ప్రభుత్వం ఓ.ఎం.డి కింద చెరువులకు కావలసిన మరమ్మత్తుల నిధుల గురించి ప్రతిపాదనలు పంపమని కోరడం జరుగుతుంది. కానీ ఇక్కడ ఉన్నటువంటి ఇరిగేషన్ అధికారులు ప్రతిపాదనలు పంపారో లేదో అనేది వారి విజ్ఞతకే తెలివాలని అన్నారు. ప్రస్తుతం ఇక్కడ పనిచేస్తున్న టువంటి ఇరిగేషన్ అధికారి రవికుమార్ ఇటీవల కొత్తగా వచ్చారని. గతంలో పనిచేసినటువంటి ఇక్కడి ఇరిగేషన్ అధికారి సత్యనారాయణ చెరువు గురించి ప్రతిపాదనలు పంపారో లేదో తెలియదు కానీ సత్యనారాయణ ఇక్కడ నుండి బదిలీపై వెళ్లి 20 రోజులు కావస్తున్నా కొత్తగా వచ్చిన రవికుమార్ కు ఇక్కడ బాధ్యతలు ఇవ్వకపోవడం బాధాక రమని అన్నారు. ప్రస్తుతం వర్షాలకు చెరువు పూర్తిగా నిండి తూము మాత్రం కింద ఇరుక్కుపోవడంతో పైకి వచ్చే పరిస్థితి లేదనీ. దీంతో సుమారు 50 ఎకరాల ఆయకట్టు రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారనీ ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్ప టికైనా రైతాంగ సమస్యలపై జిల్లా అధికారులు,ఇరిగేషన్ ఎస్సీ,ఈఈ అధికారులు తక్షణమే స్పందించి 24 గంటల్లో తూము మరమ్మతులు చేయించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేస్తా మని హెచ్చరించారు. అలాగే ఈ ప్రాంత రైతాంగానికి బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటు సమస్య పరిష్కారానికి కృషి చేస్తాదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మోరే కిషన్,నజీర్,రుద్రంగి సందీప్,మంజునా థ్,వడ్ల ఉమాకాంత్,రైతులు బి.సాయిలు,వడ్ల శ్యామ్,నల్ల గంగాధర్,గుండ్ల సాయిలు,రాములు,నవీన్,తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ కార్యాలయం ముందు ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిరసన

- సంక్షేమ వసతి గృహాల సమస్యలను వెంటనే పరిష్కరించాలి
- ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఏ ఓ రాంరెడ్డి కి వినతిపత్రం
- ఏఐఎస్ఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్ష, కార్యదర్శి కుర్ర రాకేష్, మంద అనిల్ కుమార్






**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, ప్రజావాణి** ఏఐఎస్ఎఫ్ (అఖిల భారత విద్యార్థి సమాఖ్య ) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న హాస్టల్ సర్వే కార్యక్రమంలో భాగంగా వెలుగులోకి వచ్చిన సమస్యలపై స్పందిస్తూ రాజన్న సిరిసిల్ల జిల్లా ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం నిర్వహించి ఏ ఓ రాంరెడ్డి గారికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మంద అనిల్ కుమార్ మాట్లాడుతూ.... రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ ఇతర సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందడం లేదని, పుస్తకాలు, స్టేషనరీ, దుప్పట్లు, పడకలు, యూనిఫాంలు, అవసరమైన ఇతర సామగ్రి సకాలంలో అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా బాలికల వసతి గృహల పరిస్థితి అత్యంత దారుణంగా ఉందని తెలిపారు. మరుగుదొడ్లు పరిశుభ్రంగా లేకపోవడం, తాగునీటి కొరత, నీటి సరఫరా సమస్యలు, విద్యుత్ అంతరాయాలు, ఫ్యాన్లు పనిచేయకపోవడం, పరిశుభ్రమైన వాతావరణం లేకపోవడం వల్ల విద్యార్థినులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. జిల్లాలోని గురుకుల, సంక్షేమ అనేక హాస్టళ్లు ఇప్పటికీ అద్దె భవనాల్లో కొనసాగుతున్నా యని, దీంతో విద్యార్థులకు సరైన వసతి కల్పించడం సాధ్యం కావడం లేదని పేర్కొన్నారు. అందువల్ల అన్ని సంక్షేమ వసతి గృహాలకు శాశ్వత సొంత భవనాలు నిర్మించి, అన్ని మౌలిక వసతు లు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏఐఎస్ఎఫ్ నిర్వహించిన హాస్టల్ సర్వేలో పలుచోట్ల వార్డెన్లు హాస్టళ్లలో అందుబాటులో లేకపోవడం, విద్యార్థుల సమస్యలను పట్టించుకోక పోవడం, నిర్వహణలో తీవ్ర నిర్లక్ష్యం కనిపించిందని తెలిపారు. సంబంధిత శాఖ అధికారులు తరచూ హాస్టళ్లను తనిఖీ చేసి విద్యార్థుల సమస్యలను వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవా లని కోరారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం, స్వచ్ఛమైన తాగునీరు,పరిశుభ్రమైన మరుగుదొడ్లు, సరిపడా బాత్రూములు, పుస్తకాలు, స్టేషనరీ, దుప్పట్లు, పడకలు, వైద్య సదుపాయాలు, భద్రతతో కూడిన వసతి, నిరంతర విద్యుత్ సరఫరా వంటి మౌలిక సౌకర్యాలను ప్రభుత్వం తక్షణమే కల్పించాలని డిమాండ్ చేశారు. జిల్లాలోని అన్ని సంక్షేమ హాస్టళ్లపై ప్రత్యేక అధికారుల కమిటీతో సమగ్ర విచారణ నిర్వహించి, గుర్తించిన లోపాలను వెంటనే సరిదిద్దాలని కోరారు. సమస్యలు పరిష్కారం కాకపోతే జిల్లావ్యాప్తంగా విద్యార్థులను ఐక్యం చేసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు పెండెల అధిత్య, గర్ల్స్ కన్వీనర్ బర్రెంకల శ్రీహరిక, కో కన్వీనర్ బోధసు ప్రవలిక నాయకులు భూక్యా సందీప్, శశి, అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

# అప్రాత్యులు సూర్యతేజ కాలేజీ తేజాన్ని ఆపలేరు..

- సూర్యని తే జేస్సును అడ్డుకుంటే గట్టి సమాధానము చెప్తా?
- బయట జరిగిన సంఘటనకు కాలేజీ కు అంటేగడితే మౌనంగా ఉంటామా?
- అసత్య ప్రచారాలు చేస్తే చట్ట పరమైన చర్యలు తప్పవు..
- నిరాధార వార్తలు రాసిన,రాయించిన వారిపై కోర్టుకు కెలతా...
- బయట జరిగిన సంఘటన ను కాలేజీకు అంటగడితే ఎలా?
- కాలేజీ ప్రిన్సిపల్ దానేటి పద్మజ స్పష్టము






**పలాస ప్రజావాణి ప్రతినిధి** శ్రీకాకుళం జిల్లాలోని కాశీబుగ్గ పట్టణము లోని సూర్యతేజ కాలేజీపై తప్పుడు ఆరోపణలు చేస్తే చట్టపరమైన చర్యలు ప్రిన్సిపాల్ పద్మజ హెచ్చరిక సూర్యతేజ కాలేజీపై తప్పుడు ఆరోపణలు చేస్తే చట్టపరమైన చర్యలు ప్రిన్సిపాల్ పద్మజ హెచ్చరించారు. దశాబ్దాలుగా ఇక్కడ కాలేజీ నిర్వహణ చేస్తున్న మని, నిజాయితీ కలిగిన కాలేజీపై అసత్య ప్రచారాలు చేస్తున్నారని ఆమె మడ్డి పడ్డారు. ఈ మేరకు కాశీబుగ్గలో నిర్వహించిన మీడియా సమావేశంలో సూర్యతేజ కాలేజీ ప్రిన్సిపాల్ పద్మజ మాట్లాడారు. సూర్యతేజ కాలేజీ ప్రతిష్ఠను దెబ్బతీసేలా కొందరు నిరాధార,అసత్య ఆరోపణలు చేస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఎలాంటి ఆధారాలు లేకుండా కాలేజీపై తప్పుడు ప్రచారం చేయడం వల్ల విద్యార్థులు,తల్లిదండ్రులు అయోమయానికి గురవుతున్నారని పేర్కొన్నారు. కాలేజీపై అసత్య ప్రచారం చేస్తూ సంస్థ ప్రతిష్ఠకు భంగం కలిగించే వ్యక్తులు లేదా సంస్థలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వాస్తవాలను పరిగణనలోకి తీసుకోకుండా అసత్య వార్తలు ప్రచారం చేయవద్దని మీడియా ప్రతినిధులు,ప్రజలను ఆమె కోరారు. విద్యార్థుల భవిష్యత్తే తమకు ముఖ్యమని, నాణ్యమైన విద్య అందించడమే కాలేజీ లక్ష్యమని ప్రిన్సిపాల్ పద్మజ అన్నారు సూర్య తేజా కాలేజీ కు స్టేట్ ర్యాంక్ వచ్చిన పేరున్న కాలేజీపై అసత్య ప్రచారం చేస్తున్నారని ఆమే అవేదన వ్యక్తము చేశారు. విద్యార్థులు లేని సంఘము వైసిపి పార్టీ నేత బమ్మిడి సురేష్ విద్యార్థులు లేకుండా విద్యార్థి సంఘము నేత అని సూర్య తేజా కాలేజీ పై తప్పుడు ప్రచారం చేస్తున్న వారిలో బమ్మిడి సంతోష్ అని అన్నారు. ఒక్క రోజు లోనే రెండు పార్టీలు బి ఫామ్ లతో రాజకీయ పోటీ చేసిన సిస్ట్ గోపి.. నిజాయితగా నిర్భయంగా మూడు దశాబ్దాలుగా నడుపుతున్న సూర్య తేజా కాలేజీ పై తప్పుడు ప్రచారం చేస్తున్న ఓ సోషల్ మీడియాల పత్రిక అండతో తప్పుడు ప్రచారం చేస్తున్న వారిపై వదిలీ పెట్టేది లేదనీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కు చెందిన సిస్ట్ గోపిపై ఆగ్రహము వ్యక్తము చేశారు.. నిజాలను మీడియా మిత్రులూ ఆలోచన చేయాలని ఆమె కోరారు..

# బంగారు పుష్పాలతో శ్రీవారికి అష్టదళ పాదపద్మార్చన...

- వైభవోపేతంగా శ్రీనివాసుడి నిత్య కళ్యాణం.
- నయనానందకరంగా స్వర్ణగీరీశునికి తీరు వీది ఉత్సవ సేవ.

**ఆగస్టు 05 యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెంట బాలరాజు** యాదాద్రి భువనగిరి జిల్లా మానేపల్లి హిల్స్ పైన కొలువుదీరి విరా జిల్లుతున్న యాదాద్రి తిరుమల స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో బుధవారం రోజు ఉదయం 108 బంగారు పుష్పాలతో అష్టాదశ పద్మార్చన సేవను ఘనంగా నిర్వహించారు. శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి నిత్య కళ్యాణోత్సవాన్ని ఆలయ ప్రదాన ఆర్చకులు దిట్టకవి శ్రవణా చార్యులు దివ్య కరములచే అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం 7 గంటలకు శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మణిమయ శోభిత స్వర్ణా భరణాలతో , పరిమళ భరిత పుష్ప మాలలతో శోభాయ మానంగా అలంకరించి వేయి నామాలతో శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి సహస్ర నామార్చన సేవను నిర్వహించారు. సకల దోష నివారణార్ధం ఆలయ అర్చకులు శ్రీ సుదర్శన నారసింహ హవనాన్ని ఘనంగా





నిర్వహించారు. బుధవారం సందర్భంగా స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య పాదార విందములకు ఒక వంద ఎనిమిది బంగారు అష్ట దళ పద్మ పుష్పాలతో శ్రీ స్వామివారికి అష్టోత్తర శతనామాలతో అష్టదళ పాదపద్మార్చన సేవను నిర్వహించారు. భక్తులు శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని ఆనంద పరవశులయ్యారు. స్వామి వారి నిత్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో భాగంగా నేడు సుమారు 2500 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6:30 గంటలకు ఆది మధ్యాంతరహితుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడ వీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ తిరువీధి ఉత్సవ సేవను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్య మానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు. ఈరోజు శ్రీ స్వామివారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు ఆలయ చైర్మన్లు మానేపలి మురళీకృష్ణ గోపికృషలు తెలిపారు.

# గ్రామాభివృద్ధి ప్రణాళికపై కోటగిరిలో ప్రత్యేక గ్రామ సభ.

- 2026-27 యాక్షన్ ప్లాన్ రూపకల్పన.



**కోటగిరి/ప్రజావాణి:**-నిజామాబాద్ జిల్లా బాన్సువాడ నియోజకవర్గం కోటగిరి మండల కేంద్రంలో కోటగిరి గ్రామ పంచాయతీ ఆవరణంలో గ్రామ పంచాయతీ డెవలప్మెంట్ ప్లాన్ పై ప్రత్యేక గ్రామ సభను సర్పంచ్ బర్ల మధుకర్ అధ్యక్ష తన బుధవారం నిర్వహించారు. ఈ సభలో గ్రామస్థులు తమ సమస్యలను ప్రస్తావించగా పంచాయతీ కార్యదర్శి ఆర్.సందీప్ అన్ని సమస్యలను నోట్ చేసుకున్నారు. 2026 -27 ఆర్థిక సంవత్సరానికి చేపట్టాల్సిన అభివృద్ధి పనుల గురించి వివరంగా చర్చించి యాక్షన్ ప్లాన్ రూపొందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ బర్ల మధుకర్ మాట్లాడుతూ. భూగర్భ జలాలను పెంచేందుకు ప్రతి ఇంటి వద్ద ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని గ్రామస్థులకు సూచించారు. ఈ గ్రామ సభలో ఉపసర్పంచ్,వార్డ్ మెంబర్లు,ఆశా వర్కర్లు, ఏఎన్ఎం,గ్రామస్థులు పాల్గొన్నారు.

# చౌడేపల్లికి ప్రభుత్వ డిగ్రీ కళాశాల కావాలి

- ఎంపీ పీవీ మిథున్ రెడ్డిని కోరిన మిద్దింటి కిషోర్

**మన ప్రజావాణి చౌడేపల్లి ఆగష్టు 05**పుంగనూరు నియోజకవర్గంలోని చౌడేపల్లి మండలానికి ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంజూరు చేయాలని వైఎస్సార్‌సీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మిద్దింటి కిషోర్, పార్టీ ఎంపీ పీవీ మిథున్ రెడ్డిని కోరారు. బుధవారం దేశ రాజధాని న్యూఢిల్లీలో ఎంపీని మర్యాదపూర్వకం గా కలిసి వినతిపత్రం అందజేశారు. చౌడేపల్లి మండలంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల లేకపోవడంతో విద్యార్థులు ఉన్నత విద్య కోసం పుంగనూరు, మదనపల్లె తదితర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోందని, దీనివల్ల పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కిషోర్ వివరించారు. స్థానికంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తే మండల విద్యార్థులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర రాజకీయ పరిణామాలు, పార్టీ సంస్థాగత వ్యవహారాలు, యువజన విభాగం చేపట్టనున్న కార్యక్రమాలపై కూడా ఇరువురు చర్చించినట్లు సమాచారం. చౌడేపల్లికి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటుకు అవసరమైన చర్యల కోసం కృషి చేస్తానని ఎంపీ పీవీ మిథున్ రెడ్డి సానుకూలంగా స్పందించినట్లు మిద్దింటి కిషోర్ తెలిపారు.



# డీఎస్సీ అక్రమాలపై పోరాటం ఉధృతం చేయాలి.

- రేపటి నుంచి రాప్తాడు నియోజకవర్గస్థాయిలో రిలే నిరాహార దీక్షలు..
- ఎస్కేయూ ముఖ ద్వారం వద్ద నాలుగు రోజుల పాటు దీక్షలు..
- రిలే నిరాహార దీక్షలను విజయవంతం చేయండి.
- రాప్తాడు మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి పిలుపు

**అనంత పురం బ్యూరో ఆగస్టు 05 మన ప్రజా వాణి** డీఎస్సీ--2025 నియామకాల్లో జరిగిన అక్రమాలపై న్యాయ పోరాటాన్ని మరింత ఉధృతం చేయాలని, బాధిత నిరుద్యోగులకు న్యాయం జరిగే వరకు ఉద్యమం ఆగబోదని రాప్తాడు మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో గురువారం నుంచి ఈ నెల 9వ తేదీ వరకు శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం (ఎస్కేయూ)



ప్రధాన ద్వారం పక్కన నిర్వహించనున్న నియోజకవర్గ స్థాయి రిలే నిరాహార దీక్షలను పార్టీ నాయకులు, కార్యకర్తలు, నిరుద్యోగ యువత, విద్యార్థులు పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. డీఎస్సీ--2025 నియామకాల్లో చోటుచేసుకున్న అవకతవకలు, అక్రమాలపై సమగ్ర దర్యాప్తు జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. డీఎస్సీలో జరిగిన అక్రమాలపై సీబీఐ విచారణకు ఆదేశాలు ఇవ్వాలని, ఇందుకు నైతిక బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. మెరిట్ సాధించిన అర్హులైన అభ్యర్థులకు అన్యాయం జరిగిందని ఆరోపిస్తూ, బాధితులకు న్యాయం జరిగే వరకు వైఎస్సార్‌సీపీ అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా డీఎస్సీ అభ్యర్థుల్లో తీవ్ర అసంతృప్తి నెలకొందని, వారి ఆవేదనను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకే రిలే నిరాహార దీక్షలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఈ ఉద్యమాన్ని ప్రజా ఉద్యమంగా తీర్చిదిద్దాలని, ప్రతి నిరుద్యోగ యువకుడు, విద్యార్థి ఇందులో భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు.

"దీక్షలకు ఏర్పాట్లు పూర్తి.."తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం వైఎస్సార్‌సీపీ నాయకులు ఎస్కేయూ ప్రధాన ద్వారం సమీపంలోని దీక్షా స్థలాన్ని పరిశీలించారు. ప్రత్యేక టెంట్‌తో పాటు అవసరమైన అన్ని ఏర్పాట్లను సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. గురువారం ఉదయం నుంచి ప్రారంభమయ్యే రిలే నిరాహార దీక్షలు ఈ నెల 9వ తేదీ వరకు కొనసాగనున్నాయని, పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువత,నిరుద్యోగులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# ఇందిరమ్మ రాజ్యంలో విద్యార్థుల ఆత్మహత్యలు సిగ్గుచేటు

- బుర్ర ఉపేంద్ర సాహు,
- బహుజన సమాజ్ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు.



**మన ప్రజావాణి మధిర ఆర్ సి ఆగస్టు 5** ఇందిరమ్మ రాజ్యం ప్రజా పాలనా అని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో విద్యార్థులు ఆత్మహత్యలకు, ఆత్మహత్యాయత్నాలకు పాల్పడడం సిగ్గుచేటని బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు బుర్ర ఉపేంద్ర సాహూ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ముందు హామీ ఇచ్చిన జాబ్ క్యాలెండర్ ప్రకటించకపోవడం కారణంగా ఉద్యోగాలు రావని బాధతో తీవ్ర మనస్థాపానికి గురై ఖమ్మం జిల్లా ముదిగొండ మండలం న్యూ లక్ష్మీపురం గ్రామానికి చెందిన గడ్డం వేణు కుమార్, ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డాడని అన్నారు. ప్రశాంతి హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న వేణుని బహుజన సమాజ్ పార్టీ నాయకులు కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా ఉపేంద్ర సాహు మాట్లాడుతూ.. గత బిఆర్ఎస్ ప్రభుత్వం కూడా తెలంగాణ వస్తే ఇంటికో ఉద్యోగం ఇస్తాం అని చెప్పి ఇవ్వకుండా అనేకమంది విద్యార్థుల ఆత్మహత్యలకు కారణమైందన్నారు. ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ప్రజా పాలనని చెప్పుకుంటూ ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని విద్యార్థులను మోసం చేసింది అన్నారు. ఓ పక్క విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తూ, మరోపక్క నిరుద్యోగులు ఉద్యోగాలు రాక ఆత్మహత్యలు చేసుకునే స్థితికి తీసుకువచ్చింది అన్నారు. ఖమ్మం లో ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన వేణుకి ప్రభుత్వమే చికిత్స ఇప్పించాల్సింది పోయి వేణు ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా వేణుకి మద్దతుగా అనేక రాజకీయ పార్టీలు వస్తున్నాయని తెలుసుకున్న జిల్లాలోని మంత్రులు డిశ్చార్జ్ చేయవలసిందిగా హాస్పిటల్ యాజమాన్యాన్ని బెదిరించటం దారుణం అన్నారు. నిరుద్యోగుల పట్ల జిల్లా మంత్రులు కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు సిగ్గుచేటు అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం చిత్తశుద్ధితో జాబ్ క్యాలెండర్ రిలీజ్ చేయాలని బహుజన సమాజ్ పార్టీ డిమాండ్ చేస్తుంది అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఫ్యూచర్ సిటీ, హైడ్రా మీదున్న శ్రద్ధ విద్యార్థుల భవిష్యత్తు మీద, నిరుద్యోగుల జీవితాల మీద లేకపోవడం శోచనీయమన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ విడుదల చేయని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థుల పక్షాన, విద్యార్థులకు మద్దతుగా బహుజన సమాజ్ పార్టీ పోరాడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ ఇంచార్జ్ చెరుకుపల్లి నాగేశ్వరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి మిరియాల నాగరాజు, సీనియర్ నాయకులు పల్లె పోగు విజయకుమార్, మట్టే నాగేశ్వరరావు, దారెల్లి రమేష్, నల్లగట్టు శంకర్, వెన్నబోయిన రమేష్, ఏడుకొండలు,బంక వీరభద్రం దాసరి రాజశేఖర్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# భూభారతి సేవల్లో ఖచ్చితత్వమే కీలకం

- తప్పిదాలకు తావులేకుండా విధులు నిర్వహించాలి:
- అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు

**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి ఆగస్టు 05**భూభారతి సేవల అమలులో ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా, నిబంధనలకు అనుగుణంగా విధులు నిర్వహించాలని అదనపు (రెవెన్యూ) కలెక్టర్ బి. శ్రీరాములు అధికారులను ఆదేశించారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో భూభారతి పోర్టల్‌పై జూనియర్ అసిస్టెంట్లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని పలు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, భూభారతి పోర్టల్‌లో రిజిస్ట్రేషన్, సక్సెషన్ తదితర ఆన్‌లైన్ లావాదేవీలను పూర్తి అవగాహనతో నిర్వహించాలని సూచించారు. ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, ఖచ్చితమైన సమాచారాన్ని నమోదు చేయాలని, చిన్న పొరపాటు కూడా భవిష్యత్తులో భూ వివాదాలకు దారితీయవచ్చని పేర్కొన్నారు. శిక్షణను సద్వినియోగం చేసుకుని భూభారతి పోర్టల్‌లోని అన్ని అంశాలపై పూర్తి







అవగాహన పెంపొందించుకోవాలని, సందేహాలను వెంటనే నివృత్తి చేసుకుని విధుల్లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలని సూచించారు. ప్రజలకు వేగవంతమైన, పారదర్శకమైన, నాణ్యమైన భూసేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, అందుకోసం ప్రతి ఆన్‌లైన్ నమోదు, ప్రతి లావాదేవీలో ఖచ్చితత్వం పాటించాలని తెలిపారు. అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సేవలు అందించాలని, విధుల నిర్వహణలో క్రమశిక్షణ, బాధ్యత, పారదర్శకతను పాటిస్తూ భూభారతి సేవలను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డి విభాగం పర్యవేక్షకులు ధీరజ్, ట్రైనర్లు సతీష్, శ్రీనివాసరెడ్డి, సయ్యద్ తాజ్, జూనియర్ అసిస్టెంట్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# గంభీరావుపేట పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ ఆకస్మిక తనిఖీ

- నేటి నుంచి డయాల్ 112 అమల్లోకి, అవగాహన కల్పించాలి.
- రాత్రి వేళల్లో పెట్రోలింగ్ ముమ్మరంగా చేపట్టాలి.
- తనిఖీలో ఎస్పీ పలు సూచనలు

**గంభీరావుపేట, ప్రజావాణి** జిల్లాలోని పోలీస్ స్టేషన్ల పనితీరు, నేరాల దర్యాప్తు పురోగతి, ప్రజలకు అందిస్తున్న సేవలను పరిశీలించే క్రమంలో ఈరోజు గంభీరవుపేట పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా స్టేషన్ పరిధిలో నమోదైన కేసులు, పెండింగ్ దర్యాప్తు పురోగతి, రికార్డుల నిర్వహణ, సిబ్బంది హాజరు, పెట్రోలింగ్ వ్యవస్థ అమలు,రౌడీషీటర్లు,నేరస్తులపై నిఘా అంశాలను సమీక్షించడంతో పాటు స్టేషన్ పరిసరాల పరిశుభ్రత, ప్రజలకు అందిస్తున్న సేవల నాణ్యతపై ప్రత్యేకంగా ఆరా తీశారు. అనంతరం అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు మరింత వేగవంతమైన సేవలు అందించేందుకు డయల్ 100 స్థానంలో నేటి నుంచి అమల్లోకి వచ్చిన డయల్ 112 అత్యవసర సేవలపై గ్రామాలు, పట్టణాల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలని జిల్లా ఎస్పీ అధికారులను







ఆదేశించారు. ప్రతి ఒక్కరూ అత్యవసర సమయంలో డయల్ 112ను వినియోగించేలా ప్రజల్లో చైతన్యం కల్పించాలని సూచించారు. ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలని, ప్రజలకు భద్రతాభావం కల్పించడంలో విజిబుల్ పోలీసింగ్ కీలక పాత్ర పోషిస్తుందని కావున సిబ్బంది తమకు కేటాయించిన గ్రామాల పూర్తి సమాచారం సిబ్బంది అందరి దగ్గర ఉండాలని, గ్రామాల్లో ఎలాంటి సంఘటనలు జరిగినా పై అధికారులకు తక్షణమే తెలియజేయాలని సూచించారు. రాత్రి సమయాల్లో గ్రామాల్లో పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని, పెట్రోలింగ్ చేసే సమయంలో రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్ల,అనుమానిత వ్యక్తులకదలికలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. స్టేషన్ పరిధిలో గంజాయి, డ్రగ్స్, నిషేధిత పదార్థాల అక్రమ రవాణాను అరికట్టేందుకు ప్రత్యేక నిఘా కొనసాగించాలని, యువతను మాదకద్రవ్యాల బారిన పడకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఎస్పి గారి వెంట సి.ఐ వెంకటేష్, ఎస్.ఐ శ్రీకాంత్ సిబ్బంది ఉన్నారు.

# సాక్షి విలేకరి దుగ్యాల రవికి విప్ బీర్ల ఐలయ్య నివాళి...

**ఆగస్టు 05 యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెంట బాలరాజు :**యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలానికి చెందిన సాక్షి విలేకరి , ఆర్ఎంపీ వైద్యుడు దుగ్యాల రవికుమార్ అనారోగ్యంతో మృతి చెందడం పాత్రికేయ లోకంలో తీవ్ర విషాదాన్ని నింపింది. విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య రవి కుమార్ నివాసానికి చేరుకుని ఆయన పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా రవి కుమార్ కుటుంబ సభ్యు లను పరామర్శించిన ఎమ్మెల్యే వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అంత్యక్రియల నిర్వహణ కోసం కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. దుగ్యాల రవికుమార్ ఎన్నో సంవత్సరాలుగా తుర్కపల్లి మండలంలో ప్రజా సమస్యలను నిష్పక్ష పాతంగా వెలుగులోకి తీసుకువస్తూ సాక్షి విలేకరిగా ప్రత్యేక గుర్తింపు పొందారు. ప్రజా సమస్యల పరిష్కారానికి తన రచనల ద్వారా విశేష కృషి చేసి , పాత్రికేయ వృత్తిలో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారు. ఆయన మృతి పట్ల పాత్రి కేయులు , ప్రజాప్రతి నిధులు , రాజకీయ నాయకులు , స్నేహితులు , అభిమానులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రవికుమార్ సేవలను స్మరించుకుంటూ పలువురు నివాళులర్పించారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని , కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్ని తట్టుకునే ధైర్యాన్ని ప్రసాదించాలని భగ వంతుడిని ప్రార్థించారు.



# సంగారెడ్డి మాదిగ మహారాజుల బోనాల ఉత్సవాలకు స్వామీజీకి ఆహ్వానం

**మన సమగ్ర ప్రజావాణి ఆగస్టు 05 సంగారెడ్డి జిల్లా ప్రతినిధి** సంగారెడ్డిలో ఆగస్టు 08, శనివారం జరగనున్న మాదిగ మహారాజుల ఆషాడ మాస బోనాల ఉత్సవాలకు ముఖ్య అతిథిగా విచ్చేయాలని శ్రీశ్రీశ్రీ అంబాత్రయ క్షేత్ర పీఠాధిపతి, వ్యవస్థాపకులు శ్రీశ్రీశ్రీ ఆదిత్య పర శ్రీ స్వామీజీని సంగారెడ్డి మాదిగ మహారాజుల బోనాల ఉత్సవ కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు.

ఈ సందర్భంగా స్వామీజీకి ఆహ్వాన పత్రికను అందజేసి, శాలువా, ప్రసాదంతో సత్కరించారు. ఉత్సవాలను విజయవంతం చేసేందుకు స్వామీజీ ఆశీస్సులు కోరగా, కార్యక్రమానికి హాజరై ఆశీర్వదిస్తానని స్వామీజీ హామీ ఇచ్చినట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి మాదిగ మహారాజుల బోనాల ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# పుత్ర దోషాలను తొలగించే దొడ్డమల్లూరు నవనీత కృష్ణుడు- భక్తుడి కోసం తలతిప్పిన బాలకృష్ణుడి ఆలయం ఇదే!





పితృ దోషాలు, పూర్వీకులు చేసిన తప్పిదాల వలన కొందరు సంతాన భాగ్యానికి నోచుకోరు. అందువలన వంశాభివృద్ధికి ఆటంకం కలుగుతుంది. కొన్ని ప్రసిద్ధ క్షేత్రాల దర్శనం వలన సంతానం కలగడంతో ఉన్న దోషాలు తొలగి, సత్సంతానం కలుగుతుందని భారతీయ సనాతన ధర్మం చెబుతోంది. అందులో ముఖ్యంగా సుబ్రహ్మణ్య క్షేత్రాలు ఉంటాయి. అలాగే కొన్ని విశిష్ట క్షేత్రాల దర్శనం వలన కూడా సంతాన సంబంధిత దోషాలు తొలగుతాయి. ఈ కోవలోకి చెందిన కర్ణాటకలో ఒక విశిష్టమైన చిన్నికృష్ణుని ఆలయ విశేషాలు గురించి ఈ కథనంలో తెలుసుకుందాం.

**దొడ్డమళూర్ నవనీత కృష్ణాలయం**

కర్ణాటక రాష్ట్రం దొడ్డమళూర్ లేదా దొడ్డమల్లూరు గ్రామంలో వెలసిన నవనీత కృష్ణాలయం పుత్ర దోష నివారణా స్థలంగా చాలా ప్రసిద్ధి చెందినది. ఇక్కడ కొలువైన ప్రధాన దైవం శ్రీ అప్రమేయ స్వామి అయినప్పటికీ నవనీత కృష్ణాలయంగానే ఈ ఆలయం ప్రసిద్ధి చెందింది. బెంగుళూరు నుంచి మైసూర్ వెళ్లే మార్గంలో 58.కి.మీ దూరంలో కణ్వ నది ఒడ్డున ఈ ప్రసిద్ధ క్షేత్రం వెలసి ఉంది. ఈ ఆలయంలోని కృష్ణుడు పారాడే బాలకృష్ణుని భంగిమలో దర్శనమిస్తాడు.

**ఆలయ స్థల పురాణం**

గురు రామానుజులవారు, వ్యాసరాజ తీర్థర్, గురు రాఘవేంద్ర స్వామి మొదలగు మహనీయులు పూజించిన ఈ ఆలయాన్ని దర్శించడం వలన సంతాన సంబంధిత దోషాలు తొలగుతాయని విశ్వాసం. గర్భాలయంలో సాలగ్రామ శిలతో మలచిన నవనీత కృష్ణుని ప్రతిమను వ్యాసరాయ తీర్థుల వారు ప్రతిష్ఠించారు.

**భక్తుని కోసం తలతిప్పిన భగవంతుడు**

ఒకసారి భక్తగాయకుడు పురందరదాసు దొడ్డమళూర్ నవనీతకృష్ణుని దర్శనానికి వచ్చిన సమయంలో ఆలయం తలుపులు మూసివున్నవి. అప్పుడు పురందరదాసు వారు వెలుపల నిలబడి " జగదోద్ధారణ ఆడిసదళు యశోదా" అనే కీర్తనను ఆలపించారు. వెంటనే ఆశ్చర్యకరంగా ఆలయం తలుపులు తెరుచుకున్నాయి. గర్భగుడి సన్నిధిలో ఉన్న కృష్ణుడు లోపల నుంచి తన తల తిప్పి పురందరదాసుని తొంగి చూశాడట. అందుకే ఈనాటికి పాకుతున్న కృష్ణుడు తలతిప్పిన భంగిమలోనే దర్శనమిస్తున్నాడు

**వెన్న ఇస్తే సంతానాన్ని ప్రసాదించే నవనీత కృష్ణుడు**

సంతాన భాగ్యం ఆశించి ఈ ఆలయానికి వచ్చే భక్తులు నవనీత కృష్ణునికి వెన్నను నివేదించి పూజలు చేస్తారు. తమకు సంతానం కలుగగానే బిడ్డతో వచ్చి ఆ బిడ్డ బరువుకి ఎత్తుకి సరిపడా వెన్నను తులాభారం తూచి మొక్కులు చెల్లిస్తారు. బంగారం, వెండి,కొయ్యతో చేసిన ఊయలలు కృష్ణుని సన్నిధిలో కట్టి తమ మొక్కులు తీర్చుకుంటారు.

**మైసూర్ మహారాజుకు గొప్ప అనుభవం**

ఒకసారి మైసూర్ మహారాజావారు దొడ్డమళూర్ కృష్ణుని ఆలయంలో పాకుతున్న బాలకృష్ణుని సౌందర్యానికి ముగ్ధుడై ఆ విగ్రహాన్ని తీసుకుని వెళ్లి తన భవనంలో ప్రతిష్ఠించారు. ఆ రాత్రి మహారాజు కలలో కనిపించిన బాలకృష్ణుడు తిరిగి తన విగ్రహాన్ని ఆలయంలో ప్రతిష్ఠించమని లేకపోతే కోటకి అనర్థమని హెచ్చరించాడు. కానీ మహారాజు లెక్క చేయలేదు, తిరిగి విగ్రహాన్ని తరలించే ఏర్పాట్లు చేయలేదు. కృష్ణుడు స్వప్నంలో హెచ్చరించిన విధంగానే రాజభవనంలో ఒక భాగం అగ్ని జ్వాలలలో భస్మమైపోయినది. ఈ సంఘటన తరువాత మహారాజు ప్రాకుతున్న సాలగ్రామ బాలకృష్ణ ప్రతిమను తిరిగి ఆలయంలో పునఃప్రతిష్ఠించి క్షమాపణ వేడుకున్నాడు.

**సూర్య కిరణాలు**

ఆలయంలోని అప్రమేయ స్వామి గర్భగుడిపై కొన్ని ప్రత్యేక రోజుల్లో ఉదయం సూర్యకిరణాలు నేరుగా పడే విధంగా ఈ ఆలయాన్ని నిర్మించారు.

**ఎలా చేరుకోవాలి?**

కర్ణాటకలోని రామనగర జిల్లా, చెన్నపట్టణ తాలూకాలోని దొడ్డమల్లూరు గ్రామంలో వెలసివున్న ఈ ఆలయానికి ఇటు బెంగళూరు నుంచి లేదా, అటు మైసూరు నుంచి సులభంగా చేరుకోవడానికి మెరుగైన రవాణా సదుపాయాలున్నాయి. మనం కూడా దొడ్డమల్లూరు నవనీత కృష్ణాలయంలో నవనీత కృష్ణుని దర్శించి తరిద్దాం.

**ఓం నమో భగవతే వాసుదేవాయ! జైశ్రీకృష్ణ!**

ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా వ్యక్తిగత విషయం.

# అరుణాచలంలో మోక్ష మార్గం- ఇడుక్కు పిళ్లైయార్ గుహలో నుంచి వెళ్తే పాపాలు తొలగిపోతాయని ఎందుకు నమ్ముతారు?



అరుణాచలం అని పిలిచే తిరువణ్ణామలై తమిళనాడులోని ఒక సుప్రసిద్ధ శైవ క్షేత్రం. ఈ క్షేత్రం పంచభూత క్షేత్రాల్లో అగ్నిలింగంగా విరాజిల్లుతోంది. పరమశివుడు ఇక్కడ జ్యోతి స్వరూపంలో వెలిశాడని స్కంద పురాణంలో వివరించి ఉంది. 14 కిలోమీటర్ల గిరిప్రదక్షిణ అరుణాచలం విశిష్టత. అరుణాచలం గిరిప్రదక్షిణ మార్గంలో ఎన్నో విశేషాలున్నాయి. ఇడుక్కు పిళ్లైయార్ గుహ వాటిల్లో ఒకటి. ఇటీవలి కాలంలో ఎక్కువగా వార్తల్లో వినిపిస్తున్న అరుణాచలం మోక్షమార్గమైన ఇడుక్కు పిళ్లైయార్ గుహ గురించి ఈ కథనంలో తెలుసుకుందాం.

పేరు – నిర్మాణం

ఇడుక్కు పిళ్లైయార్ గుహ అరుణాచలం గిరి ప్రదక్షిణ మార్గంలో కనిపించే ఒక విశిష్టమైన ఆధ్యాత్మిక ప్రదేశం. ఈ గుహకు ఆ పేరు ఎలా వచ్చిందో చూద్దాం. తమిళంలో 'ఇడుక్కు' అంటే ఇరుకైన సందు అని అర్థం. 'పిళ్లైయార్' అంటే వినాయకుడు. ఈ గుహ ఒక సాధారణ ఆలయంలా కాకుండా, పెద్ద పెద్ద బండరాళ్ల మధ్య ఉన్న అతి ఇరుకైన మార్గం. ఈ మార్గం ఒక గుహ రూపంలో ఉంటుంది.

మోక్ష మార్గం ఎక్కడుంది?

అరుణాచలం గిరి ప్రదక్షిణ మార్గంలో కుబేర లింగం దాటిన తర్వాత ఈ గుహ వస్తుంది. ఈ గుహలో 'పిళ్లయార్' అంటే వినాయకుడు కొలువై ఉంటాయి. భక్తులు ఈ గుహను 'మోక్ష మార్గం' అని పిలుస్తారు. ఈ మోక్ష మార్గానికి సంబంధించిన స్థల పురాణాన్ని చూద్దాం.

పురాణ ప్రాశస్త్యం

మోక్ష మార్గానికి సంబంధించిన స్థల పురాణం ప్రకారం పూర్వం ధనపాలుడనే ధనవంతుడైన వర్తకుడు తన వద్ద ఉన్న సంపద మొత్తం తనతో పాటు తీసుకుని అరుణాచలేశ్వరుని దర్శనానికి వచ్చాడు. భగవంతుని వద్దకు నిరాడంబరంగానే రావాలి. కానీ ధనపాలుడు తనకున్న సంపదతో అహంకారంతో అరుణాచలేశ్వరుని దర్శనానికి వచ్చాడు. అతడి మనస్సులో తనకున్న సంపద పట్ల మోహం, అహంకారం నిండిపోయాయి. శివపుత్రుడు వినాయకుడు ఈ పెద్దమనిషికి గుణపాఠం నేర్పించాలని అనుకున్నాడు.

ధనపాలుని అహంకారం తొలగించిన గణపతి

ఈ క్రమంలో వినాయకుడు రెండు పెద్ద బండరాళ్ల మధ్య ఇరుకైన సందుగా అవతరించి, ధనపాలుని అహంకారాన్ని పరీక్షించదలచాడు. ధనపాలుడు ఆ ఇరుకైన రాళ్ల మధ్య నుంచి దాటి బయటకు వచ్చినప్పుడు అతడి అహంకారం తొలగి, ఆధ్యాత్మిక జ్ఞానం పొందాడని అంటారు. అటు పిమ్మట తన వద్ద ఉన్న సంపదలను దానధర్మాలకు వినియోగించి అరుణాచలం క్షేత్రంలోనే కైవల్యం పొందాడని స్థల పురాణం ద్వారా తెలుస్తోంది. ఆనాటి నుంచి ఈ ఇరుకైన గుహకు ఇడుక్కు పిళ్లైయార్ గుహ అనే పేరు ఏర్పడింది.

పాపకర్మల నుంచి విముక్తి

ఇడుక్కు పిళ్లైయార్ గుహలో వినాయకుని దర్శించడానికి వచ్చే భక్తులు వెనుక ద్వారం నుంచి పడుకుని పాకుతూ, ముందుకు సాగి ఎదురు ద్వారం నుంచి బయటకు వస్తారు. ఇలా ఈ ఇరుకైన గుహ గుండా విజయవంతంగా బయటకు వస్తే, పూర్వ జన్మ పాపాలు, కష్టాలు, అహంకారం తొలగిపోతాయని విశ్వసిస్తారు.

అనారోగ్యం నుంచి విముక్తి

అలాగే ఇడుక్కు పిళ్లైయార్ గుహలో గణపతిని దర్శించి విజయవంతంగా బయటకు వస్తే నిరంతరం వేధించే శారీరక రుగ్మతలు, కీళ్ల నొప్పులు నుంచి ఉపశమనం లభిస్తుందని భక్తుల విశ్వాసం. జీవన ప్రయాణంలో ఇరుకైన మార్గంగా భావించే ఐహిక బాధల నుంచి, ప్రాపంచిక ఇబ్బందుల నుంచి ఎలా చాకచక్యంగా బయటపడాలో ఈ ఇడుక్కు పిళ్లైయార్ మార్గం సూచిస్తుందని విశ్వాసం.

ఎలాంటి జాగ్రత్తలు పాటించాలి?

ఇటీవలి కాలంలో ఒక వ్యక్తి ఈ ఇడుక్కు పిళ్లైయార్ మార్గంలో ప్రవేశించి బయటకు రాలేక ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే! అందుకే ఈ ఇడుక్కు పిళ్లైయార్?లో ప్రవేశించే ముందు కొన్ని జాగ్రత్తలు తప్పకుండా పాటించాలి. ఈ గుహ మార్గం అత్యంత ఇరుకైనది. అందుకే కొంచెం శరీర పుష్టి ఉన్నవారు, లేదా ఊపిరితిత్తుల, గుండె సంబంధిత సమస్యలు ఉన్నవారు ఈ గుహలో ప్రవేశించరాదు. శరీరం సహకరించని వారు ఈ గుహ ద్వారా వెళ్లడం శ్రేయస్కరం కాదు. ఒకవేళ భౌతికంగా లోపలికి వెళ్లడం కష్టమనిపిస్తే, బయటి నుంచి వినాయకుడిని దర్శించుకుని నమస్కరించుకోవడం మంచిది. ఇడుక్కు పిళ్లైయార్ గుహకు సంబంధించిన కొన్ని ముఖ్యమైన విశేషాలు ఇప్పుడు చూద్దాం.

వినూత్నమైన నిర్మాణం

ఇడుక్కు పిళ్లైయార్ గుహ తమిళనాడులోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన అరుణాచలం గిరిప్రదక్షిణ మార్గంలో ఉన్న ఒక విశిష్టమైన ప్రాంతం. ఈ గుహ ఒక వినూత్నమైన నిర్మాణంతో భక్తులను ఆకట్టుకుంటోంది. ఈ గుహలో వెలసి ఉన్న వినాయకుని దర్శించుకోవడం కోసం ఒక ఇరుకైన రాతి మార్గం నుంచి గుహ లోపలికి వెళ్లి పిళ్లైయార్ అంటే వినాయకుని దర్శించుకుని మరోవైపు నుంచి మెల్లగా పాకుతూ బయటకు రావాలి. ఈ మార్గం ఎంత ఇరుకుగా ఉంటుందంటే, మనుషులు కింద పడుకుని పాకుతూ లేదా ఒకపక్కగా ఒరిగి మాత్రమే దాటగలరు.

నమ్మకాలు – ఆధ్యాత్మిక ప్రాముఖ్యత

దీర్ఘకాలిక వ్యాధులైన వెన్ను నొప్పి, నడుము నొప్పి, కీళ్ల నొప్పులు ఉన్నవారు, ఈ ఇరుకైన సందు గుండా పాకుతూ వెళ్లడం వల్ల నొప్పుల ఉపశమనం లభిస్తుందని భక్తుల విశ్వాసం.

పునర్జన్మ రాహిత్యం

తల్లి గర్భం నుంచి బయటకు వచ్చిన అనుభూతిని ఈ సందు ద్వారా వెళ్లడం కలిగిస్తుందని, ఇది ఒక రకమైన శారీరక, మానసిక ప్రక్షాళన అని గురువులు, పెద్దలు చెబుతారు. ఇందువల్ల భయంకరమైన పాపాలు సైతం తొలగిపోతాయని నమ్ముతారు.

గిరి ప్రదక్షిణలో భాగం

అరుణాచల గిరి ప్రదక్షిణ చేసే వేలాది మంది భక్తులు ఈ 'ఇడుక్కు పిళ్లైయార్' స్థలాన్ని దర్శించి, ఆ సందు గుండా వెళ్లడాన్ని ఒక ముఖ్యమైన విశేషంగా భావిస్తారు. నిజానికి లావుగా ఉన్నవారు సైతం ఈ సందు గుండా సులభంగా దాటి రావడం ఇక్కడ ఆశ్చర్యపరిచే విషయం. అయితే ఒకసారి ఒక దుర్ఘటన జరిగిన తర్వాత ఇప్పుడు ఆలయ అధికారులు ఈ గుహలో ప్రవేశించే వారిపై కొన్ని పరిమితులు విధించారు. అరుణాచలం గిరి

# అందానికి బాదం నూనె - ఇలా వాడితే జుట్టు సమస్యలూ తగ్గుతాయట!



బాదం పప్పు ఆరోగ్యానికి మంచిదని అందరికీ తెలిసిందే. అయితే, బాదం నూనెలోనూ అందానికి మేలు చేసే సహజ గుణాలెన్నో ఉన్నాయంటున్నారు నిపుణులు. ఇందులోని విటమిన్లు, ఖనిజాలు వివిధ చర్మ సమస్యల్ని దూరం చేస్తాయని చెబుతున్నారు. ఈ క్రమంలో బాదం నూనెతో సౌందర్యపరంగా చేకూరే ప్రయోజనాలేంటో ఇప్పుడు తెలుసుకుందాం!

కుదుళ్లకు మసాజ్?గా : జుట్టు చివర్లు చిట్లడం, పొడిబారడం వంటి సమస్యలు చాలామందిని ఇబ్బంది పెడుతుంటాయి. ఇలాంటప్పుడు బాదం, ఆలివ్, ఆముదం నూనెల్ని సమపాళ్లలో తీసుకొని కలుపుకోవాలంటున్నారు నిపుణులు. ఈ మిశ్రమంతో కుదుళ్లను మర్దనా చేసుకోవాలని సూచిస్తున్నారు. ఇలా వారంలో కనీసం రెండుసార్లు చేస్తే జుట్టు ఆరోగ్యంగా, ఒత్తుగా పెరుగుతుందని తెలియజేస్తున్నారు. ఈ క్రమంలో స్నానం చేయడానికి ముందు శరీరానికి బాదం నూనె రాసుకొని బాగా మర్దనా చేసుకోవాలంటున్నారు. తద్వారా ఇందులోని పోషకాలు చర్మంలోని ఇంకి శరీరానికి మెరుపును, తేమను అందిస్తాయని తెలియజేస అన్‌శాచురేటెడ్ ఫ్యాటీ యాసిడ్స్ అధికంగా ఉంటాయట. ఇవి అతినీలలోహిత కిరణాల నుంచి జుట్టుకు రక్షణ కల్పిస్తాయని చీఫ్ఆశీఖుశ్రీ వాఆఎతీఖుతీఎ శీట వీవఎఆఎఆఅవ పేర్కొంది. క్యూటికల్ కణాల మధ్య అంతరాన్ని పూరించడం వల్ల జుట్టు స్థితిస్థాపకత పెరుగుతుందని తెలిపింది.

తీవ్రమైన 'ఒత్తిడి' ఎదుర్కొంటున్నారా? – 4 ూ'ం రూల్?తో చెక్ పెట్టొచ్చంటున్న నిపుణులు!డార్క్? సర్కిల్స్ : చాలా మందిని కళ్ల కింద డార్క్ సర్కిల్స్ ఇబ్బంది పెడుతుంటాయి. ఇలాంటి వారు రాత్రి పడుకునే ముందు కొన్ని చుక్కల బాదం నూనెను కళ్ల కింద అప్లై చేసుకోవాలని నిపుణులు చెబుతున్నారు. ఇలా క్రమం తప్పకుండా చేయడం వల్ల సమస్య తగ్గే అవకాశం ఉందని అంటున్నారు.

చర్మ సమస్యలకు : బాదం నూనెలో ఎమోలియెంట్, స్క్లెరోసెంట్ లక్షణాలు ఉన్నాయట. ఇవి చర్మాన్ని మృదువుగా చేయడంతోపాటు చర్మపు రంగును మెరుగుపరుస్తాయని జుబతీశీజూవ ్రావీజ పేర్కొంది. అంతే కాకుండా సోరియాసిస్, తామర వంటి పొడి చర్మ పరిస్థితులకు చికిత్స చేయడానికి బాదం నూనెను ఉపయోగించేవారని తెలిపింది. ఇంకా, శస్త్రచికిత్స తర్వాత వచ్చే మచ్చలను బాదం నూనె తగ్గిస్తుందని వెల్లడించింది.

యాంటీ ఏజింగ్? : చిన్న వయసులో వృద్ధాప్య ఛాయలతో ఇబ్బంది పడుతున్న వారికి బాదం నూనె మేలు చేస్తుందని నిపుణులు పేర్కొంటున్నారు. ఇందులోని పోషకాలు యాంటీ ఏజింగ్ కారకాలుగా పనిచేస్తాయంటున్నారు. దీన్ని తరచూ చర్మానికి రాసుకోవడం వల్ల ముడతలు తగ్గుముఖం పడతాయని తెలియజేస్తున్నారు.

చర్మానికి నలుగులా పెట్టుకుంటే మృతకణాలు తొలగిపోతాయని తెలియజేస్తున్నారు. దీంతో చర్మం తాజాగా మారుతుందట. మీకు అందించిన సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

# టీనేజర్ల ఆలోచనలను పేరెంట్స్ - తల్లిదండ్రుల ప్రేమను పిల్లలు అర్థం చేసుకుంటే అన్నీ హ్యాపీడేసే!



టీనేజీలో ఉన్న పిల్లలు .. రెక్కలు తొడుకున్న పక్షుల్లా, రంగు రంగుల సీతాకోక చిలుకల్లా స్వేచ్ఛగా తమ లోకంలో విహరించాలనుకుంటున్నారు. దీంతో నిన్నటి వరకూ తమ చాటున పెరిగిన వాళ్ల వ్యవహారశైలి తల్లిదండ్రులకు ఓ పట్టాన మింగుడుపడదు. అలాగని తప్పంతా ఒకరిదే అనుకోవద్దంటున్నారు నిపుణులు. మరి, ఈ సమస్యకు పరిష్కారం తెలియాలంటే ఇరువర్గాలూ అర్థం చేసుకోవాల్సిన కొన్ని విషయాలు ఉన్నాయని చెబుతున్నారు. మరి,అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం!పేరెంట్స్ గమనించండి :వాదించకండి : పిల్లల్ని దారికి తెచ్చుకోవడానికి మొండితనం వద్దంటున్నారు నిపుణులు. వాదనలకు అసలే దిగొద్దట. వాళ్లేం చెబుతున్నారో వినడానికి మీరు సిద్ధంగా ఉండాలని చెబుతున్నారు. ఏదైనా విషయాన్ని ముక్కు సూటిగా కుదరదంటే కుదరదని చెప్పవద్దని సూచిస్తున్నారు. ఒకవేళ మీకు ఇష్టం లేకపోతే కొన్నాళ్లు వాయిదా వేయామని చెప్పాలట. అవసరమైతే కొన్ని షరతులతో ఒప్పుకోమని సలహా ఇస్తున్నారు. ఒప్పుకొంటే అందుకు వారిపై ఉన్న ప్రేమే కారణమని వారికి అర్థమయ్యే విధంగా వ్యవహరించాలట.

బలవంతంగా వద్దు : పిల్లలతో ఏదైనా పనిని బలవంతంగా చేయించాలనుకునే కొద్దీ మరింతగా ప్రతిఘటిస్తారట. అలాగని వదిలేయమని కాదు. నెమ్మదిగా నచ్చజెప్పామంటున్నారు నిపుణులు. ఎందుకు ఇష్టపడటం లేదో తెలుసుకోమని చెబుతున్నారు. ఆ పనిలో అలవాటు పడే వరకూ మీరు తోడుగా ఉండమని సలహా ఇస్తున్నారు. ఎక్కడైనా తగ్గాల్సి వస్తే మీరే ముందుకు రావాలని పేర్కొంటున్నారు. అలాగైనా మీకు వారిపై ఉన్న ప్రేమని అర్థం చేసుకుంటారట.

వయస్సు పెరిగే కొద్ది వేధించే చర్మ సమస్యలు – ఇలా చేస్తే సహజంగా తగ్గించుకోవచ్చట!

ప్రత్యామ్నాయాలు ఇవ్వండి : ఎదిగే పిల్లలు, అభిప్రాయాలు, తెలుసుకోవాలంటున్నారు నిపుణులు. అలా కాకుండా ప్రతి పనిలోనూ ఇలా చేయి, అలా చేయి అని చెబుతుంటే అయిష్టత పెంచుకుంటారని హెచ్చరిస్తున్నారు. ఆ పనులు చేయకుండా ఉండేందుకు ప్రయత్నించడం లేదా వాళ్లకి నచ్చినట్లు చేయడం లాంటివి చేస్తారని తెలియజేస్తున్నారు. అందుకే, ప్రతి పనికీ కొన్ని ప్రత్యామ్నాయాలు ఇస్తే సరిపోతుందని సూచిస్తున్నారు. వారికి ఆప్షన్ ఇచ్చినట్లూ ఉంటుందని సలహా ఇస్తున్నారు. దీంతో మీరు కోరుకున్నదీ జరుగుతుందట. అజమాయిషీ వద్దు : అజమాయిషీ చేయడం వల్ల తమ ఆలోచనలకి, ఇష్టాయిష్టాలకు మీరు అడ్డుపడుతున్నారని పిల్లలు భ్రమపడే ప్రమాదం ఉందంటున్నారు నిపుణులు. అలా కాకుండా, ఓ ఫ్రెండ్?గా వారితో గడపాలని సూచిస్తున్నారు. అప్పుడే, మనసు విప్పి మాట్లాడతారని తెలియజేస్తున్నారు. ఏదైనా వారికి అదే పనిగా ఉపన్యాసంలా కాకుండా సలహాలు, సూచనలు ఇస్తున్నట్లే ఏ విషయమైనా చెప్పాలని సలహా ఇస్తున్నారు. ఇంట్లో పనులు లేదా ఉద్యోగం రీత్యా మీరు టైం లేకున్నా.. రోజులో కొంత సమయం వాళ్లకు కేటాయించామంటున్నారు. ఇది మీ మధ్య బంధాన్ని బలపరుస్తుందని వివరిస్తున్నారు. పిల్లలూ ఆలోచించండి :ఆ ఉద్దేశం తెలుసుకోండి : పేరెంట్స్ అనుభవంతో చెబుతారు. సలహాలు ఇవ్వడం, ఆంక్షలు పెట్టడం వెనుక ఉద్దేశం మీ సంక్షేమమే ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. అందుకే, వాళ్లేం చెబుతున్నారో ఓ సారి వినాలంటున్నారు. వారి బాధ, ఆందోళనల్ని అర్థం చేసుకోమని పేర్కొంటున్నారు. ఆ తర్వాత వాళ్లకు ఏం చెప్పాలి? ఎలాంటి భరోసా ఇవ్వాలనేది మీకే తెలుస్తుందని వివరిస్తున్నారు.ఉక్రోషం వద్దు : అనుకున్నది సాధించాలనే పంతం ఉండటం మంచిదే. కానీ, ఈ ఉక్రోషం కాస్తా కోపంగా మారితే.. మాటలే తూటాలవుతాయంటున్నారు నిపుణులు. ఆ ఒత్తిడిలో ఎదుటివారు నొచ్చుకునేలా దూసుకెళ్తాయని చెబుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఎదిరించడం, వాదించడం వల్ల సమస్య మరింత పెద్దది అవుతుందని పేర్కొంటున్నారు. మీరు చెప్పాలనుకున్న విషయం ఏదైనా శాంతంగా చెప్పామని సూచిస్తున్నారు. మీరు కోరింది ఏదైనా ఇప్పుడే కావాలని తెలియజేస్తున్నారు. ఈ రోజే చేయాలని అనొద్దట. వారికి ఆలోచించుకునే అవకాశం ఇవ్వాలని చెబుతున్నారు. మీరు టైం తీసుకోమంటున్నారు. వారి ప్రశ్నలకు సమాధానం చెప్పితే.. కచ్చితంగా మిమ్మల్ని అర్థం చేసుకుంటారట.స్పష్టంగా చెప్పండి : మీ మనసులో వంద కోరికలు, ఆలోచనలు ఉండొచ్చు. వాటిని లోపలే ఉంచుకుని బయటికి మాత్రం వేరే విషయాలపై గొడవపడటం వల్ల ఉపయోగం ఉండదంటున్నారు నిపుణులు. మీరేం అనుకుంటున్నారో వారితో ధైర్యంగా చెప్పామని చెబుతున్నారు. అంతేకాదు, ఆ పని చేయడం వల్ల మీ హద్దుల్ని మరిచిపోననే విషయంలో వారికి భరోసా ఇవ్వమంటున్నారు. అప్పుడు వాళ్లూ మిమ్మల్ని నమ్ముతారని వివరిస్తున్నారు.రాజీ పడాల్సిందే : పేరెంట్స్, టీనేజర్లు ఇద్దరూ కొన్నిసార్లు రాజీ పడాలంటున్నారు నిపుణులు. ఎలాగంటే, ఫ్రెండ్స్?తో ఎక్కువ సమయం గడపాలనుకుంటే.. పేరెంట్స్ పెట్టిన సమయ పరిమితిని అంగీకరించాలని సలహా ఇస్తున్నారు. ఎలాంటి బంధంలోనైనా సర్దుకుపోయినప్పుడే సమస్యలు పరిష్కారమవుతాయని పేర్కొంటున్నారు. సలహా తీసుకోండి : ప్రతి సమస్యనూ మేమే పరిష్కరించుకోగలమని అనుకోవద్దంటున్నారు నిపుణులు. కొన్నింటికి అనుభవం అవసరమని చెబుతున్నారు. అందుకే, కష్టాన్ని, ఇబ్బందుల్ని మనసులో పెట్టుకోవద్దని తెలియజేస్తున్నారు. అమ్మానాన్నలతో మనసు విప్పి మాట్లాడటం, సలహా తీసుకోవడం మంచిదట.టీనేజీ పిల్లలు స్వతంత్రంగా ఉండాలనుకోవడం, ఫ్రెండ్స్?తో గడపాలనుకోవడం సర్వసాధారణం. ఆ మార్పుని పేరెంట్స్? గుర్తించడమే కాదు, అంగీకరించాలంటున్నారు నిపుణులు. ఈ క్రమంలో మీ పిల్లలు చేసే పనులు మీకు నచ్చకపోవచ్చట. కానీ, అవి హానికరం కానంత వరకూ చూసి చూడనట్లు వదిలేయడమే మేలని చెబుతున్నారు. అదే సమయంలో పొరపాటు జరిగినా సరే, పిల్లలు వచ్చి చెప్పుకొనే కమ్యూనికేషన్ మీ మధ్య ఉండాలని సూచిస్తున్నారు. అలాగే, పిల్లలు కూడా ఓ విషయాన్ని అర్థం చేసుకోవాలని సలహా ఇస్తున్నారు. ఈ వయసులో ఉత్సాహం, ఉద్రేకం అన్నీ ఎక్కువగానే ఉంటాయట. మీరు చేసే పని ఏదైనా సరే.. మీ కల్చర్, విలువలు, కుటుంబ పరిస్థితులకి సరిపడుతుందా? మీ ఫ్యామిలీ అంగీకరిస్తుందా అన్నది ఆలోచించుకోవాలని పేర్కొంటున్నారు. అలా కాకుండా ఇతరుల్లా మీరు ఉండాలనుకోవడం, పీర్ ప్రెజర్?లో పడి ఎదుటి వారిలా మీరూ ఉండాలని ప్రయత్నించడం మంచిది కాదని తెలియజేస్తున్నారు. ఏ సమస్య ఉన్న పేరెంట్స్?తో చెబితే సరిపోతుందని సూచిస్తున్నారు. వాళ్లు అర్థం చేసుకోవడం లేదనిపిస్తే అవసరాన్ని బట్టి మానసిక నిపుణుల సాయం తీసుకోవడం మంచిదట.

# 2027 వన్డే ప్రపంచకప్ షెడ్యూల్ ప్రకటించిన ఐసీసీ

## ఫిబ్రవరి 22 నుంచి మార్చి 23 వరకు మ్యాచ్‌లు

వచ్చే ఏడాది సౌతాఫ్రికా వేదికగా జరగనున్న ప్రతిష్ఠాత్మక 2027 వన్డే ప్రపంచకప్ టోర్నమెంట్‌కు సంబంధించి ఐసీసీ ఒక కీలక అప్‌డేట్ ఇచ్చింది. ఈ టోర్నీకి అర్హత సాధించేందుకు నిర్వహించే క్వాలిఫైయర్స్ మ్యాచ్‌ల తేదీలను ఐసీసీ అధికారికంగా ప్రకటించింది. 10 జట్లు పాల్గొనే ఈ క్వాలిఫైయర్ రౌండ్ 2027 ఫిబ్రవరి 22 నుంచి మార్చి 23 మధ్య జరగనుంది. అయితే ఈ మ్యాచ్‌లను ఏ దేశంలో లేదా ఏ వేదికల్లో నిర్వహిస్తారనే దానిపై ఐసీసీ ఇంకా ఎలాంటి క్లారిటీ ఇవ్వలేదు.ఈసారి జరగబోయే వన్డే ప్రపంచకప్‌ను ఐసీసీ సరికొత్త ఫార్మాట్‌లో నిర్వహించబోతోంది. ఈ మెగా టోర్నీలో మొత్తం 14 జట్లు పోటీపడనున్నాయి. క్వాలిఫైయర్‌లో గెలిచిన టాప్ టీమ్ నేరుగా ఈ 14 జట్ల ప్రధాన గ్రూప్‌లో చోటు దక్కించుకుంటుంది. ఇక క్వాలిఫైయర్స్ పాయింట్ల పట్టికలో రెండు, మూడు, నాలుగు స్థానాల్లో నిలిచే జట్ల మధ్య సూపర్ సిరీస్ పోరు జరుగుతుంది. ఇది ప్రపంచకప్ మొదటి రౌండ్‌గా పరిగణించబడుతుంది. ఈ రౌండ్‌లో విజయం సాధించిన జట్లు ఆ తర్వాత టాప్-12 లోకి అడుగుపెడతాయి. ఈసారి వన్డే ప్రపంచకప్ టోర్నమెంట్ మూడు ఆఫ్రికన్ దేశాల ఉమ్మడి ఆతిథ్యంలో జరగనుంది. సౌతాఫ్రికా, జింబాబ్వే, నమీబియా దేశాలు కలిసి ఈ టోర్నీని నిర్వహించనున్నాయి. టోర్నీలోని మొత్తం మ్యాచ్‌లను 12 వేర్వేరు స్టేడియంలలో నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. వీటిలో అత్యధికంగా 8 వేదికలు సౌతాఫ్రికాలోనే ఉన్నాయి. మిగిలిన వాటిలో 3 వేదికలు జింబాబ్వేలో, 1 వేదిక నమీబియాలో ఉన్నాయి. మెయిన్ ప్రపంచకప్ మ్యాచ్‌లు 2027 అక్టోబర్ 4 నుంచి నవంబర్ 21 వరకు జరగనున్నాయి. క్వాలిఫైయర్ రౌండ్‌లో మొత్తం 10 జట్లు పాల్గొంటాయి. సెప్టెంబర్ 30, 2026 నాటికి ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్‌లో చివరన ఉండే రెండు ఫుల్ మెంబర్ జట్లు (ఆతిథ్య దేశాలైన సౌతాఫ్రికా, జింబాబ్వేలు మినహా) ఈ క్వాలిఫైయర్‌లో ఆడాల్సి ఉంటుంది. వీరితో పాటు సిడబ్ల్యూసి లీగ్ 2లో టాప్-4 లో నిలిచిన జట్లు, అలాగే వరల్డ్ కప్ క్వాలిఫైయర్ ప్లేఆఫ్స్?లో టాప్-4 లో నిలిచిన జట్లు కలసి మొత్తం 10 జట్లు ఈ క్వాలిఫైయర్స్ లో తలపడతాయి. త 2023 వన్డే ప్రపంచకప్‌లో క్వాలిఫైయర్ రౌండ్‌లోనే ఓడిపోయి టోర్నీ నుంచి నిష్క్రమించిన మాజీ ఛాంపియన్ వెస్టిండీస్‌కు మళ్లీ అలాంటి పరిస్థితే ఎదురయ్యేలా కనిపిస్తోంది. ప్రస్తుతం వన్డే ర్యాంకింగ్స్‌లో విండీస్ 10వ స్థానంలో ఉంది. సెప్టెంబర్ 30 కట్-ఆఫ్ తేదీకి ముందు కరేబియన్ జట్టు కేవలం 2 వన్డేలు మాత్రమే ఆడనుంది (అవి భారత్‌తో జరగనున్నాయి). అటు అఫ్గానిస్థాన్, ఐర్లాండ్ మధ్య జరిగే వన్డే సిరీస్ ఫలితాలు కూడా వెస్టిండీస్ భవిష్యత్తును శాసిస్తాయి. ఐర్లాండ్ 4-1 లేదా 5-0 తో గెలిచి, వెస్టిండీస్ భారత్‌పై రెండు వన్డేల్లోనూ విజయం సాధిస్తేనే కరేబియన్ జట్టు నేరుగా టాప్-8 కి చేరుకునే అవకాశం ఉంటుంది.

# రోహిత్ తనంతట తాను వైదొలిగే ప్రసక్తే లేదు

## • రోహిత్ శర్మ రిటైర్మెంట్ పై మహమ్మద్ కైఫ్ వ్యాఖ్యలు



భారత వన్డే కెప్టెన్ రోహిత్ శర్మ రిటైర్మెంట్ అంశంపై టీమిండియా మాజీ ఆటగాడు మహమ్మద్ కైఫ్ సంచలన వ్యాఖ్యలు చేశాడు. రోహిత్ శర్మ తనంతట తానుగా క్రికెట్ నుంచి వైదొలిగే ప్రసక్తే లేదని, ఒకవేళ అతన్ని తొలగించాలనుకుంటే సెలెక్టర్లే ఆ పని చేయాలని నేరుగా సవాలు విసిరాడు. 2027 ప్రపంచకప్‌లో రోహిత్ శర్మ ఆడతాడా లేదా అనే దానిపై బోర్డు ఇప్పటివరకు ఎలాంటి స్పష్టమైన ప్రకటన చేయకపోవడంపై కైఫ్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశాడు.సౌతాఫ్రికా, జింబాబ్వే, నమీబియాల వేదికగా జరగనున్న 2027 వన్డే ప్రపంచకప్‌లో రోహిత్ శర్మ ఆడతాడా లేదా అనే ప్రశ్న అభిమానులతో పాటు విశ్లేషకులను కూడా వేధిస్తోంది. జులై 19న ఆడే మ్యాచే రోహిత్ చివరి అంతర్జాతీయ మ్యాచ్ అంటూ వచ్చిన వార్తలను బిసిసిఐ కార్యదర్శి దేవ్‌జిత్ సైకియా ఖండించినప్పటికీ, రోహిత్ భవిష్యత్తుపై మాత్రం మేనేజ్‌మెంట్ నుంచి ఎలాంటి అధికారిక హామీ లభించలేదు. దీనిపై కైఫ్ తన యూట్యూబ్ ఛానెల్‌లో మాట్లాడుతూ “రోహిత్‌కు నచ్చినట్లు ఆడే స్వేచ్ఛ ఇచ్చామని చెబుతున్న కోచ్‌లు, అతను 2027 వరల్డ్ కప్ ప్లాన్స్‌లో ఉన్నాడో లేదో స్పష్టంగా ఎందుకు చెప్పడం లేదు?” అని నిలదీశాడు.గతంలో లార్డ్స్ మైదానంలో జులై 19న జరిగే వన్డేనే రోహిత్‌కు చివరిదని ప్రచారం జరిగింది. కానీ ఆ వార్తలను బీసీసీఐ ఖండించడమే కాకుండా, ఆ మ్యాచ్‌లో రోహిత్ శర్మ కేవలం 84 బంతుల్లో 17 ఫోర్లు, 5 సిక్సర్ల సాయంతో 138 పరుగులతో విరవిరుచుకుపడ్డాడు. ఇది అతనికి వన్డేల్లో 34వ సెంచరీ కాగా, 2026 సంవత్సరంలో తొలి సెంచరీ. భారత్ ఆ మ్యాచ్‌లో ఓడిపోయినప్పటికీ రోహిత్ బ్యాటింగ్‌తో విమర్శకుల నోళ్లు మూయించాడు. బోర్డు జోక్యం చేసుకోవడం, రోహిత్ సెంచరీ బాదడం వల్ల ఆ సమయంలో పెద్ద వివాదం తప్పిందని కైఫ్ పేర్కొన్నాడు.జట్టు మేనేజ్‌మెంట్, బీసీసీఐ పబ్లిక్‌గా సరైన ప్రకటన చేయకపోవడం వల్లే అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయని కైఫ్ అభిప్రాయపడ్డాడు. ఆటగాడి ఫామ్‌లో హెచ్చుతగ్గులు సహజమని, బోర్డు రోహిత్‌కు పూర్తి మద్దతుగా నిలబడాల్సిన అవసరం ఉందన్నాడు. బయట ఉన్నవారికి లోపల ఏం జరుగుతుందో పూర్తిగా తెలియకపోయినా, రోహిత్ శర్మ మాత్రం తనను ఎవరూ తప్పించలేరని, ఒకవేళ వెళ్లాలనుకుంటే ఆ నిర్ణయం తన చేతుల్లోనే ఉంచుకోవాలని భావిస్తున్నాడని కైఫ్ స్పష్టం చేశాడు. రోహిత్ శర్మను వన్డే జట్టులో కొనసాగించాలా వద్దా అనే విషయమై సెలెక్టర్ల మధ్య కూడా లోపల మంతనాలు జరుగుతున్నాయని, ఇంకా ఎలాంటి ఆఖరి నిర్ణయం తీసుకోలేదని సమాచారం. రాబోయే పర్యటనలు, సిరీస్‌ల ఆధారంగా బీసీసీఐ రోహిత్ శర్మ విషయంలో ఒక స్పష్టమైన ప్రకటన చేసే అవకాశం కనిపిస్తోంది.

# చరిత్ర సృష్టించిన పాక్ ఆటగాడు అబ్దుల్లా షఫీక్



క్వీన్స్ పార్క్ ఓవల్ మైదానంలో వెస్టిండీస్‌తో జరుగుతున్న రెండో టెస్టు మ్యాచ్‌లో పాకిస్థాన్ జట్టు అత్యంత బలమైన స్థితికి చేరుకుంది. మొదటి ఇన్నింగ్స్‌లో పాకిస్థాన్ స్టార్ బ్యాటర్ అబ్దుల్లా షఫీక్ అద్భుతమైన డబుల్ సెంచరీకి చేరువగా వెళ్లి 160 పరుగులతో నాటౌట్‌గా నిలిచి చరిత్ర సృష్టించాడు. అతని వీరోచిత ఇన్నింగ్స్ కారణంగా పాకిస్థాన్ తొలి ఇన్నింగ్స్‌లో భారీ స్కోరు చేసింది. మూడో రోజు ఆట ముగిసే సమయానికి వెస్టిండీస్ తన రెండో ఇన్నింగ్స్‌లో కేవలం 60 పరుగుల స్వల్ప ఆధిక్యంతో 6 వికెట్లు కోల్పోయి తీవ్ర కష్టాల్లో పడింది.కరేబియన్ గడ్డపై వెస్టిండీస్‌పై టెస్టుల్లో 150 కంటే ఎక్కువ పరుగులు సాధించి ఏకంగా 49 ఏళ్ల క్రితం నాటి రికార్డును అబ్దుల్లా షఫీక్ తిరగరాశాడు. చివరిసారిగా 1977లో పాకిస్థాన్ దిగ్గజ ఆటగాడు మాజిద్ ఖాన్ విండీస్ గడ్డపై 167 పరుగుల ఇన్నింగ్స్ ఆడాడు. ఆ తర్వాత ఇన్ని సంవత్సరాలకు అబ్దుల్లా షఫీక్ మాత్రమే మళ్లీ ఈ ఘనత సాధించాడు. కరేబియన్ గడ్డపై వెస్టిండీస్‌పై 150 ప్లస్ పరుగులు చేసిన ఐదవ పాకిస్థాన్ బ్యాటర్‌గా షఫీక్ రికార్డుల్లోకెక్కాడు. ఇక 1958లో హనీఫ్ మహమ్మద్ సాధించిన 337 పరుగుల భారీ ఇన్నింగ్స్ ఇప్పటికీ ఇక్కడ అత్యధిక వ్యక్తిగత స్కోరుగా ఉంది.పాకిస్థాన్ ఇన్నింగ్స్ ప్రారంభంలో ఓపెనర్లు అజాన్ అవైస్ (55), ఇమామ్ ఉల్ హక్ (14) కలసి 98 పరుగులు జోడించి అవుట్ అయ్యారు. మూడో వికెట్‌కు బ్యాటింగ్‌కు వచ్చిన అబ్దుల్లా షఫీక్, కెప్టెన్ బాబర్ ఆజమ్‌తో కలిసి కొండంత భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. వీరిద్దరూ కలిసి మూడో వికెట్‌కు ఏకంగా 183 పరుగులు జోడించారు. కెప్టెన్ బాబర్ ఆజం ఎంతో నిలకడగా ఆడి సెంచరీ దిశగా సాగినప్పటికీ, బ్రాండన్ కింగ్ వేసిన అద్భుతమైన త్రోకి 88 పరుగుల వద్ద రనౌట్ అయ్యాడు. ఒకవైపు వికెట్లు పడుతున్నా అబ్దుల్లా షఫీక్ చివరి వరకు నిలబడి 160 రన్లతో పాకిస్థాన్‌ను 387 పరుగుల మార్కుకు చేర్చాడు.ఈ మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన వెస్టిండీస్ జట్టు తమ మొదటి ఇన్నింగ్స్‌లో 344 పరుగులకు ఆలౌట్ అయింది. జస్టిన్ గ్రీవ్స్ (73), రోస్టన్ చేజ్ (70) ల హాఫ్ సెంచరీలతో విండీస్ ఆ మాత్రం స్కోరైనా సాధించగలిగింది. పాకిస్థాన్ బౌలర్లలో సజిద్ ఖాన్ అత్యధికంగా 4 వికెట్లు తీసి విండీస్ నడుం విరగ్గొట్టగా, మహమ్మద్ అలీ, ఉబైద్ షా, అలీ ఉస్మాన్ తలా 2 వికెట్లు తీసి ఆకట్టుకున్నారు.పాకిస్థాన్ సాధించిన తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం తర్వాత రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన వెస్టిండీస్ ఆటగాళ్లు పాక్ బౌలర్ల ధాటికి నిలవలేకపోయారు. మూడో రోజు ఆట ముగిసే సమయానికి వెస్టిండీస్ 6 వికెట్ల నష్టానికి కేవలం 103 పరుగులు మాత్రమే చేసింది. ప్రస్తుతం విండీస్ చేతిలో 4 వికెట్లు మాత్రమే ఉండగా, కేవలం 60 పరుగుల స్వల్ప ఆధిక్యంలో ఉండి ఓటమి అంచున నిలిచింది. ఈ మ్యాచ్‌ను గెలిచి రెండు మ్యాచ్‌ల సిరీస్‌ను 1-1 తో సమం చేసే అవకాశాన్ని పాకిస్థాన్ చేజిక్కించుకుంది.

# భారత చీఫ్ సెలెక్టర్‌గా వీవీఎస్ లక్ష్మణ్!

## - అజిత్ అగార్కర్‌పై వేటుపడే అవకాశం



భారత క్రికెట్ పురుషుల సెలెక్షన్ కమిటీ చీఫ్ సెలెక్టర్‌గా మళ్లీ తెలుగు వ్యక్తి బాధ్యతలు చేపట్టబోతున్నాడా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. టీమిండియా దిగ్గజ క్రికెటర్, తెలుగు తేజం, సొగసరి బ్యాటర్ వీవీఎస్ లక్ష్మణ్ చీఫ్ సెలెక్టర్ పదవి రేసులో ఉన్నట్లు తెలుస్తోంది. టీమిండియా వరుస పరాజయాల నేపథ్యంలో ప్రస్తుత చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్‌పై వేటు పడే అవకాశం ఉంది. అతని కాంట్రాక్ట్‌ను పొడిగించేందుకు బీసీసీఐ సుముఖంగా లేదని ఓ సీనియర్ స్పోర్ట్స్ జర్నలిస్ట్ సోషల్ మీడియా వేదికగా ఓ కథనాన్ని రాయడం తీవ్ర చర్చనీయాంశమైంది. ‘భారత చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ పదవి ప్రమాదంలో పడింది. అతన్ని కొనసాగించేందుకు బీసీసీఐ సుముఖంగా లేదు. భారత నయా చీఫ్ సెలెక్టర్ పదవి రేసులో వీవీఎస్ లక్ష్మణ్ ముందంజలో ఉన్నారు. వీవీఎస్ లక్ష్మణ్ ఎంట్రీతో అజిత్ అగార్కర్‌కు ఉద్వాసన తప్పేలా లేదు. ప్రస్తుతం ఈ వ్యవహారం చర్చల దశలోనే ఉంది. సెప్టెంబర్‌లో జరిగే బీసీసీఐ వార్షిక సర్వ సభ్య సమావేశంలో తుది నిర్ణయం తీసుకోనున్నారు. లక్ష్మణ్ చీఫ్ సెలెక్టర్‌గా ఉంటే అతని మాటలకు విలువ ఉంటుందని, రోహిత్, విరాట్ కోహ్లీ వంటి ఆటగాళ్లు కూడా అతని సలహాలు పాటిస్తారని బీసీసీఐ అధికారులు భావిస్తున్నారు. ఇటీవల టీమ్ సెలెక్షన్ విషయంలో అగార్కర్ తీసుకున్న కొన్ని నిర్ణయాలపై ప్రశ్నలు తలెత్తాయి. 2027 వన్డే ప్రపంచకప్‌ను దృష్టిలో పెట్టుకొని అగార్కర్‌ను కొనసాగించాలా? లేక లక్ష్మణ్‌ను తీసుకురావాలా?అనేది బీసీసీఐ బేరీజు వేస్తోంది. శ్రీలంకతో రెండు టెస్ట్‌ల సిరీస్ ఫలితంపైనే ఈ నిర్ణయం ఆధారపడి ఉంది. ఒకవేళ భారత్ ఈ సిరీస్‌ను గెలిస్తే.. అగార్కర్ పదవీకాలం పొడిగించవచ్చు. రోహిత్ శర్మ రిటైర్మెంట్ వార్తలపై కూడా బీసీసీఐ పెద్దలు ఆగ్రహంగా ఉన్నారు. సెక్రటరీ దేవజిత్ సైకియా వచ్చి వివరణ ఇవ్వాల్సి వచ్చింది. ప్రస్తుతం భారత జట్టును నడిపిస్తున్న వారికి రోహిత్ శర్మ జట్టులో కొనసాగడం ఇష్టం లేదు.ఐర్లాండ్, ఇంగ్లండ్ పర్యటనల్లో ఎదురైన ఓటములపై ఇప్పటివరకు సమీక్షా సమావేశం జరగలేదు. ఇంగ్లండ్ పర్యటన తర్వాతే ఈ రివ్యూ మీటింగ్ జరగాల్సింది. కానీ దేజిత్ సైకియా అనారోగ్యం కారణంగా ఈ సమీక్ష సమావేశం జరగలేదని బోర్డు వర్గాలు తెలిపాయి. రాబోయే రోజుల్లో ఈ సమావేశం జరగనుంది. గంభీర్.. ఆన్‌లైన్ వేదికగా ఈ మీటింగ్‌లో పాల్గొనే అవకాశం ఉంది.’అని అభిషేక్ త్రిపాఠి అనే స్పోర్ట్స్ జర్నలిస్ట్ తన కథనంలో రాసుకొచ్చాడు.2023 జూలైలో భారత చీఫ్ సెలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన అజిత్ అగార్కర్ పదవి కాలం ఈ ఏడాది సెప్టెంబర్‌లో ముగియనుంది. టీమిండియా సపోర్ట్ స్టాఫ్ మెంబర్స్ టీ దిలీప్, ర్యాన్ టెన్ డస్కాటే తరహాలో అజిత్ అగార్కర్‌పై బీసీసీఐ వేటు వేస్తుందా? లేక కొనసాగిస్తుందా? అనేది చూడాలి. తెలుగు రాష్ట్రాల నుంచి ఎమ్మెస్కే ప్రసాద్ చివరిసారిగా భారత చీఫ్ సెలెక్టర్‌గా వ్యవహరించారు.

# తాన్వీ, అన్మోల్ శుభారంభం

## • తొలిరౌండ్‌లోనే ఓడిన కిదాంబి శ్రీకాంత్



**సియోల్:** కొరియా ఓపెన్ సూపర్-300 బ్యాడ్మింటన్ టోర్నీలో తైపీ ఓపెన్ ఛాంపియన్ తాన్వీ శర్మ శుభారంభం చేయగా.. మాజీ నంబర్ వన్ ఆటగాడు కిదాంబి శ్రీకాంత్ తొలిరౌండ్‌లోనే ఇంటిదారి పట్టాడు. మహిళల సింగిల్స్‌లో మూడో సీడ్‌గా బరిలోకి దిగిన తాన్వీ శర్మ చైనాకు చెందిన యువాన్ ఆన్ కీని 21-16, 21-15తో ఓడించి రెండో రౌండ్‌కు చేరుకుంది. మరో భారత షట్లర్ రక్షిత రామ్రాజ్ 22-24, 21-12, 21-13తో కొరియాకు చెందిన యూ ఏ యోన్‌ను, మాన్సీ సింగ్ 14-21, 21-19, 21-9తో కిమ్ జూ ఉన్(కొరియా) ఓడించి రెండోరౌండ్‌కు చేరారు. ఇక ఐదో సీడ్ ఇషరాని బరువా 21-18, 15-21, 21-7తో లీ సో యుల్(కొరియా), 8వ సీడ్ అన్మోల్ ఖర్బ్ హాంకాంగ్‌కు చెందిన లో సిన్ యాన్ హ్యాపీని 16-21, 21-17, 21-12తో, అశ్మిత చలిహా 22-20, 21-18తో జపాన్‌కు చెందిన రికో హిరమోటోను ఓడించి రెండో రౌండ్‌లోకి ప్రవేశించారు. పురుషుల సింగిల్స్‌లో మూడో సీడ్ శ్రీకాంత్ 20-22, 21-14, 12-21తో డానియిల్ డుబోవెంకో(ఇజ్రాయేల్)చేతిలో ఓడాడు. ఇక కిరణ్ జార్జ్, మిథున్ మంజునాథ్, తరుణ్ మన్నెపల్లి కూడా తొలిరౌండ్‌లోనే ఇంటిదారి పట్టారు. కిరణ్ 15-21, 9-21తో కొరియాకు చెందిన పార్క్ సాంగ్ యాంగ్ చేతిలో, మిథున్ 11-21, 9-21తో చైనాకు చెందిన జూ షువాన్ చెన్ చేతిలో ఓడారు.

# వన్డే ప్రపంచకప్.. క్వాలిఫైయర్ తేదీలు ఖరారు



హైదరాబాద్: వన్డే ప్రపంచకప్-2027 క్వాలిఫైయర్ టోర్నమెంట్ తేదీలను అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ ఖరారు చేసింది. దక్షిణాఫ్రికా, జింబాబ్వే, నమీబియా వేదికగా వచ్చే ఏడాది అక్టోబర్‌లో మెగా టోర్నీ జరగనుంది. దీని కోసం జరిగే ఈ అర్హత మ్యాచ్‌లు వచ్చే ఏడాది ఫిబ్రవరి 22 నుంచి మార్చి 23 వరకు నిర్వహించనున్నట్లు సమాచారం. అయితే, ఈ క్వాలిఫైయర్ మ్యాచ్‌లకు వేదికలను మాత్రం ఐసీసీ ఇంకా అధికారికంగా ప్రకటించాల్సి ఉంది. ఈ క్వాలిఫైయర్ టోర్నమెంట్‌లో మొత్తం 10 జట్లు తలపడనున్నాయి. ఇందులో విజేతగా నిలిచిన జట్టు నేరుగా ప్రపంచకప్ ప్రధాన టోర్నమెంట్‌కు అర్హత సాధిస్తుంది.



## వరుణ్ తేజ్ 'కొరియన్ కనకరాజు' ప్రీమియర్లు !

మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ తన తదుపరి చిత్రం 'కొరియన్ కనకరాజు' విజయంపై పూర్తి నమ్మకంతో ఉన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఆగస్టు 7న విడుదల కానున్న ఈ సినిమాను ఒకరోజు ముందుగానే, అంటే ఆగస్టు 6న పెయిడ్ ప్రీమియర్ల రూపంలో ప్రేక్షకులకు చూపించేందుకు చిత్రబృందం సిద్ధమైంది. ఇప్పటికే అడ్వాన్స్ బుకింగ్స్ ప్రారంభం కాగా, అద్భుతమైన స్పందన లభిస్తుండటం సినిమాపై ఉన్న అంచనాలకు అద్దం పడుతోంది.ఇటీవల జరిగిన ప్రీ-రిలీజ్ ఈవెంట్‌లో వరుణ్ తేజ్ ఈ విషయాన్ని స్వయంగా ప్రకటించారు. రేపు (ఆగస్టు 6) సాయంత్రం నుంచి ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని పలు థియేటర్లలో ప్రత్యేక పెయిడ్ ప్రీమియర్లు ప్రదర్శించనున్నట్లు తెలిపారు. సినిమా కంటెంట్‌పై తమకు ఉన్న గట్టి నమ్మకంతోనే ఈ నిర్ణయం తీసుకున్నామని ఆయన స్పష్టం చేశారు. ఈ ముందస్తు పాజిటివ్ టాక్‌ను సంపాదించుకోవడంలో కీలకం కానుందని ట్రేడ్ వర్గాలు భావిస్తున్నాయి.మేర్లపాక గాంధీ దర్శకత్వంలో వస్తున్న ఈ హారర్-కామెడీ చిత్రంపై ముందు నుంచీ మంచి బజ్ ఉంది. విడుదలైన ట్రైలర్, టీజర్, ఇతర ప్రచార చిత్రాలు ప్రేక్షకుల్లో ఆసక్తిని పెంచాయి. దీనికి తోడు తమన్ అందించిన సంగీతం కూడా శ్రోతలను ఆకట్టుకుంది. తెలుగు రాష్ట్రాలతో పాటు ఓవర్సీస్‌లోనూ ప్రారంభమైన అడ్వాన్స్ బుకింగ్స్‌కు అనూహ్య స్పందన వస్తోంది. ఆ వారం విడుదలవుతున్న ఐదు సినిమాల్లో 'కొరియన్ కనకరాజు'పైనే అందరి దృష్టి కేంద్రీకృతమై ఉంది.యూవీ క్రియేషన్స్, ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకాలపై రాజీవ్ రెడ్డి, సాయి బాబా జాగర్లమూడి ఈ చిత్రాన్ని సంయుక్తంగా నిర్మించారు. వరుణ్ తేజ్ సరసన రితికా నాయక్ హీరోయిన్‌గా నటించగా, సత్య, దక్ష నగార్కర్ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. వరుస ఫ్లాపుల తర్వాత వస్తున్న ఈ సినిమాతో వరుణ్ తేజ్ గట్టి కమ్‌బ్యాక్ ఇస్తారని పరిశ్రమ వర్గాలు ఆశిస్తున్నాయి. ప్రీమియర్ల తర్వాత వచ్చే టాక్, ఆయన కెరీర్‌కు ఎంతవరకు బూస్ట్ ఇస్తుందో చూడాలి.




## 'కరికాల'గా సందీప్ కిషన్..

### రెండు భాగాలుగా భారీ ఫాంటసీ అడ్వెంచర్ చిత్రం!

యంగ్ హీరో సందీప్ కిషన్ తన కెరీర్‌లో ఓ భారీ ప్రాజెక్ట్‌ను ప్రకటించారు. ఆయన కథానాయకుడిగా 'కరికాల' అనే టైటిల్‌తో ఓ ఫాంటసీ అడ్వెంచర్ చిత్రం తెరకెక్కుతోంది. బుధవారం ఈ సినిమా టైటిల్‌తో పాటు ఫస్ట్ లుక్ పోస్టర్‌ను చిత్రబృందం విడుదల చేసింది. ఈ చిత్రాన్ని రెండు భాగాలుగా విడుదల చేయనున్నట్లు ప్రకటించి, ప్రేక్షకుల్లో ఆసక్తిని రెట్టింపు చేశారు. ఫస్ట్ లుక్ పోస్టర్‌లో సందీప్ కిషన్ రాజసం ఉట్టిపడే అవతారంలో కనిపించారు. ఓ అడవిలో గుర్రంపై కూర్చుని, చేతిలో పదునైన కత్తి పట్టుకుని శక్తివంతమైన యోధుడిగా దర్శనమిచ్చారు. పక్కనే సింహంతో అతడి గంభీరమైన లుక్ సినిమాపై అంచనాలను పెంచుతోంది. 'శంబాల' ఫేమ్ యుగంధర్ ముని ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. షైనింగ్ పిక్చర్స్ బ్యానర్‌పై మహీధర్ రెడ్డి, రాజశేఖర్ అన్నభీమోజు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.ఇది ఒక ఫాంటసీ చిత్రమని, భారీ విజువల్ ఎఫెక్ట్స్, విస్తృతమైన వరల్డ్ బిల్డింగ్‌తో దీన్ని రూపొందిస్తున్నట్లు చిత్రబృందం తెలిపింది. 'కరికాల' చిత్రాన్ని రెండు భాగాలుగా విడుదల చేయనున్నారు. చాప్టర్-1ను 2027 జూలై 2న, చాప్టర్-2ను అదే ఏడాది అక్టోబర్ 28న ప్రపంచవ్యాప్తంగా రిలీజ్ చేయనున్నట్లు ప్రకటించారు. పాన్ ఇండియా స్థాయిలో ఈ సినిమాను ప్లాన్ చేస్తున్నారు. ఈ చిత్రానికి శ్రీచరణ్ పాకాల సంగీతం అందిస్తున్నారు. తారాగణం, ఇతర సాంకేతిక నిపుణుల వివరాలను త్వరలోనే వెల్లడిస్తామని నిర్మాతలు తెలిపారు. ఇదిలా ఉండగా, సందీప్ కిషన్ ప్రస్తుతం 'సిగ్మా' అనే మరో చిత్రం విడుదల కోసం ఎదురుచూస్తున్నారు. తమిళ స్టార్ హీరో విజయ్ కుమారుడు జాసన్ సంజయ్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా జూలై 31న విడుదల కావాల్సి ఉండగా, కొన్ని కారణాల వల్ల వాయిదా పడింది. ఇప్పుడు 'కరికాల' ప్రకటనతో సందీప్ తన కెరీర్‌లోనే ఓ భారీ ప్రయత్నానికి శ్రీకారం చుట్టారు.

## రాజకీయాలపై శోభిత ధూళిపాళ సంచలన వ్యాఖ్యలు



ప్రముఖ నటి, అక్కినేని నాగచైతన్య భార్య శోభితా ధూళిపాళ తన రాజకీయ భావజాలంపై చేసిన కొన్ని వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియా వ్యాప్తంగా విపరీతమైన చర్చకు దారితీస్తున్నాయి. "నాకు వామపక్ష భావజాలం చాలా ఎక్కువ. భవిష్యత్తులో ఏదో ఒక రోజు కమ్యూనిజమే కచ్చితంగా విజయం సాధిస్తుంది" అని ఆమె చెప్పిన మాటలు పెను దుమారమే రేపాయి.గ్లామర్ ఇండస్ట్రీలో ఉంటూ, తమ కెరీర్ దెబ్బతింటుందనే భయంతో ఏ హీరోయిన్ కూడా పొలిటికల్ ఐడియాలజీని బయటకు చెప్పేందుకు ఇష్టపడరు. అలాంటిది శోభితా ధూళిపాళ ఎలాంటి దాపరికం లేకుండా, అత్యంత ధైర్యంగా తన మనసులోని అభిప్రాయాలను బయటపెట్టడంపై కొందరు ప్రశంసలు కురిపిస్తున్నారు. వ్యక్తిగత భావ ప్రకటన స్వేచ్ఛకు గౌరవం ఇస్తూ ఆమె నిజాయతీని కొనియాడుతున్నారు.అయితే, మరికొందరు నెటిజన్లు మాత్రం ఆమె వ్యాఖ్యలపై తీవ్రంగా విరుచుకుపడుతున్నారు. చిత్ర పరిశ్రమలో నటిగా ఉంటూ, అత్యంత విలాసవంతమైన లైఫ్‌స్టైల్‌ను గడుపుతున్న శోభిత... కమ్యూనిజం గురించి మాట్లాడటం సరికాదని కామెంట్స్ చేస్తున్నారు. నేటి ఆధునిక ప్రపంచంలో ఆమె చెప్తున్న సిద్ధాంతాలు ఆచరణాత్మకంగా ఎంతవరకు సాధ్యమని ప్రశ్నిస్తున్నారు.ఇక సినిమాల విషయానికి వస్తే, నాగచైతన్యతో వివాహం తర్వాత కొంత విరామం తీసుకున్న శోభిత..జ 'చీకటిలో', 'క్రాస్ రోడ్స్' వంటి ప్రాజెక్టులతో అలరించారు. ప్రస్తుతం ఇవి ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లలో అందుబాటులో ఉన్నాయి. ప్రస్తుతం 'సిల్ బట్టా', 'వెట్టువం' వంటి వినూత్న చిత్రాల్లో నటిస్తూ బిజీగా ఉన్నారు.

## ఉదయనిధి స్టాలిన్ సినిమాకు త్రిష నో చెప్పారా?



కొన్నాళ్ల క్రితం హిందూ మతంపై చేసిన వ్యాఖ్యలతో కొన్నాళ్లు వార్తల్లో నిలిచిన డీఎంకే శాసనసభాపక్ష నేత ఉదయనిధి స్టాలిన్ తాజా వివాదంతో మళ్లీ వార్తల్లో కెక్కారు. సినీ నటి త్రిషపై ఇటీవల చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో ఆయన అరెస్టవడం, బెయిల్‌పై విడుదలవడం మనకు తెలిసిందే. ఈ వివాదం నేపథ్యంలో, గతంలో వీరిద్దరి కాంబినేషన్ గురించి వెలువడిన వార్తలు మళ్లీ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ముఖ్యంగా ఉదయనిధి సినిమాలో నటించేందుకు త్రిష నిరాకరించారని, రూ. 12 కోట్ల పారితోషికం ఆఫర్‌ను రిజెక్ట్ చేశారనే ప్రచారం మళ్లీ తెరపైకి వచ్చింది.2018లో దర్శకుడు కె.ఎస్. అధియమాన్ దర్శకత్వంలో 'ఏంజెల్' అనే టైటిల్‌తో ఒక సినిమా రాబోతుందని, అందులో త్రిష కథానాయికగా నటిస్తోందని వార్తలు రాగా, ఆ వార్తల్లో నిజం లేదని అప్పట్లోనే చిత్ర బృందం స్పష్టం చేసింది. ఇక ఇటీవల ఉదయనిధికి చెందిన రెడ్ జెయింట్ మూవీస్ నిర్మాణంలో నటించేందుకు త్రిషకు రూ. 12 కోట్లు ఆఫర్ చేశారనే వార్త నెట్టింట చక్కర్లు కొట్టినప్పటికీ, దీనిపై త్రిష లేదా రెడ్ జెయింట్ సంస్థ నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. మీడియా సైతం దీనిని కేవలం ఒక పుకారుగా లేదా నిర్ధారణ లేని అంశంగానే పేర్కొంది.

## తాను చదువుకున్న స్కూల్‌కు ధనుష్ అపురూప కానుక!

తాను చదువుకున్న పాఠశాలకు నటుడు ధనుష్ విలువైన కానుక అందించాడు. చెన్నైలోని సాలిగ్రామంలో ఉన్న తాయ్ సత్య మెట్రిక్యులేషన్ పాఠశాలకు మూడు అంతస్తుల కొత్త భవనాన్ని నిర్మించి విరాళంగా ఇచ్చాడు. ఈ కొత్త భవనానికి 'ధనుష్ బ్లాక్' అని పేరు పెట్టడం విశేషం.ధనుష్ పదో తరగతి వరకు ఇదే పాఠశాలలో చదివాడు. ఇటీవల కొత్త భవనం ప్రారంభోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి ధనుష్ తన స్కూల్ సహచరుడు, సినిమాటోగ్రాఫర్ కుమరన్‌తో కలిసి హాజరయ్యాడు. ఇద్దరూ 1999 బ్యాచ్‌కు చెందిన విద్యార్థులు.ఈ సందర్భంగా ధనుష్ తన ఉపాధ్యాయులందరి పాదాలకు నమస్కరించి ఆశీర్వాదం తీసుకున్నాడు. వారితో కలిసి ఫొటోలు దిగాడు. ఈ దృశ్యాలు అక్కడున్న వారిని భావోద్వేగానికి గురిచేశాయి.ధనుష్‌తో ఎల్‌కేజీ నుంచి పదో తరగతి వరకు కలిసి చదివిన కుమరన్, ఆయన భార్య లక్ష్మీ కృప కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం కుమరన్ మాట్లాడుతూ.. పదో తరగతి వరకు తాము ముగ్గురూ ఇదే పాఠశాలలో చదివామని చెప్పాడు. ఆ తర్వాత ధనుష్‌తో కలిసి మరో పాఠశాలలో ఇంటర్ పూర్తి చేశానన్నాడు. ధనుష్ సినీ రంగంలోకి వెళ్లగా, తాను ఇంజినీరింగ్ పూర్తి చేసి తర్వాత సినిమాటోగ్రాఫర్‌గా మారినట్టు తెలిపాడు. 'తంగమగన్' వంటి చిత్రాల్లో ధనుష్‌తో కలిసి పనిచేసిన విషయాన్ని గుర్తు చేశాడు.పాఠశాల భవనాల పరిస్థితి గురించి తెలుసుకున్న ధనుష్ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఈ కొత్త భవనం నిర్మించారని కుమరన్ చెప్పాడు. అంతేకాదు, పాత భవనాలను పునరుద్ధరించడంతో పాటు ఖాళీ స్థలాల్లో మరిన్ని కొత్త భవనాలు కూడా నిర్మిస్తానని ధనుష్ హామీ ఇచ్చాడని వెల్లడించాడు. ఆయన చేసిన సాయం తమను ఎంతో కదిలించిందని అన్నాడు.ఇటీవల ప్రకటించిన 72వ జాతీయ చలనచిత్ర పురస్కారాల్లో ధనుష్ నటుడిగా ఒకటి, దర్శకుడిగా మరోటి ఇలా రెండు జాతీయ అవార్డులు అందుకున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం దర్శకుడు రాజ్‌కుమార్ పెరియసామి తెరకెక్కిస్తున్న 'ఓం' చిత్రంలో నటిస్తున్నాడు. ఈ సినిమాలో మలయాళ సూపర్ స్టార్ మమ్ముట్టి కూడా కీలక పాత్ర పోషిస్తున్నాడు.




## 41 గంటలు నిర్విరామంగా షూటింగ్ లోనే కీర్తి సురేష్!

భారతీయ చలన చిత్ర పరిశ్రమలో పని గంటల వివాదం ఎంత సంచలనమైందో తెలిసిందే. సెట్ లో 8 గంటలు మించి పని చేయించుకోవడంపై చాలా మంది హీరోయిన్లు బాహాటంగా విమర్శలు చేసారు. పనికి తగ్గ పారితోషికం ఇవ్వడం లేదని..అలాంటప్పుడు ఎందుకు? పని చేయాలని మరికొంత మంది నటీమణులు తెరపైకి వచ్చారు. ఈ నేపథ్యంలో తాజాగా కీర్తి సురేష్ ఏకంగా 41 గంటల పాటు నిర్విరామంగా పనిచేసి పని తనకు భారం కాదని నిరూపించారు. వివరాల్లోకి వెళ్తే..ఒకే సమయంలో పలు చిత్రాల షూటింగ్‌లతో బిజీగా ఉండటం వల్ల తాను పడిన కష్టాలను గుర్తుచేసుకుంటూ కీర్తి సురేష్ చేసిన వ్యాఖ్యలు ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారాయి.

ఇటీవలి కాలంలో విభిన్న భాషల్లో ప్రాజెక్ట్‌లను అంగీకరిస్తున్న కీర్తి సురేష్ డేట్స్ సర్దుబాటు చేయడం కోసం ఎంతగా శ్రమించాల్సి వస్తుందో వివరించారు. ముఖ్యంగా ఒక పెద్ద ప్రాజెక్ట్ షూటింగ్ నుండి నేరుగా మరో సినిమా సెట్స్‌కు పరిగెత్తాల్సిన పరిస్థితుల్లో విశ్రాంతి లేకుండా పనిచేయాల్సి వచ్చిందని తెలిపారు. ఈ క్రమంలో ఏకంగా 41 గంటలపాటు ఎలాంటి నిద్ర లేకుండా మెలకువగానే ఉంటూ షూటింగ్‌లలో పాల్గొన్నానని సంచలన నిజం బయటపెట్టారు. చాలా సందర్భాల్లో సెట్ లో 12 గంటలకు మించి పనిచేసిన సందర్భాలున్నాయన్నారు. సినిమా పరిశ్రమ బయట నుంచి చూసే వారికి గ్లామర్‌గా కనిపిస్తుందని కానీ తెర వెనుక నటీనటులు పడే శ్రమ, పడే మానసిక , శారీరక ఒత్తిడి చాలా ఎక్కువగా ఉంటుందని అభిప్రాయపడ్డారు. నిరంతరం ప్రయాణాలు చేస్తూ రాత్రింబవళ్లు తేడా లేకుండా పనిచేయడం వల్ల ఒక్కోసారి ఆరోగ్యం కూడా దెబ్బతింటుందని తెలిపారు. అయినప్పటికీ వృత్తిపై ఉన్న అంకితభావంతోనే ఇన్ని కష్టాలను ఎదుర్కొని ముందుకు సాగుతున్నట్లు కీర్తి పేర్కొన్నారు. ప్రస్తుతం టాలీవుడ్ .. ఇతర ఇండస్ట్రీలలో నటీనటులు, సాంకేతిక నిపుణుల కోసం 8 గంటల పని గంటల నిబంధనను తీసుకురావాలనే డిమాండ్లు గట్టిగా వినిపిస్తున్నాయి.




Printed, Published and Owned by **RAYINIPATLA KUMARASWAMY**, Printed at **RAMANI WEB OFFSET PRINTERS**, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : **RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS**, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. **RNI NO:TGTEL/25/A5443** Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com